
www.andhrajyothy.com viziayanagaram

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 విజయనగరం

శనివారం 5 ఆగస్టు 2017

ఆధ్యాత్మిక శోభ

మధ్య పేజీల్లో

భక్తిభావం వెల్లివిరిసింది. జిల్లా వ్యాప్తంగా ఆలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఊరూవాడా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీదేవి వినూత్న అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చింది.



సాలూరులో శాకాంబరిగా..



విజయనగరం కన్యకాపరమేశ్వరి ఆలయంలో కరెన్సీనోట్లతో అమ్మవారి అలంకరణ



16లో

గిరిజనులకు సకాలంలో వైద్యం

- ఆరోగ్య రథాన్ని సద్వినియోగం చేసుకోండి
- మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు


అక్రమాలకు చెక్!

- జన్మభూమి కమిటీలు రద్దు!
- సక్రమంగా పనిచేయడం లేదని ఫిర్యాదులు
- పునరాలోచనలో పడిన ప్రభుత్వం
- రద్దుపై రేపో మాపో తుది నిర్ణయం

(పార్వతీపురం)

'జన్మభూమి కమిటీ'ల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఈ కమిటీల రద్దుకు సిద్ధమైంది. చాలా చోట్ల కమిటీ సభ్యుల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పూర్తిగా రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అదే జరిగితే పంచాయతీ, మండల, మున్సిపాల్టీ, డివిజన్, జిల్లాస్థాయిలో ఉన్న జన్మభూమి కమిటీ సభ్యులంతా పదవికి దూరమవుతున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత జీవో నెం.135/సెప్టెంబరు 2014న

- మిగతా 14లో



తల్లి సంవత్సరీకానికి వెళ్లి వస్తూ..

- రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి
- అన్న పరిస్థితి విషమం
- భోగాపురం వద్ద ఘటన.. బాధితులది విశాఖ

14లో

క్షతగాత్రులకు సాయం చేయండి

2లో

- ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిపై ఎటువంటి విచారణలు ఉండవు
- కొత్త మార్గదర్శకాలతో గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సుప్రీంకోర్టు



భద్రం.. భద్రం..

పురుగుల మందు వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి

అప్రమత్తంగా లేకుంటే ప్రాణాలకే ముప్పు

(సీతానగరం)

వివిధ పంటలకు సోకే చీడపీడల నివారణకు విరివిరిగా పురుగు (క్రిమి సంహారక) మందుల వినియోగం బాగా పెరిగింది. వీటిని పిచికారి చేసే సమయంలో రైతు లు జాగ్రత్తలు పాటించకపోతే అస్వస్థకు గురై ఆసుపత్రుల పాలయ్యే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయ పరిస్థితులు కూడా సంభవించే అవకాశం ఉంది. దీనిపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడు వివరించారు.

పురుగు మందుల పిచికారీలో జాగ్రత్తలు ఇలా..

- ఎక్కువగా గాలి వీచినప్పుడు, ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు మందులు పిచికారీ చేయకూడదు.
- గాలి వీచే దిక్కుకు వ్యతిరేకంగా మందులను పిచికారీ చేయరాదు. అలా చేస్తే వీచే గాలి ఒత్తిడికి పిచికారీ చేసే వారిపైకి వచ్చే ప్రమాదం ఉంది.
- సరిపడినంత మందును మాత్రమే కలుపుకోవాలి.
- పిచికారీ చేసిన తర్వాత బకెట్, స్ప్రేయర్‌ను డిటర్జెంట్ సబ్బుతో శుభ్రంగా కడగాలి.
- ఖాళీ మందు డబ్బాలు, మందు కలిపిన బకెట్‌లను ఇంటి అవసరాలకు వినియోగించరాదు.
- పిచికారీ చేసిన పొలంలోకి పశువులు చొరబడకుండా అదుపు చేయాలి.
- మంచి స్ప్రేయర్‌ను వాడుకోవాలి.
- స్ప్రేయర్ నాజిల్‌ను నోటితో ఊదరాదు.

మందు నిల్వలు ఇలా...

- పశువుల దాణా, పచ్చిమేత, ఆహార ధాన్యాలతో కలిపి క్రిమిసంహారక మందులను నిల్వ ఉంచరాదు.
- పిల్లలకు, పశువులకు అందని ఎత్తులో నిల్వ చేసుకోవాలి.
- సూర్యరశ్మి తగలని ప్రదేశంలో భద్రపర్చుకోవాలి.
- క్రిమి సంహారక మందులను ఆహార పదార్థాలతో కలిపి వెంట తీసుకువెళ్ళరాదు.
- గృహ పరిసరాల్లో మందులను ఉంచరాదు.
- ఖాళీ డబ్బాలు భూమిలో పూడ్చిపెట్టాలి.
- పిచికారీ చేయగా మిగిలిన మందు ద్రావణాన్ని కాలువలు, చెరువులు, గోతుల్లో పారబోయరాదు.

మందులు కలిపే విధానం ఇలా..

- పిచికారీ చేయుటకు ఉపయోగించే మందు డబ్బాలకు ఉన్న లేబుల్‌ను చదువుకోవాలి.
- శుభ్రమైన నీటితో మందును కలుపుకోవాలి.
- చేతులు, కళ్లు, నోరు, ముక్కు, చెవులకు రక్షణ ఎంతో అవసరం.
- క్రిమి సంహారక మందులను వాసన చూడరాదు.
- మందు కలిపేటప్పుడు పొగతాగడం, నీరు తాగడం, పదార్థాలను తినడం వంటివి చేయకూడదు.
- తలకు టోపీ, తువ్వాల వంటివి కట్టుకోవడం మంచిది.
- మందు ద్రావణం కలిపేటప్పుడు చేతులకు ప్లాస్టిక్ తొడుగులు రక్షణగా ధరించుకోవాలి.

మందుల కొనుగోలు ఇలా చేయాలి..

- తెగులు ఆశించిన పంటకు సరిపడినంత మందును మాత్రమే కొనుగోలు చేసుకోవడం మంచిది.
- మూతలు సరిగా లేకపోయినా, లీకేజీ ఉన్న డబ్బాలు (మందులు), చిరిగిన సంచులు, లూజు మందులను తీసుకోకూడదు.
- లేబుల్స్ లేని మందులను వాడరాదు.



క్షతగాత్రులకు.. సాయం చేయండి

ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిపై ఎటువంటి విచారణలు ఉండవు

కొత్త మార్గదర్శకాలతో గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సుప్రీంకోర్టు

(కొత్తవలస)

కళ్ల ముందు ప్రత్యక్షంగా ప్రమాదాలు జరిగినా సాయం చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. సాయం చేయాలని మనసులో ఉన్నా ఆ తర్వాత ఎదురయ్యే కేసులు, విచారణ, కోర్టులు అంటూ తిరగాల్సి వస్తుందని బాధితునకు సాయమందించడంలో వెనుకడుగు వేస్తున్నారు. క్షతగాత్రుడును ఆసుపత్రిలో చేర్పిస్తే అక్కడ వైద్యుల నుంచి పోలీసులు వరకు విచారణ పేరిట సాయం చేసిన వ్యక్తులను విసిగిస్తుంటారు. ప్రమాదం జరిగిన తర్వాత కేసులు నమోదు చేసే దర్యాప్తు అధికారి విచారణ పేరిట పలుమార్లు స్టేషన్‌కు పిలిపి స్తుంటారు. భవిష్యత్తులో విచారణలు, కోర్టులు చుట్టూ తిరగడం వంటివి చేయాల్సి వస్తుందనే నెపంతో సాయం చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇకపై ప్రమాదంలో గాయపడిన వారికి సాయం అందించిన వ్యక్తికి ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా ఉండేందుకు సుప్రీంకోర్టు మార్గ దర్శకాలను విడుదల చేసింది. ఢిల్లీకు చెందిన సేవ్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రమాద బాధితులకు సాయం చేయడం వల్ల వచ్చే ఇబ్బందుల నుంచి సాయం చేసే వారికి ఉపశమనం కలిగించాలంటూ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయడంతో ఇందుకు సంబంధించి కోర్టు తాజాగా గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం ప్రమాద బాధితులకు సాయం చేసేవారు తమ వివరాలను చెప్పకపోయినా వారు తీసుకొచ్చిన క్షతగాత్రులను ఆసుపత్రిలో తప్పనసరిగా చేర్పించుకోవాల్సి ఉంటుంది. సాయం చేసిన వ్యక్తే స్వచ్ఛందంగా కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబుతామంటేనే అటువంటి వారి సాక్ష్యాన్ని పోలీసులు నమోదు చేసుకోవాలి. లేక పోతే క్షతగాత్రులను సమీప ఆసుపత్రిలో చేర్పించి రక్షకులు వెళ్లి పోవచ్చు.

కోర్టుకు కూడా పలు మార్లు తిప్పించుకోవడానికి వీలులేదు

ఎవరైనా రోడ్డు ప్రమాదానికి సంబంధించి ప్రత్యక్ష సాక్షి అయితే కేసు దర్యాప్తులో భాగంగా తన వివరాలను పోలీసులకు అందించ వచ్చు. కేసు విచారణలో భాగంగా సాక్ష్యం చెప్పేందుకు ఒక్కసారి కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది. విచారణ పేరిట వేధింపులకు గురి చేయకూడదు. ఎప్పుడు కోర్టుకు రావాలో ముందుగానే సాక్షికి తెలియచేసి కోర్టుకు వచ్చిన తర్వాత అదే రోజు విచారణ చేసి పంపించాలి. పలుమార్లు కోర్టుకు పిలవడ కూడదని గజిట్‌లో స్పష్టం చేసింది.



ఆసుపత్రిలో చేర్పించిన రక్షకుడు తమ వివరాలు, చిరునామా చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోవచ్చు. అంతకు మించి ఆసుపత్రి సిబ్బంది రక్షకుడు వివరాలు అడగరు. అలాగే ఉండమని చెప్పకూడదు.

విలువైన కాలం వృథా చేయకూడదు

రోడ్డు ప్రమాదాలు జరిగిపుడు వెంటనే సాయం చేసే వారు చాలా అరుదుగా ఉంటారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడ్ని ఆసుపత్రిలో చేర్పించాల్సి ఉంటుంది. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారు. ఈ గోల్డెన్ అవర్ కాలంలో బాధితుడను ఆసుపత్రిలో చేర్పించి వారికి సాయం చేసిన వారిని ఎట్టి పరిస్థితులలోను విచారణల పేరుతో వేధింపులకు గురి చేయకూడదని సుప్రీం కోర్టు తెలిపింది. ఇలా సాయం చేయడానికి ముందుకు వచ్చారంటే అటువంటి వారికి కూడా అండగా ఉండాలని పేర్కొంది. కొత్త గజిట్ ప్రకారం బాధితులను ఆసుపత్రిలో చేర్పించిన వారిపై ఏ విధమైన సివిల్, క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం లేకుండా గజిట్ విడుదల చేసింది.

టీఎస్పీ ప్రాంతాల అభివృద్ధికి నిధులు

- 6 శాతం నిధులు తప్పక ఖర్చు చేయాలి
- ఎన్టీఆర్ జలసిరి పథకంలో 200 సోలార్ బోరుబావులు
- కలెక్టర్ వివేక్‌యాదవ్

పార్వతీపురం : బడ్జెట్‌లో వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల్లో ప్రతీ శాఖ ఆరు శాతం తప్పనిసరిగా ట్రైబుల్ సబ్ ప్లాన్ మండలాల్లో ఖర్చు చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో మూడేళ్ల అనంతరం ప్రత్యేకంగా టీఎస్పీ నిధులు వినియోగంపై 32 శాఖల అధికారులతో ఆయన శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖ తప్పనిసరిగా టీఎస్పీ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అన్ని శాఖలు కలిసి గిరిజన ప్రాంతాలను కలిసికట్టుగా అభివృద్ధి చేయాలని సూచించారు. చట్ట ప్రకారం నిధులు ఖర్చు చేయవలసిన బాధ్యత ఆయా శాఖల ఉన్నతాధికారులపై ఉందన్నారు. ఎన్టీఆర్ జలసిరి పథకంలో భాగంగా 200 బోరుబావులకు సోలార్ పథకం ద్వారా కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని ఆ శాఖ అధికారులకు ఆదేశించారు. రూ.15 వేలు నుంచి రూ.20 వేలు విలువ చేసే ఆటల పరికరాలను గిరిజన ప్రాంతాల్లో యువతకు అందించాలన్నారు. ప్రత్యేక అవసరాల లబ్ధిదారులకు త్వరలో 200 ట్రైసైకిళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ, ఆర్డీవో బి.సుదర్శనదొర, డీఎఫ్‌వో లక్ష్మణ్, డీడీ నారాయణుడుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష జరిగిందిలా..

మూడేళ్ల అనంతరం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో టీఎస్పీ ప్రాంతాల్లో ఖర్చు చేస్తున్న నిధులపై నిర్వ హించిన సమీక్ష తూతూ మంత్రంగానే జరిగిందని చెప్పవచ్చు. విద్య, వ్యవసాయ, పశు సంవర్ధక, గ్రౌండ్ వాటర్, ఏపీఎంఐపీ, మత్స్యకార తదితర శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి అందించిన నివేదికలు తప్పులతడకగా ఉండటంతో కలెక్టర్ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నివేదికలు ముఖ్యమంత్రి డేష్ బోర్డు వరకు వెళ్తాయని, ఇలా అయితే ఎలా అని కొన్ని శాఖల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

జగన్‌ను అరెస్టు చేయాలి

● మాల మహానాడు నేత రామారావు ఫిర్యాదు



సీఐకి ఫిర్యాదు అందజేస్తున్న రామారావు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి పారవేయాలన్న వైసీపీ అధినేత జగన్‌పై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని కోరుతూ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఎస్. రామారావు (కువైట్ రాము) శుక్రవారం వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఈనెల 3న ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్‌ల్లోని జగన్ వ్యాఖ్యలను సుమోటోగా పరిగణించి అతనిపై కేసు నమోదు చెయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల బహిరంగ సభలో జగన్ మాట్లాడిన మాటలు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రికే కాక రాష్ట్ర వ్యాప్తంగా ఎవరికీ భద్రతలేనట్లు ఆయన మా టాడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మాటలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా ఉన్నాయని అన్నారు. దీని వల్ల పెట్టుబడులు పెట్టేవారు భయపడి వెనక్కి పోయే ప్రమాదం ఉందన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎస్.దుర్గాప్రసాద్ రావు, బి. రామారావు, బి.రమణారావు తదితరులు పాల్గొన్నారు.

కొంపముంచిన నిద్రమత్తు!

● కాలనీలోకి దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు ● త్రుటిలో తప్పిన ప్రమాదం ● ప్రయాణికులు సురక్షితం



అంటిపేట వద్ద ప్రమాదానికి లోనైన ఆర్టీసీ బస్సు

అంటిపేట (సీతానగరం): మండలంలోని అంటిపేట గ్రామం వద్ద గురువారం అర్ధరాత్రి ఆర్టీసీ బస్సు అదుపు తప్పి సమీపంలోని కాలనీలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ప్రాణాపాయం ఊపిరిపీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గురువారం రాత్రి విశాఖ నుంచి వస్తుండగా, అంటిపేట వద్ద డ్రైవర్‌కు నిద్ర మత్తులో అదుపు తప్పి కాలనీలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న మూడు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. బస్సులో సుమారు 15 మంది ప్రయాణికులు నిద్రలో ఉన్నారు. బస్సు దూసుకుపోయి విద్యుత్ స్తంభాలు విరిగి ఒక్కసారిగా శబ్దం రావడంతో బస్సులో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. బస్సు అలాగే నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఎటువంటి గాయాలుకాలేదు. స్తంభాలు విరిగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సానిక ఎస్‌ఐ సాయికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైల్డ్‌లైన్ సంరక్షణలో బాలుడు



చైల్డ్‌లైన్ కార్యాలయంలో తప్పిపోయిన బాలుడితో చైర్మన్ కేసలి అప్పారావు

దాసన్నపేట: తమ సంరక్షణలో తప్పిపోయిన బాలుడు ఉన్నట్టు చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ జి.కె. దుర్గ శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి 10.30 స మయంలో విజయనగరం రైల్వేస్టేషన్‌లో రైల్వే టీసీ మహేష్‌బాబు 12 ఏళ్ల బా లుడు గుడివాడ ప్రసాద్ ఏడుస్తుండటం గమనించారన్నారు. దీంతో ఆయన చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబరు 1098కు ఇచ్చిన సమాచారం మేరకు తాము వెళ్లి బాలుని తమ కార్యాలయానికి తీసుకువచ్చి వివరాలు అడిగినట్టు తెలిపారు. త ల్లి దండ్రులతో కలిసి రాజమండ్రిలో మేనత్త వాళ్లింటికి వెళ్లి తిరిగి గురువారం ఉదయం రైలెక్కి విజయనగరంవచ్చినట్టు బాలుడు తెలిపారన్నారు. సొంతూరు తెర్లాం గ్రామం నందిబలగామని చెప్పారు. తల్లిదండ్రులు రైలులో ఉండగానే ఈ బాలుడు నిద్రలో కిందకి దిగిపోయినట్టు చెప్పారు. ఇంతలో రైలు వెళ్లిపోయిందన్నారు. ఈ మేరకు నందిబలగాం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌కు ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించామన్నారు. ఆధారాలతో వచ్చినట్లయితే సీడబ్ల్యూసీ చైర్మన్ కేసలి అప్పారావు ఎదుట హాజరు పరచి ఆయన ఆదేశాల మేరకు తల్లిదండ్రులకు అప్పగిస్తామని తెలిపారు. చైల్డ్‌లైన్ ప్రతినిధులు రజిత, జి.ఎస్.వి. కృష్ణ, వరలక్ష్మి, కోటి, రమణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినుల పరారీలో సిబ్బంది సహకారం?

● వియ్యంపేట గురుకుల ప్రిన్సిపాల్, సిబ్బందికి విభేదాలు ● కొంతమంది తెరవెనుక ప్రోత్సాహం

కొత్తవలస: మండలంలోని వియ్యంపేట గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న నలుగురు ఇంటర్ విద్యార్థినులు పరారీ వెనుక కొంతమంది పాఠశాల సిబ్బంది సహకారం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గురుకులంలోఉపాధ్యాయులు, సిబ్బంది మధ్య నెలకొన్న విభేదాలను విద్యార్థినులు వినియోగించుకుని సులభంగా తప్పించుకుని వెళ్లిపోయారనే వాదన వినిపిస్తోంది. పాఠశాలలో ప్రిన్సిపాల్ మరి కొంతమంది, ఉపాధ్యాయులు మరో వర్గంగా విడిపోయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రిన్సిపాల్ మరి కొద్దిరోజులలో పదవీ విరమణ చేస్తున్నందున ఆమెను ఇరకాటంలో పెట్టేందుకు విద్యార్థినులు పరారీకి కొంతమంది సహకారమందించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలకు నాలుగు వైపులా ఎత్తైన ప్రహరీ ఉన్నది. దానిపై గాజుపెం కులతో కూడిన ఫెన్సింగ్ ఏర్పాటుచేసినా విద్యార్థినులు ఎలా పట్టపగలు బయటకు వెళ్లగలిగారని పలువురు ప్రశ్నిస్తున్నారు. తప్పకుండా సిబ్బంది వెనుక ఉండకపోతే వీరు తప్పించుకునే పరిస్థితి లేదంటున్నారు. విద్యార్థినులు పరారైతే, ప్రిన్సిపాల్‌పై శాఖాపరమైన చర్యలుంటాయని కొంతమంది సిబ్బంది భావించి ఇ టువంటి ప్రణాళికకు సహకరించి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నా యి. గత ఏడాది కూడా ఇదే విధంగా నలుగురు బాలికలు తప్పించుకుని వెళ్లిన విషయం తెలిసిందే! పరారైన విద్యార్థినులు సకాలంలో పోలీసులకు పట్టుబడటంతో తమ ప్రణాళిక అమలుకాక పోగా ప్రత్యర్థి వర్గం కంగుతిన్నట్లయిందని ప్రచారం సాగుతోంది.

శతాధిక వృద్ధురాలి మృతి

లక్కవరపుకోట:మండలకేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు బంగారు రమణమ్మ (104)శుక్రవారం మృతి చెందారు. ఈమెకు పుట్టిన కొడుకులు, కుమార్తెలు, మనుమలు, మునిమనుమలతో 90మంది కుటుంబసభ్యులున్నారు. రమణమ్మ కళ్లను కుటుంబసభ్యులు దానం చేశారు.

ఏడాది తర్వాత తల్లిదండ్రుల చెంతకు బాలుడు



బాలుడిని తండ్రి మోహనరావుకు అప్పగిస్తున్న ఎస్ఐ

చినమేరంగి (జియ్యమ్మవలస): ఇల్లు వదిలి వెళ్లిపోయిన బాలుడిని దాదాపు ఏడాది తరువాత తల్లిదండ్రుల చెంతకు పోలీసులు చేర్చారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కుదమ పంచాయతీ గోరీపువలసకు చెందిన పల్ల మోహనరావు కుమారుడు దిలీప్‌కుమార్ అనే 15 ఏళ్ల స్కూల్‌కు వెళ్లి తర్వాత కనిపించకుండా పోయాడు. అయితే అప్పటినుంచి నెల రోజుల పాటు బంధువుల ఇళ్లల్లో వెదికినా ఫలితంలేకపోయింది. దీంతో తండ్రి మోహనరావు డిసెంబర్ 9న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వి.పాపారావు తన సిబ్బందితో బాలుడి కోసం ద ర్యాప్తు ప్రారంభించారు. ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. ఎట్టకేలకు ఈ బాలుడు విశాఖలో ఉన్నాడనే స మాచారం తెలుసుకుని హుటాహుటిన వెళ్లి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినట్టు ఎస్ఐ పాపారావు తెలిపారు. ఆ బాలుడిని తండ్రి మోహనరావుకు శుక్రవారం అప్పగించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులపై కేసులు



వాహనదారులపై కేసులు నమోదు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ

బొబ్బిలి: పట్టణంలో తనిఖీల్లో భాగంగా శుక్రవారం వాహనదారులపై 40 ఇ-చలానా కేసులు నమోదుచేసినట్టు ట్రాఫిక్ ఎస్ఐ దూళి శేఖర్ తెలిపారు. అతివేగం, ధ్రువపత్రాలు లేకపోవడం, మైనర్ల డ్రైవింగ్‌పై కేసులు నమోదుచేశామన్నారు. పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న రెండు ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు చేశామని తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ మైనర్లకు వాహనాలు ఇవ్వడం సరికాదన్నారు. ఇక నుంచి వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడితే, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

జమితిరెడ్డి కుటుంబానికి మంత్రి పరామర్శ



సుంకి (గరుగుబిల్లి): సుంకికి చెందిన జమితిరెడ్డి రామినాయుడు కుటుంబాన్ని మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల రామినాయుడు మృతి చెందారు. ఆయన కుమారుడు జమితిరెడ్డి రమేష్ నాయుడు ముఖ్యమంత్రి భద్రతా విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. మంత్రితో పాటు పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ధనుంజయరావు, గొట్టాపు వెంకటనాయుడు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ఉన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

పార్వతీపురం టౌన్: పట్టణంలోని దేవాలయాలకు శ్రావణ శుక్రవారం వర లక్ష్మీదేవి అవతారంలో ఉన్న అమ్మవార్లను దర్శించేందుకు భక్తులు పోటెత్తారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో పార్వతీదేవి, శ్రీకన్యాకపరమేశ్వరీ, ఆడబడివీధిలోని శ్రీవాసవీ కన్యకపరమేశ్వరీ, దుర్గగుడివీధిలోని శ్రీసర్వమంగళాదేవి, దుర్గాదేవి, బెలగాం దుర్గాదేవి, కొత్తవలస నవదుర్గా ఆలయాల వద్ద ఉదయం 6 గంటల నుంచి భక్తులు బారులుతీరారు. పార్వతీదేవి, శ్రీకన్యకా పరమేశ్వరీ, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాల్లో మహిళలు పసుపు, కుంకుమలతో అర్చనలు చేశారు. ఆయా ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయాల వద్ద ప్రసాద వితరణ చేశారు.





వరలక్ష్మీ అవతారంలో పార్వతీదేవి, దుర్గాదేవి, శ్రీసర్వమంగళదేవి ఆలయాల వద్ద బారులుతీరిన భక్తులు

108 పట్టు చీరలతో అలంకరణ

పట్టణంలోని ఆడబడివీధిలో గల శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ మాతకు శ్రావణ శుక్రవారం సందర్భంగా 108 పట్టు చీరలతో ఆర్య వైశ్య సంఘం సభ్యులు ప్రత్యేక అలంకరణ చేశారు. రంగు రంగుల పట్టు చీరలతో అమ్మవారికి మహిళలు అందంగా అలంకరించి, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్యవైశ్య, వాసవీ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాల్లో 108 మంది ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. ఈనెల 11వ తేదీ, 18వ తేదీన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్టు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నారాయణం ముత్యాలు, కార్యదర్శి చక్కా తాతాజీ తెలిపారు.

సమస్యల పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ

ఎమ్మార్ నగరం (పార్వతీపురం): రెవెన్యూశాఖ ద్వారా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రరావు అన్నారు. శుక్రవారం ఎమ్మార్ నగరం, సంగంవలస గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. వీటిని పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డీటీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రొంపల్లి తిరుపతిరావు, బోను దేవీచంద్రమౌళి, అమరాపు రామకృష్ణ, ఎంపీటీసీలు జి.శంకరరావు, బడే రామారావు, వెంకటనాయుడు, ఆత్మ కమిటీ ఛైర్మన్ వంగపండు త్రినాధనాయుడుతో పాటు రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న డీటీ రామచంద్రరావు

రెవెన్యూ సభలతో రైతు సమస్యలకు చెక్

దళాయివలస (గరుగుబిల్లి): రెవెన్యూ సమస్యలు పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం దళాయివలసలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకే గ్రామాల్లో రైతుల వద్దకే వెళ్లి పరిష్కార మార్గం చూపుతున్నట్టు తెలిపారు. రైతులు ఎఫ్‌లైన్ సర్వేకు, అడంగల్ కరెక్షన్‌కు దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పి.శ్రీనివాసరావు, ఏఎస్‌వో ఎస్.గౌరీశంకరరావు, వీఆర్‌వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్

పన్నుల వడ్డనపై అభ్యంతరాల పరిశీలన

పార్వతీపురం టౌన్: బెలగాం గెడ్డవీధి నుంచి రాయగడ రహదారి వరకు ప్రధాన రహదారి విస్తరణ సందర్భంగా కూల్చివేసిన గృహాలు, వాణిజ్య సముదాయాల పన్నుల డిమాండ్ అభ్యంతరాలపై మున్సిపల్ కమిషనర్ ఎస్. శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసరావు విలేఖరులతో మాట్లాడుతూ ఒకే ఎసెస్‌మెంట్‌పై, ఒకే ఇంటికి రెండు పన్నులు రావడం, రహదారి విస్తరణలో గృహాలు తొలగించిన పన్నులు రావడం, కుళాయిలు లేకపోయినా పన్నులు వేయడం వంటి వాటిపై సంబంధింత యజమానుల ఫిర్యాదులను ప్రభుత్వానికి నివేదించినట్టు చెప్పారు. అలాంటి వాటిని పాలకవర్గ సభ్యుల ఆమోదంతో తొలగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. మున్సిపాల్టీలో డబుల్ ఎంట్రీ ఇంటి పన్నులకు సంబంధించి 275 గుర్తించినట్టు చెప్పారు. ఎసెస్‌మెంట్‌లకు సంబంధించి సమగ్ర నివేదికను ఈ నెలలో పాలకవర్గ సమావేశంలో ఉంచినట్టు చెప్పారు.



4వ వార్డులో ఇళ్లను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసరావు

రాజకీయాల్లో హుందాతనం ఉండాలి

● జగన్‌పై ఎమ్మెల్యే చిరంజీవులు ఫైర్

పార్వతీపురం: ముఖ్యమంత్రిపై వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఇష్టారాజ్యంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నామని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో హుందాతనంతో మెలగాలని అన్నారు. ప్రతిపక్ష నాయకునిగా జగన్మోహన్ రెడ్డి ఉండటం దురదృష్టకరమన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి ఓటమి తప్పదని గ్రహించడంతో జగన్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే హక్కు జగన్‌తో పాటు ఆ పార్టీకి చెందిన ఏ ఒక్కరికీ లేదన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టాపు వెంకటనాయుడు మాట్లాడుతూ జగన్‌కు పిచ్చి పట్టిందని, ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరయ్యే వ్యక్తి ముఖ్యమంత్రిని విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోలా వెంకటరావు, బార్నాల సీతారాం, రెడ్డి శ్రీనివాసరావు, కూనపురెడ్డి ప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

పార్వతీపురం టౌన్: ద్విచక్ర వాహనచోదకులు, ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణ ప్రధాన రహదారిలో శిరస్త్రాణం, లైసెన్స్‌తో పాటు నిబంధనలు పాటించని వాహనాల డ్రైవర్లకు జరిమానాలతో పాటు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు శిరస్త్రాణాలు ధరించాలని ప్రభుత్వాలు జీవో ఇచ్చిందన్నారు.

అంతే కాకుండా పట్టణ పరిధిలో అతివేగంగా ద్విచక్ర, ఆటోలు నడిపిన వాహనచోదకులపై నిఘా ఉంచినట్టు చెప్పారు. పట్టణ ప్రధాన రహదారి గుండా భారీ వాహనాల రాకపోకలు నిషేధించడమైందన్నారు. ఉదయం 8లోపు, రాత్రి 8 గంటల తరువాతే ప్రధాన రహదారిలో భారీ వాహనాల రాకపోకలకు అనుమతి ఉందన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతీ యువకులు ద్విచక్ర వాహనాలను నడపరాదన్నారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే వారికి శిక్ష తప్పదన్నారు.



లైసెన్స్‌లు లేనివారికి జరిమాన విధిస్తున్న ఎస్ఐ రాజేష్

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శుక్రవారం వరకు బుక్ చేసుకున్న కురుపాం మండలం, గరుగుబిల్లి మండలం రావివలస, పార్వతీపురం మండలం బాలగొడబ పట్టణ వినియోగదారులకు శనివారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయద లచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాలు కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

ర్యాగింగ్‌తో భవిష్యత్ నాశనం

● ఏయూ ప్రత్యేకాధికారి యోహాన్‌బాబు

దాసన్నపేట: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఆంధ్రాయూనివర్సిటీ ప్రత్యేకాధికారి ఆచార్య జి.యోహాన్‌బాబు అన్నారు. శుక్రవారం ఏయూప్రాంగణంలో యాంటీ ర్యాంగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్ కమిటీతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయను మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక దుష్ట సంప్రదాయమన్నారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలే తప్ప ర్యాగింగ్ చేయకూడదని హితవు పలికారు. యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్ డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ యువత సమన్వయంతో వ్యవహరించాలని, చెడు దారిన వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. సోదరభావంతో మెలగాలని కోరారు. జూనియర్లకు సందేహాలు ఉంటే తీర్చాలే తప్ప ర్యాగింగ్ పేరిట వికృత చేష్టలకు పాల్పడవద్దని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే కమిటీ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ర్యాగింగ్ సెల్ కోకన్వీనర్ హనుమంతరావు, డాక్టర్ సాల్మన్ రాజు, డాక్టర్ శీరా హేమలత, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ బి.లక్ష్మయ్య, శ్రీవిద్య, రామునాయుడు, బాబ్జీ, పాల్గొన్నారు.

'ఉర్దూ పాఠశాలపై నిర్లక్ష్యం తగదు'

దాసన్నపేట:పట్టణంలోని ఉర్దూ పాఠశాలలపై విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తున్నారని ఉర్దూ పండిత సంఘ పట్టణ ప్రతినిధి ఎం.డి.అస్లాంఖాన్ శుక్రవారం అన్నారు. సుమారు వంద సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉర్దూ భాషను బోధిస్తున్నారన్నారు. పట్టణంలో నాలుగు ఉర్దూ పాఠశాలలు ఉన్నా రెగ్యులర్ ఉపాధాయులు ఒక్కరే ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయుల కొరత వల్ల మైనార్టీ విద్యార్థులు ఉర్దూను చదువుకోలేకపోతున్నారని వాపోయారు. పాఠశాలల్లో సైతం సరైన వసతులు లేవని తెలిపారు. ఈవిషయమై సంబంధిత విద్యాశాఖాధికారికి లిఖితపూర్వకంగా వినతులు అందించినా నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగా వందలాది మంది మైనార్టీ విద్యార్థులు ఉర్దూ భాషను నేర్చుకోలేకపోతున్నారని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నాలుగు పాఠశాలల్లో ఉర్దూ బోధించే ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అస్లాంఖాన్ కోరారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ ------------------ -నిన్నుకోరి
సౌందర్య ------------- గౌతమ్‌నంద

ఎల్విన్‌పేట ఎస్‌డీసీగా మనోరమ



పార్వతీపురం: ఎల్విన్‌పేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా కె.మనోరమ నియామకమయ్యారు. శుక్రవారం గిరిమిత్ర సమావేశ మందిరంలో కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను కలిసి నియామకం విషయం తెలిపారు. విధుల్లో చేరి రెవెన్యూశాఖ ద్వారా గిరిజన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సేవలందించే విధంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఈమె సాలూరు, తదితర మండలాల్లో తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు. కొంత కాలం సెలవులో ఉన్న అనంతరం ఎస్‌డీసీగా ఎల్విన్‌పేటకు ఆమె నియామకమయ్యారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెల ఏర్పాటు ఎప్పుడు?

● విన్నపాలను పట్టించుకోని విద్యుత్ శాఖ

పార్వతీపురం టౌన్: పట్టణంలోని ప్రధాన వీధుల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు చుట్టు కంచెలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్ ఫార్మర్‌ల చుట్టు కంచెలను ఏర్పాటు చేయాలని నివాసితులు, ప్రజాసంఘాల నాయకులు వేడుకుంటున్నారు. అయినప్పటికీ విద్యుత్‌శాఖ అధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరం. పాతబస్టాండ్ నుంచి దీప్తీ లాడ్జింగ్ వైపు వెళ్లే రాజీవ్ మార్గ్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో నాలుగేళ్ల క్రితం రూ. 50 వేలు విలువ చేసే గేదెలు మృతి చెందాయి. అలాగే ప్రధాన రహదారిలోని ఇందిరాకాలనీ, కంగటివీధి ట్రాన్స్‌ఫార్మర్లు కంచెలు లేక ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. వీటి నుంచి ఒక్కోసారి నిప్పులు రాలు తుండడంతో చుట్టు పక్కల నివశిస్తున్న వారు భయభ్రాం తులకు గురవుతున్నారు. పట్టణ పరిధిలో చాల ట్రాన్స్ ఫార్మర్లు కంచెలు లేకపోవడంతో పిల్లలు, పశువులు తిరిగినప్పుడు భయపడవలసి వస్తుందని చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖాధికారులు స్పందించి కంచెలను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.



కంగటివీధి వద్ద కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

చెరువు ఆక్రమణలపై ఫిర్యాదు

చినగుడబ (గరుగుబిల్లి): చినగుడబ రెవెన్యూ పరిధిలోని వడగల్లు చెరువు ఆక్రమణకు గురైందని మర్రాపు సత్యంనాయుడు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీంతో కార్యాలయం నుంచి తక్షణమే ఆక్రమణలను పరిశీలించాలని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తికి ఆదేశించారు. దీంతో తహసీల్దార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబరు 225లో ఉన్న చెరువు విస్తీర్ణం సుమారు 13.43 ఎకరాలు ఉందన్నారు. ఇందులో గ్రామానికి చెందిన పలువురు 2.20 ఎకరాల మేర ఆక్రమించినట్టు గుర్తించామన్నారు. ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు అందించే చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో చెరువులు ఆక్రమణలకు గురైతే తొలగింపులకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ పరిశీలనలో ఆర్ఐ పి.శ్రీనివాసరావు, వీఆర్‌వో శంకరరావు, సర్వేయర్లు కృష్ణమూర్తి, శ్రీనివాసరావు ఉన్నారు.



చెరువు ఆక్రమణలను పరిశీలిస్తున్న తహసీల్దార్

నిర్వాసితుల సమస్యలపై చొరవ

● మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

సుంకి (గరుగుబిల్లి): తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపుతున్నట్టు మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు చెప్పారు. శుక్రవారం సుంకి వచ్చిన సందర్భంగా మాజీ సర్పంచ్‌లు వాకాడ కుమిరినాయుడు, కరణం రవీంద్ర, పెనుగంటి పరమేసునాయుడు, పలువురు మహిళలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామానికి చెందిన భూములు ఆరు విడతలుగా 750 ఎకరాలు ఇచ్చామని మంత్రికి కూర్మినాయుడు వివరించారు. ప్రస్తుతం 350 ఎకరాల మేర మిగిలిందని, ప్రాజెక్టు కుడి కాలువ నుంచి పూర్తిస్థాయిలో ఈ భూములకు సాగునీరందేలా దృష్టి సారించాలని కోరారు. పునరావాసానికి తులసిరామినాయుడువలస ప్రాంతంలో స్థలం కేటాయించారని, కొండలకు ఆనుకుని ఉండటంతో ఆ ప్రాంతానికి వెళ్లేందుకు ప్రజలు నిరాకరిస్తున్నారన్నారు. రెండు సార్లు ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకువెళ్లామని అయినా ప్రయోజనం లేకపోయిందని చెప్పారు. గ్రామానికి సమీపంలో అవసరమైన స్థలం ఉందని, ఇక్కడ పునరావాసం ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు. మహిళలు మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం సర్వస్వం అంకితం చేశామని, కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఆర్డీవో, తహసీల్దార్ నుంచి సమాచారం తెలుసుకొని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మండల పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి ధనుంజయరావు, ఎస్ఐ ఎస్.హరిబాబునాయుడు పాల్గొన్నారు.



మంత్రి ఎదుట సమస్యలు మొరపెట్టుకుంటున్న మహిళలు

తెలుగు సాహితీ కీర్తిశిఖరం జంధ్యాల

● అవధాని డాక్టర్ కట్టమూరి

దాసన్నపేట: తెలుగుసాహితీ కీర్తిశిఖరం జంధ్యాల పాపయ్య శాస్త్రీ అని ప్రముఖ అవధాని, సాహితీవేత్త డాక్టర్ కట్టమూరి చంద్రశేఖర శర్మ అన్నారు. జంధ్యాల పాపయ్య శాస్త్రీ జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భాష్యం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత జంధ్యాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ కరుణశ్రీ కలం పేరుతో ఉదయశ్రీ, విజయశ్రీ, పుష్పవిలాపం, కుంతీ కుమారి తదితర అపురూపమైన రచనలను జంధ్యాల అందించారన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని తెలిపారు. అనంతరం వందకు పైగా అవధానాలు చేసి జిల్లా ఖ్యాతిని ఇనుమ డింపజేసిన డాక్టర్ కట్టమూరిని తెలుగుభాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు సముద్రాల గురుప్రసాద్, బీజేపీ రాష్ట్రకార్యవర్గ స భ్యుడు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు టి.వి.ఎల్. నాగేశ్వరరావు, గోటేటి హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రశేఖర శర్మను సన్మానిస్తున్న సమితి ప్రతినిధులు

అక్రమ కబేళాలు మూసివేయించండి

దాసన్నపేట: పట్టణంలో అక్రమంగా వెలసిన కబేళాలను మూసివేయించాలని గోసంరక్షణ సంఘ ప్రతినిధులు తెరుపల్లి శ్రీనివాసరావు, మద్దిల సోంబాబులు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కనకమహాలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో గోవధ చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వీఆర్‌వోల సమావేశానికి రండి

● వీఆర్‌వోల సంఘం అధ్యక్షుడు సింహాచలం

చినమేరంగి (జియ్యమ్మవలస): గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ హోమ్‌లో ఆదివారం నిర్వహించనున్నట్టు వీఆర్‌వోల సంఘం జిల్లా అధ్యక్షుడు మరడ సింహాచలం తెలిపారు. శుక్రవారం ఆయన మండల వీఆర్‌వోల సంఘం ప్రతినిధులతో కలసి విలేఖరులతో మాట్లాడారు. జీవో 186 ప్రకారం అర్హులైన వీఆర్‌వోలను సీనియర్ సహాయకులుగా, రెవెన్యూ పరిశీలకులుగా ఉద్యోగోన్నతలు కల్పించాల్సి ఉందన్నారు. అంతేకాకుండా జీవో నెంబరు 468 ప్రకారం 200 మంది వీఆర్‌వోలను ఆయా తహసీల్దార్‌ల ద్వారా సర్వీస్ క్రమబద్ధీకరణకు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించారన్నారు. ఈ నెల 12న కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తారని, అందులో సభ్యులుగా ఉన్న వీఆర్‌వోలతో సమావేశంలో సమస్యలపై చర్చించనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో మండల వీఆర్‌వోల సంఘ గౌరవాధ్యక్షుడు ఎస్‌కే తిరుపతిరావు, వీఆర్‌వో సంఘ ప్రతినిధులు గౌరీ శంకరరావు, సత్యం, ఎస్.చంద్రమోహన్ పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సింహాచలం

తెలుగు, ఇంగ్లీషు మాద్యమాలు కొనసాగించాలి

బొబ్బిలి రూరల్: పురపాలక పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మాద్యమాలు కొనసాగించాలని ప్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కె.విజయగౌరి, జేసీ రాజు మాట్లాడుతూ, మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలు సమానంగా, సర్వీసు రూల్స్ అమలు చేయాలని కోరారు. తక్షణమే తెలుగు పుస్తకాలను సరఫరా చేయాలన్నారు. జీవో నెంబర్ 40ను అమలుచేయాలని, పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదు ర్కొంటున్న మరో 15 సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో జూలై 17న గుంటూరు మున్సిపల్ కమిషనరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ హనుమంతు శంకరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాంనాయుడు, సత్యనారాయణ, రాధాకృష్ణ, రామకృష్ణ, ఉషారాణి, గంగులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల బిల్లుల చెల్లింపునకు గ్రామసభలు

తెర్లాం: గతంలో మంజూరు చేసి సగంలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లింపునకు లబ్ధిదారులను గుర్తిం చేందుకు గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో ఎ.భానుమూర్తి ప్రకటించారు. శుక్రవారం లోచర్ల, ఆమిటి గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బిల్లులు చెల్లింపులు ఆగిపోతే, తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏ కారణంచే బిల్లులు ఆగిపోయాయో? ఎందుకు చెల్లింపులు జరగలేదో అన్న వివరాలు తెలియజేయాలని సూచించారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణాలకు అర్హులు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు.

జగన్‌పై భగ్గుమన్న టీడీపీ నేతలు

● ఫ్యాక్షన్ భావాలు ఆయన రక్తంలోనే ఉన్నాయి
● రాష్ట్ర ప్రజలపై ప్రతిపక్ష నేత కక్ష పెట్టుకున్నారు: ఎమ్మెల్యే గీత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి, ఎమ్మెల్యే గీత, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు

విజయనగరం-(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నడి రోడ్డుపై కల్చినా తప్పులేదని ప్రతిపక్ష నేత తీవ్ర వాఖ్యలపై జిల్లా టీడీపీ నేతలు భగ్గుమన్నారు. అశోక్ బంగ్లాలో శుక్రవారం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నం నాయుడు మాట్లాడుతూ కనకపు సింహాసనంపై శున కాన్ని కూర్చోబెడితే ఇలాగే ఉంటుందని జగన్‌పై తీవ్ర విమర్శ చేశారు. జైలు జీవితా న్ని అనుభవించిన జగన్ రాష్ట్ర అభివృద్ధి కో సం అహర్నిశలూ కష్ట పడుతున్న ముఖ్య మంత్రిని చంపాలని వాఖ్యానించడం నేరం చేసినట్లేనని అన్నారు.

దొంగే దొంగ అన్నట్టుగా:

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు మాట్లాడుతూ లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి, ప్రతి శుక్రవారం కోర్టు మెట్లు ఎక్కిదిగుతూ నేరారోపణలు, ఈడీ అటాచ్ మెంట్లతో బెంబేలెత్తిపోతున్న వైసీపీ చీకటి సామ్రాజ్యానికి అధ్యక్షుడైన జగన్ ముఖ్యమంత్రిపై అవాకులు చవాకులు మానుకోవాలి. టీడీపీ ప్రభుత్వంలో అవినీతి పెరిగిందని జగన్ అనటం, దొంగే దొంగా.. దొంగా అని కేక పెట్టినట్టుందన్నారు. జగన్ బహిరంగ సభలో మాట్లాడిన వీడియో క్లిప్పింగ్‌లు సాక్ష్యంగా చేసుకుని సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి సామ్రాట్ బొత్స సత్యనారాయణ కూడా అవినీతి గురించి మా ట్లాడుతుం డటం దెయ్యాలు వేదాలు వల్లించి నట్టుం దన్నారు. వైసీపీ అనే గంజాయి తోట నుంచి మంత్రి రంగారావు బయటకు వచ్చి మల్లె పువ్వులా వికసిస్తున్నారన్నారు.

భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు..

తనకు ఓట్లు వేసి పూర్తి మెజారిటీ ఇవ్వ లేదని ప్రజలపై జగన్ కక్షకట్టారని ఎమ్మెల్యే మీసాల గీత విమర్శించారు. రాష్ట్ర విభజనతో లోటు బడ్జెట్‌లో కూడా రాష్ట్రాన్ని అన్నిరం గాల్లో అభివృద్ధి పరుస్తున్న చంద్రబాబు ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందని గమనించి జగన్ పిచ్చెక్కి మాట్లాడుతు న్నా రని అన్నారు. రాష్ట్ర ప్రజలను భయ భ్రాం తులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రినే భయపెడితే అధికారంలోకి వస్తే జగన్ ప్రవర్తన ఏ విధంగా ఉంటుందో ప్రజలు ఆలోచించాలన్నారు.

జగన్‌కు పిచ్చెక్కింది:

జగన్‌కు పిచ్చి పట్టిందని మతి భ్రమించి నేనే కాబోయే సీఎంని అని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. అందుకే అధికా రులను భయపెట్టడం, ముఖ్యమంత్రిపై వాఖ్యలు చేయటం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కర్రోతు నరసింగరావు, ఎస్ఎన్ఎం రాజు, బొద్దం నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పతివాడ

ఎమ్మెల్యే పతివాడ ఆగ్రహం

డెంకాడ: నంద్యాల ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నడి రోడ్డుపై కాల్చి పడేసినా తప్పులేదన్న ప్రతి పక్ష నేత వైఎస్ జగన్ మాటలను ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామి నాయుడు ఖం డించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన తండ్రి సీఎం పదవిని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు కుంభకోణానికి పాల్పడి 16నెలలు జైలుశిక్ష అనుభవించిన జగన్ ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. సమావేశంలో ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జడ్పీటీసీ సభ్యుడు అప్పలనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు వల్లె బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా

ఓజేఈఈ నిర్వహించండి

● ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

పర్లాకిమిడి: రాష్ట్రంలో రెండోసారి ఒడిశా సంయుక్త ప్రవేశపరీక్ష (ఓజేఈఈ) నిర్వ హించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో అత్యధికంగా సీట్లు ఖాళీగా ఉన్నాయని, రిజర్వ్‌డ్ అభ్యర్థుల సీట్లు కూడా బారీగా ఖాళీగా ఉండడంతో ఓజేఈఈ ప్రత్యేక ప్రవేశపరీక్షకోసం ఆదేశించాలని హైకోర్టులో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల సంఘం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ రిట్ పిటిషన్ విచారణ పురస్కరించుకొని శనివారం ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీచేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగాఖాళీగా ఉన్న రిజర్వ్‌డు సీట్లు బర్తీ చేసేందుకు ఈప్రత్యేక ప్రవేశపరీక్ష నిర్వహించేందుకు రాష్ట్రఉన్నత న్యాయ స్థానం ఆదేశించింది.

ఎస్ఎస్ఈ బకాయిలు చెల్లించండి

పర్లాకిమిడి: రాష్ట్రానికి చెల్లించాల్సిన భద్రతా బకాయిలు (ఎస్ఎస్ఈ) వెంటనే విడుదల చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఆదిత్య ప్రసాద్‌పాడి ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ రెండేళ్లగా నిధుల బకాయిలు ఖాతాలో మూ లుగుతున్నాయని తెలిపారు. ఈఖాతా కింద కేంద్రప్రభుత్వం రూ.280 కోట్లు రాష్ట్రానికి బకాయి ఉందని తెలిపారు. ఈ బకాయి నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ సిన్హాతో వీడియో కాన్ఫరెన్స్‌లో కోరినట్లు చెప్పారు. రాష్ట్రంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి, సంబంధిత ప్రాజెక్ట్‌లపై చర్చిం చినట్లు తెలిపారు.కోరాపుట్, మల్కానగిరి జిల్లాల్లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రాజెక్ట్‌లు త్వరితగతిన పూర్తి చేసుకొనేందుకు సహకరి ంచాలని కోరినట్లు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన

పర్లాకిమిడి: ప్రధాని మోడి పాలనలో సాధారణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు శశీర్‌బంత్ సామంత్ రాయ్ ఆరోపించారు.హైస్కూల్ కూడలిలో శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంత్‌రాయ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దోరణి వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన ఏర్పాటుచేశారు



నిరసన తెలుపుతున్న ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు

తులసీదాస్‌కు డాక్టరేట్

రాయగడ: స్థానిక గోపబంధు పురపాలక ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుడు పతివాడ తులసీదాస్‌కు డాక్టరేట్ లభించింది. దాస్ అన్నమయ్య కీర్తనలు వైష్ణవభక్తి అన్న తులనాత్మక గ్రంధం సమర్పించడంతో బరంపురం విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. తులసీదాస్ ఎస్.ఎన్.రావుగారి పర్యవేక్షణలో ఈ గ్రంధ పరిశోధన చేశారు

జోనల్ స్థాయి డ్రామా పోటీలు

రాయగడ:రాయగడ జీబీఎం పాఠశాలలో శుక్రవారం జోనల్‌స్థాయి డ్రామాపోటీలు జరిగాయి.ఈ పోటీల్లో గజపతి, రాయగడ, కొరాపుట్,నవరంగపూర్, మలకనగిరి జిల్లాలకు చెందిన విద్యార్థులు తమ నటన చూపరులను ఆకట్టుకుంది.చిల్లంగి,మూడనమ్మకాలు, స్వచ్ఛభారత్, డిజిటల్ ఇండి యాపై జరిగిన డ్రామా పోటీల్లో విద్యార్థులు నటించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ ప్రభీర్‌కుమార్‌నాయక్‌పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణ అనస్థస్యకర్కట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ పూజలు

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీవ్రత పూజలు ఘనంగా జరిగాయి. స్థానిక పొడుగు దేవా లయంలో నిర్మించిన లలితాదేవీ ఆలయం వద్ద 500 మంది మహిళలు వ్రతం చేశారు. ఆల యానికి ఉదయం ఐదు గంటల నుంచే భక్తుల రద్దీ నెలకొంది. ప్రసన్న వెంకటేశ్వర, పాత వెంకటేశ్వర ఆలయం వద్ద సామూహిక వ్రతాలు జరిగాయి.



వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు



డిటెన్షన్!



తరగతి గదిలో విద్యార్థినులు (ఫైల్)

- ● ఆమోదానికి బిల్లు సిద్ధం చేసిన కేంద్రం
- ● విద్యాప్రమాణాలు మెరుగుకు కృషి
- ● 5,8 తరగతుల ఉత్తీర్ణత ఇక తప్పనిసరి
- ● ఉపాధ్యాయులు, విద్యార్థుల గుండెల్లో గుబులు

కొత్తవలస: ఒకప్పుడు ఎస్ఎస్ఎల్సీ.. ఇప్పుడు డిగ్రీలతో సమానమని పెద్దలు చెబుతుంటారు. గతంలో విద్యాప్రమాణాలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పడానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనం. రోజు రోజుకు దిగజారుతున్న విద్యాప్రమాణాలను మెరుగు పర్చేందుకు పాత విధానాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ముఖ్యంగా పాఠశాల స్థాయిలో కనీస విద్యాప్రమాణాలు కొరవడడంతో 5,8 తరగతులకు డిటెన్షన్ (ఆటంకం) పద్ధతిని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ విధానం వల్ల 5,8 తరగతులు తప్పక హాజరుకావాల్సి ఉంది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల గుండెల్లో గుబులు మొదలైంది. సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతోంది.

దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేఖిస్తున్నా... కేంద్ర ప్రభుత్వ మాత్రం ఉన్నత విద్యను అందించే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. 2015లో ఇందుకు సంబంధించిన ముసాయిదా రూపొందించిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా, మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యావేత్తలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలను సేకరించింది. అయితే ఇందులో 90 శాతం మంది ఈ విధానాన్ని వ్యతిరేఖించారు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేధించింది. ఇవేవీ పరిగణనలోకి తీసుకోకుండానే 5,8 తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు బిల్లు సిద్ధం చేసింది. దీనిని త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టను న్నారు. బిల్లు ఆమోదం పొందితే 5 నుంచి 6వ తరగతిలోకి పదోన్నతి పొందాలన్నా, 8 నుంచి 9వ తరగతిలోకి వెళ్లాలంటే తప్పక ఉత్తీర్ణత సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యాప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్లే ఈ విధానానికి తెరలేపామని కేంద్రం చెబుతోంది.

గతంలో ప్రతి తరగతికి డిటెన్షన్...

సుమారు 40 ఏళ్ల కిందటి వరకు ప్రతి తరగతి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలనే నిబంధన ఉండేది. దీంతో చాలా మంది మధ్యలోనే డ్రాప్ అవుట్స్ అయ్యేవారు. దీంతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఈ డిటెన్షన్ విధానానికి స్వస్థి చెప్పారు. ప్రాథమిక స్థాయిలో ఈ విధానాన్ని ఎత్తివేసి, హైస్కూల్ స్థాయిలోని 7వ తరగతిలో ఈ డిటెన్షన్ పద్ధతిని అమలు చేశారు. కాలక్రమేణా 2008లో ఈ విధానానికి కూడా స్వస్థి పలికారు. దీంతో హాజరు సరిపోతే పై తరగతులకు పదోన్నతి కల్పిస్తున్నారు. దీంతో విద్యా ప్రమాణాలు పూర్తిగా కుంటుపడ్డాయని కొందరు అంటున్నారు.

5వ తరగతిలో డిటెన్షన్ సరికాదు



డిటెన్షన్ విధానం 5వ తరగతిలో అమలు చేయడం వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. దీని డ్రాప్ అవుట్స్ గణనీయంగా పెరుగుతుంది. విద్యాప్రమాణాలు మెరుగు పర్చేందుకు అనేక విధానాలు ఉన్నాయి. ప్రతి తరగతికి ఉపాధ్యాయుడుని నియమించి విద్యాప్రమాణాల మెరుగుకు చర్యలు చేపట్టాలి.

చుక్క ఈశ్వర ఆప్పారావు, పీఆర్‌టీయూ ప్రతినిధి

డ్రాప్ అవుట్లు పెరుగుతాయి..

ఈ విధానం వల్ల డ్రాప్‌అవుట్ల సంఖ్య పెరుగుతుందని ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికే బడిబయట పిల్లలను స్కూళ్లకు తీసుకొచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నామని, ఈ విధానం వల్ల ఈ సంఖ్య మళ్లీ పెరుగుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 5, 8వ తరగతి తర్వాత డ్రాప్ అవుట్ల సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఈ తరుణంలో డిటెన్షన్ అమలు చేస్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని విద్యావేత్తలు అంటున్నారు.

విద్యాహక్కు చట్టానికి విరుద్ధం

విద్యా హక్కు చట్టం ప్రకారం 8వ తరగతిలోపు విద్యార్థిని ఏ తరగతిలోనైనా చేర్చుకోవచ్చనే నిబంధన ఉంది. డిటెన్షన్ విధానం వల్ల అది సాధ్యం కాకపోగా, విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడిచినట్టు అవుతుందని విద్యావేత్తలు అంటున్నారు. అలాగే బడిమధ్యలో మానేసిన వారి సంఖ్య పెరగడంతో పాటు సర్కార్‌బడుల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిపోతుందని వారు చెబుతున్నారు. ముఖ్యంగా పేద, ఎస్సీ, ఎస్టీ పిల్లలు చదువుకు దూరం అవుతారంటున్నారు.

ఆలోచన విరమించుకోవాలి..



విద్యాహక్కు చట్టానికి ఈ ఆలోచన విరుద్దం. ఇప్పటికే డ్రాప్ అవుట్లు ఎక్కువగా ఉన్నాయి. విద్యార్థులు సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు ఎంతో కష్టపడాల్సి వస్తోంది. ఈ విధానం వల్ల విద్యాప్రమాణాలు మాట తెలియదు గాని, విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి బిల్లును కేంద్రం వెంటనే ఉప సంహరించు కోవాలి.

జి.వెంకటనాయుడు, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి

యువజన సంఘాల పటిష్టతకు కృషి

● మంత్రి లోకేష్‌ను కలిసిన తిరుపతిరావు



మంత్రి లోకేష్‌కు వినతిని అందజేస్తున్న దృశ్యం

రామభద్రపురం: వివిధ సంఘాల పటిష్టతకు యువజన సాధికార సంస్థ ఏర్పాటు చేయాలని జిల్లా యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. లోకేష్ స్పందించి యువజన సాధికార సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని, సభ్యులను కూడా నియమించినట్టు తెలిపారన్నారు. సెర్ప్ ద్వారా మహిళా సాధికార సంస్థ ఏర్పాటు చేసి మహిళా సంఘాల పటిష్టతకు చేయూతనిచ్చినట్టే, ఈ సంస్థ రాష్ట్రంలోని యువజన సంఘాల పటిష్టతకు కృషి చేయనున్నట్టు ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో యువజన సంఘాల బలోపేతానికి చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ భృతిని యువజన సంఘాల ద్వారా అందజేస్తే పారదర్శకంగా అర్హులకు అందించే అవకాశం ఉంటుందని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లామని, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. టీడీపీ పటిష్టతకు యువజన సంఘాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎన్‌టీయుసీ నాయకులు శేఖర్, యువజన సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి

● ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే మీతో మీ ఎస్పీ ఫోన్ కార్యక్రమంలో అర్జిదారులు ఫిర్యాదులను నిర్భయంగా చెప్పవచ్చని జిల్లా ఎస్పీ జి.పాలరాజు అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు మీతో మీ ఎస్పీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 4 ఫిర్యాదులు స్వీకరించారు. ● పార్వతీపురం పట్టణానికి చెందిన ఎన్.పార్వతీ ఫోన్ చేసి తమ లారీ కొన్ని రోజుల కిందట చోరీకి గురైందని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ● నగరంలో ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారని పట్టణానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. ● సాలూరు చెందిన ఆసామి ఫిర్యాదు చేస్తూ సాలూరు, పాచిపెంట మధ్యలో ఒడిశా రాష్ట్రానికి చెందిన వాహనదారులతో ట్రాఫిక్‌కు తీవ్ర విఘాతం ఏర్పడుతుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అర్జిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

13 నుంచి వాలీబాల్ టోర్నమెంట్

పార్వతీపురం : స్థానిక ఎస్వీడీ కళాశాలలో ఈ నెల 13వ తేదీ నుంచి ఉత్తరాంధ్ర వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు పీడీలు వాసుదేవరావునాయుడు, బి.వైకుంఠరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చలపతిరావు అన్నారు. శుక్రవారం వీరు విలేఖర్లతో మాట్లాడారు. సారిపల్లి మృత్యుంజయ బ్లాకు ప్రారంభోత్సవం సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. టోర్నమెంటులో పాల్గొనే జట్లు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు రూ. 300లు ప్రవేశ రుసుము చెల్లించి నమోదు చేసుకోవాలని వారు కోరారు. క్రీడాకారులకు భోజన సదుపాయం, ప్రథమ బహుమతి రూ. 5వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు అందజేయనున్నామన్నారు. ఇతర వివరాలకు 9440592591, 9440859186, 9440127517, 9494666888 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి



మంత్రికి వినతినిస్తున్న దృశ్యం

కురుపాం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్వానంగా ఉందని, అభివృద్ధికి కృషి చేయాలని ఎస్ఎంసీ చైర్మన్ నెల్లి శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రి ఆర్వీ సుజయ్‌కృష్ణ రంగారావు దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ ప్రారంభానికి శుక్రవారం విచ్చేసిన ఆయనను కలిసి వినతిని అందజేశారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని, శిథిలమైన తరగతి గదులతో భయాందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను ఆదేశించారు.

నిజాయతీగా వ్యవహరించండి..



ఏకాలక్ష్మిని అభినందిస్తున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం/రామభద్రపురం: సమాజంలో నిజాయతీగా వ్యహరించిన ప్రతి ఒక్కరి తగిన గుర్తింపు ఉంటుంది ఎస్పీ పాలరాజు అన్నారు. రాంభద్రాపురం పోలీసుస్టేషన్ సమీపంలో చర్చ్ వీధికి చెందిన పాస్తం ఏకాలక్ష్మి (దీనమ్మ)ను ఆయన అభినందించి రూ.2వేలు అందజేశారు. ఈనెల 2న రాంభద్రాపురం రోడ్డులో ఏకాలక్ష్మికి పర్సు దొరకడంతో పాస్టర్ చంద్రయ్య, ఆమె భర్తతో కలిసి స్థానిక ఎస్ఐ బి.నాయుడుకు అప్పగించారు. పర్సును ఎస్ఐ పరిశీలించగా రూ.9,100నగదు, గుర్తింపు కార్డులు ఉన్నట్టు గమనించారు. గుర్తింపుకార్డు ఆధారంగా సాలూరు పీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్యాధికారి బంక్కురు అప్పలనాయుడుదిగా గుర్తించి ఆయనకు అందజేశారు. ఏకా లక్ష్మి నిజాయితీని మెచ్చుకొని రూ. 2వేలు అందజేశారు. ఈ విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న ఎస్పీ ఏకా లక్ష్మిని ప్రసంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిజాయితీ మనిషికే గాని పేదరికానికి కాదు అని నిరూపించిన ఏకాలక్ష్మిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సీఐ బి.వి.జె.రాజు, డీసీఆర్బీ ఇన్‌చార్జి సీఐ రఘుశ్రీనివాస్, ఎస్పీ పిఆర్వీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు అందజేసి వారికి ఆర్థికంగా చేయూతనందిస్తోంది. ఈ రుణాలతో మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధిని సృష్టించుకుని కుటుంబానికి చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. అంతేకాకుండా అటు పిల్లల ఉన్నత చదువులకు, వైద్యం, వ్యవసాయానికి సంబంధించి రుణాలు మంజూరు చేస్తోంది. వీటిని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు.

స్త్రీనిధి.. పెన్నిధి..!

- మహిళలకు విద్య, వైద్య, వ్యవసాయ రుణాలు
- సక్రమంగా చెల్లిస్తే వడ్డీ మినహాయింపు
- జిల్లాకు రూ.100 కోట్ల స్త్రీనిధి రుణాలు
- నెలకు రూ.10వేలు ఆదాయమే లక్ష్యంగా రుణాలు మంజూరు

జీవనోపాధికి పెద్దపీట

మహిళా సంఘాల సభ్యులు నెలకు పదివేల రూపాయల ఆదాయం సంపాదించడమే లక్ష్యంగా ప్రభుత్వం స్త్రీనిధి రుణాలు మంజూరుకు పెద్దపీట వేస్తోంది. జిల్లాకు రూ.వందకోట్ల రుణాలు లక్ష్యం కాగా అందులో 85శాతం రుణాలు జీవనోపాధి కల్పనకే మంజూరు చేస్తున్నారు. కొత్తగా వ్యాపారం, పాత వ్యాపారాన్ని మరింత అభివృద్ధికి రుణాలు అందిస్తున్నారు. సభ్యుల అనుమతితో రూ.25నుంచి లక్ష రూపాయల వరకు సభ్యులు పొందవచ్చు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.16కోట్లు మహిళలు రుణాలు పొందారు. మరో రూ.70కోట్లు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ రుణాలు పొందిన వారు సుమారు లక్ష మంది వరకు ఉన్నారు. వీరంతా స్వయం ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి కల్పిస్తుండడం విశేషం. జిల్లాలో రూ.50వేల నుంచి లక్ష రూపాయల వరకు రుణాలను 3098 మంది మహిళలు తీసుకుని జీవనోపాధి పెంపొందించుకుంటున్నారు. స్త్రీనిధి రుణాలను శతశాతం వినియోగించుకుంటే ఇంటింటా ఉపాధి కలుగుతుంది.



వస్త్రవ్యాపారం చేస్తున్న మహిళలు

(సాలూరు)

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు, కుటుంబ సభ్యుడికి ఆరోగ్యం బాగాలేదు చికిత్స చేయించుకోవాలి, పంటలు పండించడానికి విత్తనాలు, ఎరువులు కొనాలి, కూతురో, కొడుకో బీఫార్మసీ చదివి ఖాళీగా ఉన్నారు వారికి మందుల దుకాణం పెట్టాలి. ఇలా వీటన్నింటికీ డబ్బులు అవసరం. ఈ అవసరాలన్నీ ఒకేచోట ప్రభుత్వం తీరుస్తోంది. ఇక రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఎక్కువ మొత్తంలో వడ్డీలు చెల్లించే పనిలేకుండా ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు మంజూరు చేస్తోంది. జిల్లాలో 39వేల మహిళా సంఘాలు ఉన్నాయి. వాటిలో 4.20 లక్షల మంది సభ్యులు ఉన్నారు. జిల్లా స్థాయిలో స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య రుణాలు మంజూరు చేస్తుంది. జిల్లాకు ఈ ఏడాది 100 కోట్ల రూపాయల రుణాలు మహిళా సంఘాల సభ్యులకు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యం విధించింది. ఈమేరకు ఇప్పటికే రూ.23 కోట్ల స్త్రీనిధి రుణాలను మెప్మా అధికారులు మంజూరు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, జీవనోపాధి, వ్యాపారం ఇతర ఏ అవసరాలకైనా తీసుకున్న రుణంపై 13.5 శాతం వడ్డీతో 24 నుంచి 60 నెలలలోపు తిరిగి చెల్లించాలి. విద్య, వైద్యం, వ్యసాయానికి రూ.25వేలు సాధారణ రుణాలను అందజేస్తున్నారు. వ్యాపారానికి సూక్ష్మ రుణం 25నుంచి 50వేల రూపాయలు మంజూరు చేస్తున్నారు. చిన్నరుణం వ్యాపారం, జీవనోపాధి కల్పనకు 50వేలు నుంచి లక్ష రూపాయల వరకు మంజూరు చేస్తున్నారు. సాధారణ రుణం తీసుకున్న మహిళలు నెలకు రూ.1250 చొప్పున 24నెలలు, సూక్ష్మ రుణం తీసుకుంటే నెలకు రూ.1400 చొప్పున 48 నెలలు, చిన్నరుణం తీసుకున్నవారు నెలకు 2480 రూపాయలు చొప్పున 60నెలలు చెల్లించాలి. రుణాలు తిరిగి సక్రమంగా చెల్లిస్తే ప్రభుత్వం వడ్డీని మహిళలకు వారి ఖాతాల్లోనే జమ చేస్తారు. మహిళా సంఘాల్లోని సభ్యురాలు నెలకు రూ.10వేలు సంపాదించడమే లక్ష్యంగా ప్రభుత్వం స్త్రీనిధి రుణాలను లక్ష్యాలకు మించి మంజూరు చేస్తుండడం విశేషం. జిల్లాలో ఇప్పటివరకు సుమారు లక్షమంది సభ్యులు రుణాలు వినియోగించుకున్నారు.



రుణం పొంది చింతపండు పిక్కతీత దుకాణం నడుతుపున్న మహిళ

విద్యా రుణం



మహిళా సంఘంలోని సభ్యురాలి పిల్లల ఉన్నత చదువులకు స్త్రీనిధి రుణం రూ.20వేలు వరకు మంజూరు చేస్తారు. ఈ రుణం తీసుకోవడానికి సంఘ సభ్యుల ఆమోదం ఉంటే చాలు. రుణం రెండురోజుల్లో పొందే అవకాశం ఉంది. జిల్లాలో ఇప్పటి వరకు విద్యా రుణాలు రూ.4కోట్లు వినియోగించుకున్నారు. రూ.20వేలు రుణాన్ని 24నెలల్లో నెలకు వెయ్యిరూపాయలు చొప్పున చెల్లించాలి. రుణం సక్రమంగా చెల్లిస్తే మహిళలు చెల్లించిన వడ్డీని తిరిగి ప్రభుత్వం వారి ఖాతాలో జమచేస్తుంది.

వైద్య ఖర్చుల కోసం

కుటుంబ సభ్యులకు లేదా మహిళా సభ్యురాలు అనారోగ్యానికి గురైతే స్త్రీనిధి నుంచి వైద్య ఖర్చుల కోసం రూ.15వేలు వరకు రుణం పొందవచ్చును. సంఘంలో డబ్బులు నిల్వఉన్నా లేకున్నా సభ్యురాలి అత్యవసర పరిస్థితిని గుర్తించి గంట వ్యవధిలో ఆమె బ్యాంకు ఖాతాకు రుణం మంజూరు చేస్తారు.

వ్యవసాయ అనుబంధ రుణాలు



మహిళ వ్యవసాయ కుటుంబానికి చెందితే వారికి వ్యవసాయ రుణం రూ.25వేలు నుంచి లక్ష రూపాయల వరకు పొందవచ్చును. భూమి లీజుకు తీసుకోవడానికి, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి, భూమికి సాగునీటి సౌకర్యం కల్పించుకునేందుకు బోరు ఏర్పాటు వంటివి చేసుకోవచ్చును. జిల్లాలో ఇప్పటివరకు వ్యవసాయ అనుబంధ రుణాలను మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. రుణాలు పొందిన వారంతా భూమి లీజు, సాగునీటి సౌకర్యం కల్పించుకోవడం, పాడి పశువులు కొనుగోలు చేసి పాల ఉత్పత్తితో ఎక్కువ ఆదాయం పొందుతున్నారు.

రూ.100కోట్లు రుణాలిస్తాం

- మూడు శ్లాబుల్లో రుణాలు
- సక్రమంగా తిరిగి చెల్లిస్తే వడ్డీ ఇచ్చేస్తాం
- స్త్రీనిధి జిల్లా ఏజీఎం సత్యనారాయణ

భోగాపురం : జిల్లాకు 2017-2018కు సంబంధించి రూ.100కోట్లు స్త్రీ నిధి రుణలక్ష్యంగా నిర్ణయించినట్లు స్త్రీ నిధి జిల్లా ఏజీఎం వి.సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించి విలేఖరులతో మాట్లాడారు. ఈ ఏడాది 10వేలు స్వయంశక్తి సంఘాలకు ఈ రుణాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి రెండు వేల గ్రూపులకు రూ.23కోట్లు స్త్రీనిధి రుణం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతీ నెలా రూ.10 కోట్లు రుణం ఇచ్చేలా చర్యలు చేపడతున్నామన్నారు. 50 శాతం వ్యవసాయ రంగానికి, 50శాతం వ్యాపారాలు నిమిత్తం ఇవ్వనున్నామన్నారు. ఒక్కొక్కరికి రూ.25వేలు, రూ.50వేలు, రూ.లక్ష రుణాలు ఇవ్వనున్నామన్నారు. రూ.25 వేలు రుణం పొందిన వారు 13.5శాతం వడ్డీతో నెలకు రూ.1250చొప్పున 24నెలలు పాటు చెల్లించాలన్నారు. రూ.50వేలు రుణం పొందిన 13.5శాతం వడ్డీతో నెలకు రూ.1400చొప్పున 48 నెలలు, రూ.లక్ష రుణం పొందిన వారు 13.5శాతం వడ్డీతో నెలకు రూ.2500 చొప్పున 60 నెలలు పాటు చెల్లించాలన్నారు. విద్యా, ఆరోగ్య, వివాహాలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున రూ.10కోట్ల వరకు రుణం ఇవ్వనున్నామన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించిన వారికి బ్యాంకు వారు తీసుకొన్న వడ్డీని తిరిగి రుణం పొందిన వారి ఖాతాలో జమ చేయనున్నట్టు తెలిపారు. మండలానికి ఒకటి చొప్పున్న క్లస్టర్ బేసిడ్ రుణాలు మంజూరుకు సర్వే నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎస్సీ. ఎస్టీలకు ఉన్నత పథకం కింద రూ.7కోట్లు రుణాలు మంజూరు చేస్తామన్నారు. దీనికి 4శాతం వడ్డీతో బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి వడ్డీ లేని రుణం రూ.ఆరు వేలు చొప్పున్న 1.25లక్షల మందికి ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. అనంతరం వెలుగు కార్యాలయంలో రుణాలు మంజూరుకు సంబంధించిన రికార్డులు పరిశీలించి సూచనలు అందించారు. కార్యక్రమంలో వెలుగు ఏసీఎం నాగలక్ష్మి, ఏపీఎం ఎల్.పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఏజీఎం సత్యనారాయణ





విజయనగరంలో పూజలు చేస్తున్న మహిళలు




పైడితల్లమ్మకు గాజులతో అలంకరణ

శ్రావణ మాసం రెండో శుక్రవారం జిల్లాలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ప్రతి ఇంటా వరలక్ష్మీ వ్రతాలతో మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. విజయనగరంలోని పైడితల్లమ్మ, కన్యకాపరమేశ్వరి, రామతీర్థంలోని రామదేవుడి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, శృంగవరపుకోటల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక పూజలు నిర్వహించారు.

వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

- భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- వరలక్ష్మీ వ్రతాల్లో మహిళలు



నెల్లిమర్ల : రామతీర్థంలో ఊంజల్ సేవ...



పైడితల్లి అమ్మవారిని దర్శించికుంటున్న కలెక్టర్ వివేక్‌యాదవ్ దంపతులు





కన్యకాపరమేశ్వరి ఆలయంలో...



బొబ్బిలి : వేణుగోపాలస్వామి ఆలయంలో...



పార్వతీపురం టౌన్ : కన్యకాపరమేశ్వరి ఆలయంలో...



బొబ్బిలి రూరల్ : మెట్టవలస పార్వతీదేవి ఆలయంలో సామూక వ్రతాలు

సు'రక్షిత'మెంత..?

- యధేచ్ఛగా మినరల్ వాటర్ వ్యాపారం
- రూ.కోట్లు ఆర్జిస్తున్న వ్యాపారులు
- వినియోగదారులకు అంటగడుతున్న జబ్బులు
- పట్టించుకోని అధికారులు

(బొబ్బిలి)

ప్రజలు తమ ఆరోగ్యంపై జాగత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా తాగునీటి విషయంలో మరింత అప్రమత్తంగా ఉంటారు. రోగాలు రావడానికి ప్రధానంగా కలుషిత నీరేనని పలు అధ్యాయనాల్లో తేలింది. ఈ బలహీనతనే కొందరు నీళ్ల వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ట్యాంకులు ద్వారా కలుషత నీటిని వినియోగదారులకు సరఫరా చేస్తూ రూ.కోట్లు సంపాదిస్తూ.. వినియోగదారుడికి జబ్బులు అంట గడుతున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఎక్కడికక్కడ పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, విజయనగరంతోపాటు మరికొన్ని ప్రధాన పట్టణాల్లో వాటర్ ప్యాకెట్లు, టిన్నులు ద్వారా నీటిని అమ్ముకొని కోట్లు గడిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రోజుకి రూ.కోటి రూపాయలు వరకు ఈ నీటి వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో సుమారు 70 వరకు వాటర్ ప్లాంట్లకు అనుమతులు లేవు. అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. చాలా కంపెనీలు తమ పేర్లు కూడా లేకుండానే మార్కెట్లో విక్రయిస్తున్నాయి. మరికొన్ని అనుమతులు లేకపోయినా ఐఎస్ఐ మద్రణలతో యధేశ్చగా అమ్ముకుంటున్నారు. ఇటువంటి వాటిని నియంత్రించాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు కనీసం తనిఖీలు కూడా నిర్వహించడం లేదు.

అనుమతులు లేకపోయినా...

బొబ్బిలి పట్టణంలో రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న వాటర్ ప్లాంటుకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ గతంలో అనుమతి పొందిన సంస్థ పేరుతో నీటి వ్యాపారం సాగిస్తుండగా, పట్టణ శివారులోని అమ్మిగారి కోనేరు సమీపంలో మరో అనుమతి లేని ప్లాంటు నిర్మితమై కలుషిత నీటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రోత్‌సెంటర్‌లో ఉన్న ఒక వాటర్‌ప్లాంట్‌పై మున్సిపల్ అధికారులు పరిశీలించి నీటిలో బ్యాక్టీరియా ఉన్నట్టు గుర్తించి చర్యలు తీసుకుంటే సదరు ప్లాంటు యజమాని కోర్టును ఆశ్రయించి అనుమతులు తెచ్చుకున్నాడు. ఇప్పటికైనా వాటర్ ప్లాంట్లపై తనిఖీలు చేసి అనుమతులు లేని వాటర్ ప్లాంట్లపై కఠినమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సి ఉంది.



వాటర్ ట్యాంకుతో నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

సమాచారం

రేపు బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు

దాసన్నపేట:ఎస్సీ,ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు, వ్యాపారం చేసుకునేందుకు కావాల్సిన రుణం బ్యాంకుల నుంచి పొందేందుకు గాను అవగాహన సదస్సు నిర్వహించనున్నామని ఇండస్ట్రీ ఏపీ చాప్టర్ జిల్లా కోఆర్డినేటర్ బి.ఎ.రావు శుక్రవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎన్ లేక్ ప్యాలెస్‌లో ఆరో తేదీ ఉదయం పది గంటలకు సదస్సు ఉంటుందన్నారు. పరిశ్రమల ఏర్పాటు, బ్యాంకులు ఇస్తున్న రుణాలపై ఏపీఐఐసి జోనల్ మేనేజర్, సోషల్ వెల్ఫేర్ ఈడీ, బీసీసీఐ జనరల్ సెక్రటరీలు వివరిస్తారన్నారు. సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు హాజరుకావాలన్నారు.

7 నుంచి ఎంపికైన కానిస్టేబుళ్లకు శిక్షణ

విజయనగరం క్రైం:జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుళ్లుగా పని చేసేందుకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 7నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని ఎస్పీ జి.పాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయానికి హాజరుకావాలన్నారు. ఎంపికైన వారికి కిట్‌బాక్సులు అందజేసి శిక్షణకు పంపిస్తామన్నారు. ఆర్మ్‌డ్ రిజర్వుడు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి బేసిక్ శిక్షణ కాకినాడలోని ఏపీఎస్పీ మూడవ బెటాలియన్‌లో, సివిల్ విభాగంలో ఎంపికైన అభ్యర్థులకు ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ ఇస్తారన్నారు. అభ్యర్థులందరు శిక్షణ నిమిత్తం అయా ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధపడి లగేజీతో పాటు మూడు కలర్ పాస్‌పోర్టు సైజ్ ఫొటోలను జిల్లా పోలీసు కార్యాలయానికి శనివారం ఉదయం 8గంటలకు హాజరుకావాలని ఎస్పీ తెలిపారు.

సెప్టెంబరు 10న కవి సమ్మేళనం

కొత్తవలస: కరీంనగర్‌లోని రాజరాజేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెయ్యి మంది కవులతో కవి సమ్మేళనం జరగనుందని కొత్తవలసకు చెందిన కవి చెరుకూరి తరుణ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు హార్వెస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 10న ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొంటారన్నారు. సమ్మేళనంలో పాల్గొనే వారు ఈనెల 25లోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం రెండు తెలుగు రాష్ట్రాలలోను జిల్లాల వారీగా కోఆర్డినేటర్లను నియమించారని చెప్పారు. సమ్మేళనంలో పాల్గొనే కవుల కవితలతో పుస్తకాన్ని ప్రచురిస్తామన్నారు. ఆసక్తి గల కవులు 9666361230, 954260878 నెంబర్లకు సంప్రదించి పేర్లు మోదు చేసుకోవాలని సూచించారు.

నిర్వహణ పనులతోనే
విద్యుత్ సరఫరాకు అంతరాయం

రింగురోడ్డు: విజయనగరం డివిజన్ పరిధిలో గృహ, వాణిజ్య, పరిశ్రమలకు 24 గంటలు, వ్యవసాయ కనెక్షన్‌కు ఏడు గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్) జి.ప్రసాద్ సోమవారం తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీం ద్వారా పట్టణ ప్రాంతాల్లో, దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతియోజనా పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పనుల వల్ల డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు. విద్యుత్ లైన్ల మెయింటినెన్స్ పనులు ప్రతి శనివారం చేపడుతున్నామన్నారు.

నిర్మాణరంగంపైనే దేశాభివృద్ధి

● మద్రాస్ ఐఐటీ రిటైర్డు డీన్ పీఎస్ రావు

డెంకాడ:చింతలవలస వద్ద గల ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సాంకేతిక సదస్సు శనివారం రెండో రోజుకు చేరింది. ముఖ్యఅతిథిగా మద్రాస్ ఐఐటీ రిటైర్డ్ డీన్ డాక్టర్ పి.ఎస్.రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత దేశం అభివృద్ధి నిర్మాణరంగంపైనే ఆధారపడి ఉందని చెప్పారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణవైపు దృష్టిసారించాలని సూచించారు. రిటైర్డ్ చీఫ్ ఇంజినీరు పి.రామరాజు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు, మాన్సాస్ ట్రస్ట్ కరస్పాండెంట్, డాక్టర్ డి.ఆర్.కె.రాజు, ఎస్.చంద్రశేఖర్, పి.మార్కెండేయరాజు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంవీజీఆర్ కళాశాలలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

ఘనంగా శత్రుచర్ల జన్మదిన వేడుకలు

● చినమేరంగి, పార్వతీపురంలో అభిమానుల సందడి ● పుష్పగుచ్ఛాలిచ్చిన మంత్రి రంగారావు, ఎమ్మెల్యేలు, టీడీపీ శ్రేణులు

చినమేరంగి (జియ్యమ్మవలస): రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు 70వ జన్మదిన వేడుకలు చినమేరంగిలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తల నడుమ శత్రుచర్ల, భార్య శశికళాదేవితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కురుపాం నియోజకవర్గ నాయకులు, అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి శత్రుచర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏపీఎంవి.మోహన్, ఐకేపీ మహిళా సమాఖ్య ప్రతినిధులు పుష్పగుచ్ఛమిచ్చారు. మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్ధన్ థాట్రాజ్, ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు ఎస్.బాబూ భువనమోహనరావు, మాజీ వైస్ ఎంపీపీ లంక గోపాలం, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రేవళ్ల రామ్మూర్తినాయుడు, పెదబుడ్డిడి నీటి సంఘం అధ్యక్షుడు రౌతు శశిభూషణరావు, కన్వీనర్లు, నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం 40 గ్రామైక్య సంఘాలకు రూ.40 లక్షలు విలువైన చెక్‌ను ఎమ్మెల్సీ శత్రుచర్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆరిక రవణమ్మ, ఉపాధ్యక్షురాలు రాధ, కోశాధికారి రాగాల అప్పలకొండ, సీసీలు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శత్రుచర్లకు కేక్ తినిపిస్తున్న భార్య శశికళాదేవి



అభినందనలు తెలుపుతున్న మంత్రి సుజయ్‌కృష్ణ, ఎమ్మెల్యేలు

అభిమానుల అండతోనే నాయకుడినయ్యా

పార్వతీపురం టౌన్: అభిమానుల అండదండలే ఇంతటివాడిని చేశాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. శుక్రవారం పార్వతీపురం లయన్స్ కల్యాణ మండపంలో మాజీ రాష్ట్ర నీటిపారుదల సంస్థ డైరెక్టర్ మజ్జి కృష్ణమోహన్, సోదరులు, శత్రుచర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అభిమానులు విజయరామరాజు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ముందుగా పట్టణంలోని కొత్తవలస ఎస్వీడీ కళాశాల నుంచి కల్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ చేశారు. అనంతరం కల్యాణ మండపంలో విజయరామరాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదగడానికి కార్యకర్తలు, అభిమానులు కారకులన్నారు. రక్తదాన, కంటి వైద్య శిబిరాల్లో రక్తదానం చేసిన వారికి, నిర్వాహకులకు అభినందించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

శత్రుచర్లకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజుకు రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శత్రుచర్లకు మంత్రి రంగారావు, ఎమ్మెల్యేలు బొబ్బిలి చిరంజీవులు, పతివాడ నారాయణస్వామి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ థాట్రాజ్, పార్వతీపురం ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్, బొబ్బిలి మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన, టీడీపీ నాయకులు అంధవరపు కోటేశ్వరరావు, మజ్జి వెంకటేష్, మజ్జి రాజా, లయన్స్ అధ్యక్షులు ఐ.గోపాలరావు, డాక్టర్ యాళ్ల వివేక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒంటరిగానే పోరాటం

● 2019 ఎన్నికల్లో పొత్తులుండవు ● జిల్లాలో ఏడుగురిని నిలబెడతాం

● బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సన్యాసిరాజు



బొడ్డవరలో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు సన్యాసిరాజు

శృంగవరపుకోట రూరల్: 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే బరిలోకి దిగుతామని, ఎవరితోనూ పొత్తులు ఉండవని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాకలపాటి సన్యాసిరాజు అన్నారు. శుక్రవారం బొడ్డవరలో పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఇందుకూరి రఘురాజు నివాసంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాకలపాటి మాట్లాడుతూ జిల్లాలో ఏడు స్థానాల్లో ఆభ్యర్థులను నిలబెడతామన్నారు. పార్టీ జాతీయఆధ్యక్షుడు అమిత్‌షా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఆభ్యర్థుల జాబితా పంపించాలని కోరారన్నారు. ఎస్.కోట నియోజకవర్గానికి సంబంధించి ఇందుకూరి రఘురాజును బరిలో దింపుతామన్నారు. ఇక నియోజకవర్గాలవారీగా సమావేశాలను నిర్వహించి ఆభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని కోరారు. ఎన్నికలకు 19 నెలలు సమయం ఉన్నందున గ్రామాల్లో బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఇళ్లు, పింఛన్లు లేనివారి వివరాలను అందిస్తే అధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జి సత్యమూర్తి మాట్లాడుతూ ఇకనుంచి పంచాయతీ ఎన్నికల్లో వార్డుమెంబర్‌నుంచి పార్లమెంట్ సభ్యులవరకు పార్టీ ఆభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ఎస్.కోట మండలంలో 65 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, పది బూత్‌లకు ఒక ఇన్‌చార్జీని నియమిస్తామని చెప్పారు. సీట్ల విషయమై మిత్రపక్షమైన టీడీపీ అదిష్టానంతో చర్చిస్తామని, తాము కోరుకున్న సీట్లు ఇవ్వకపోతే ఒంటరిగా బరిలో దిగుతామన్నారు. సమావేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఇందుకూరి రఘురాజు, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు హర్షవర్ధన్, పార్టీ మండల అధ్యక్షుడు బి.గోవింద, వేపాడ నాయకుడు దుల్లా వెంకటరావు, మహిళామోర్చా నాయకురాలు యామినిదేవి, నాయకులు ఒంటి అప్పారావు, పాలకూర్తి అప్పారావు, సూరిబాబు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి 10న బంద్

దాసన్నపేట:విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల10న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ నిర్వహిస్తున్నాయని, జిల్లాలోని విద్యార్థి సంఘాలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రతినిధులు కె.సురేష్, కె.రామ్మోహన్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్‌బీజీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారమయం చేస్తున్నాయన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలుకావడం లేదని తెలిపారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. నాలుగేళ్ల నుంచి మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదని, ఈవిషయమై విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల విద్యాశాఖాధికారుల పోస్టులు భర్తీ చేయాలని, జిల్లాలోని గిరిజన యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, నియోజకవర్గానికో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ఆదర్శ పాఠశాలల్లో వసతి గృహాలను ప్రారంభించాలని, కస్తూర్భాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విద్యా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 10న రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు బి.లక్ష్మణరావు, చింతయ్య, జగపతిబాబు, వెంకటేష్, రాము, కార్తీక్, రాజేంద్రనాయుడు, గణేష్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

జీ ప్లస్ త్రీ ఇళ్లకు 15లోగా నగదు చెల్లించండి

విజయనగరం టౌన్: అందరికీ ఇళ్లు పథకం (జీ ప్లస్ త్రీ) కింద ఎంపికైన లబ్ధిదారులు తమ వాటా మొత్తం ఈనెల 15లోగా బ్యాంకు డీడీ రూపంలో చెల్లించాలని విజయనగరం మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తెలిపారు. 300 చదరపు అడుగులకు సంబంధించి రూ.500, 365 చదరపు అడుగులకు రూ.50వేలు, (నాలుగు వాయిదాల్లో), 430చదరపు అడుగులకు రూ.లక్షను లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కమిషనర్, విజయనగరం మున్సిపాలిటీ పేరున డీడీ చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నగదు ఒకేసారి గాని, లేకుంటే నాలుగు సమాన వాయిదాల్లో చెల్లించాలని తెలిపారు. ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలని కోరారు.

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు
21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?




ఎ) 8 బి) 9 సి) 10 డి) 11
23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH


26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్ ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి	
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి	
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి	
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి	
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి	
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ	
			25) బి	33) సి	41) బి	
			26) ఎ	34) ఎ	42) డి	

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్సుకు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హోల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా

7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం




8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిటాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసిక్ఆమ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు

26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $35.9^{\circ}C$
బి) $25^{\circ}C$
సి) $42.9^{\circ}C$ డి) $51^{\circ}C$



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $125^{\circ}F$ బి) $84 - 92^{\circ}F$
సి) $100 - 102.5^{\circ}F$ డి) $110 - 114^{\circ}F$
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) $99.5^{\circ} - 101.5^{\circ}F$ బి) $82^{\circ} - 85^{\circ}F$
సి) $74.3^{\circ} - 76.5^{\circ}F$ డి) $105^{\circ} - 107^{\circ}F$



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా

35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) ఆకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) ఆకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువుల్లో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డెవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన 'మెరిట్ స్కాలర్‌షిప్స్'నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాలలు/ శాన్‌స్క్రిట్ మహా విద్యాలయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

రేపు విశ్రాంత వీఆర్‌వోలు, గ్రామ కార్యదర్శుల సమావేశం

గరుగుబిల్లి: జిల్లాలోని విశ్రాంత వీఆర్‌వోలు, గ్రామ కార్యదర్శుల సమావేశం ఆదివారం పార్వతీపురం వీఆర్‌వోల భవన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రతినిధులు ఎం.సత్యనారాయణ, బి. అప్పలనాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 358 ప్రకారం పదేళ్ల మినహాయించి ఇచ్చిన పింఛన్ సౌకర్యం వర్తింపజేయడంతో పాటు వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. సమావేశంలో చాలా సమస్యలపై చర్చించాల్సి ఉందని వారు చెప్పారు. ఈ సమావేశానికి జిల్లాలోని విశ్రాంత వీఆర్‌వోలు, గ్రామ కార్యదర్శులు విధిగా హాజరుకావాలని కోరారు. ఉదయం పది గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెప్పారు.

తెగుళ్ల నివారణకు కంది చెట్లు పెంపకం

కొంకడివరం (గరుగుబిల్లి): వంట పొలాల్లో తెగుళ్ళ నివారణకు విధిగా రైతులు పొలం గట్లుపై కంది చెట్లు పెంచాలని వ్యవసాయ విస్తరణాధికారి అమరా శివ అన్నారు. గురువారం కొంకడివరంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ విధానాలను అవలంబిస్తే వ్యయం తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధ్యపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లు అప్పలనాయుడు పాల్గొన్నారు.



కంది సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏఈవో శివ

నిర్మాణాలకు ముందుకు వచ్చిన వారికే ఇళ్లు

గరుగుబిల్లి: జన్మభూమిలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కట్టడానికి ముందుకు వచ్చిన వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎంపీడీవో జి.పార్వతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. మండలంలో 133 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో 96 మందిని గుర్తించామన్నారు. మండల గృహ నిర్మాణశాఖ ఏఈ దొనక చిరంజీవి కొత్తపల్లి, వల్లరిగుడబ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి రామకృష్ణ, భాస్కరరావు, యడ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లింకు రహదారుల నిర్మాణానికి చర్యలు

మండలంలోని లింకు రహదారుల నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో జి.పార్వతి అన్నారు. గురువారం ఉద్దవోలుకు వెళ్లే ప్రధాన రహదారి పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో దాసరి రామకృష్ణ ఉన్నారు.



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

వృద్ధులకు అండగా ఉంటాం: ఎస్ఐ దినకర్

కొమరాడ: వృద్ధాప్యంలో తల్లిదండ్రులపై పిల్లలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోలీసులు అండగా నిలుస్తారని కొమరాడ ఎస్ఐ దినకర్ అన్నారు. వృద్ధమిత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన పిల్లలతో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. జన్మనిచ్చిన తల్లి దండ్రులను గౌరవ ప్రదంగా చూసుకోవాలన్నారు. కొంత మంది చెడువ్యసనాలకు అలవాటుపడి తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వృద్ధులను గౌరవిస్తే పిల్లలకు మంచి గుర్తింపు ఉంటుందని హితవు పలికారు. పిల్లలను నుంచి కాని, వారి కుటుంబ సభ్యుల నుంచి కాని ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని వృద్ధులకు సూచించారు.



వృద్ధ మిత్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ దినకర్

ఏజెన్సీకి గ్యాస్ గుదిబండ

రాయితీ తొలగించడంతో గిరిజనులకు మరింత భారం

ఏజెన్సీలో గ్యాస్ వాడకంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నఫళంగా కేంద్రం గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయడానికి నిర్ణయించడంతో గిరిజనుల్లో గ్యాస్ వాడకంపై అనాసక్తత కనబడుతున్నట్లు భోగట్టా. గిరిజనులకు కావలసినంత వంట చెరుకు లభ్యమవుతుంది. అయినా పొగరహిత గ్రామాలుగా చెయ్యాలని ప్రభుత్వం 5 కేజీల గ్యాస్ సరఫరా చేసి ప్రోత్సహించింది. ఇంతలోనే గ్యాస్ భారం మోపడంతో వారిలో ఆసక్తి కొరవడుతున్నట్లు చెబుతున్నారు.

(గుమ్మలక్ష్మీపురం)

వంట గ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం రాయితీ ఎత్తివేయడంతో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ప్రజలు గ్యాస్ వాడకం ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రభుత్వం దీపం పథకం ద్వారా పేద గిరిజనులకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసింది. కొండ శిఖర గ్రామాల్లోని గిరిజనులకు ఐదు కిలోల సిలెండర్‌లను వంద శాతం కుటుంబాలకు ఇవ్వాలని నిర్ణయించింది. అయినా గ్యాస్‌పై రాయితీ ఎత్తివేతతో గిరిజన ప్రజలు వంట గ్యాస్ వాడకానికి దూరమవ్వక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో అడవులు ఎక్కువ, గిరిజన గ్రామాల పరిసరాల్లో వంట చెరకు దొరుకుతుంది. గిరిజనులు పరిసరాల్లోని ఎండిన చెట్లు, పచ్చి చెట్లనునరికి వంట చెరకును తెచ్చుకుంటారు. అయితే ప్రభుత్వం గిరిజన కుటుంబాలకు రాయితీపై గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసింది. కొండలపై గిరిజనులకు రవాణాకు అనుగుణంగా 5 కిలోల గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని నిర్ణయించారు. గుమ్మలక్ష్మీపురం జీసీసీ గ్యాస్ డీలర్‌షిప్‌ను నిర్వహిస్తుంది. ఇక్కడి నుంచి గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలకు వంట గ్యాస్ అందిస్తున్నారు. ఈ డీలర్ పరిధిలో 10,682 గ్యాస్ కనెక్షన్లు, మరో 720 ఐదు కిలోల గ్యాస్ సిలిండర్లు (ప్రభుత్వం సరఫరా చేసినవి) ఉన్నాయి. ప్రభుత్వం గ్యాస్‌పై రాయితీ ఎత్తివేత ప్రతిపాదనతో వంట గ్యాస్ వాడకం సగానికి పడిపోతుందని పరిశీలకులు భావిస్తున్నారు.



ఏజెన్సీకి సరఫరా అవుతున్న గ్యాస్ బండలు

కాల్వల్లో పూడికతీత

కొమరాడ: మండల కేంద్రంలో కాల్వల్లో పేరుకుపోయిన పూడికలను ఈవోపీఆర్‌డీ కేకేకే వర్మ ఆధ్వర్యంలో తీశారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్‌డీ వర్మ మాట్లాడుతూ గ్రామస్థులు ఇంటిలో వ్యర్థాలను కాల్వల్లో వేయకుండా ఒక దగ్గర ఉంచి నిప్పు పెట్టాలన్నారు. కాల్వల్లో చెత్త పేరుకుపోతే దోమల బెడద ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పలనరసమ్మ, ఉప సర్పంచ్ పల్లి లక్ష్మణ పాల్గొన్నారు.



పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న వర్మ

సమస్యలు తెలుసుకోడానికే రెవెన్యూ సదస్సులు

కొమరాడ: గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనేందుకే రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ఆవాల సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మసిమండ, పెదశేఖ పంచాయతీల్లో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు 1బి అడంగల్లు, ఆన్‌లైన్‌లో సరిచేయడంతో పాటు మ్యూటేషన్ పిటిషన్ తనీఉకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సర్వేయర్ నాయకుడు పాల్గొన్నారు.



పెదశేఖలో వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

గిరిజనాభ్యున్నతే ప్రధాన అజెండా

● మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు

కురుపాం: గిరిజనాభ్యున్నతే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నట్లు భూగర్భ గనులశాఖ మంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నీటి శుద్ధి యూనిట్ (ఆర్‌వో ప్లాంట్)ను ఆయన ప్రారంభించారు. అనంతరం తరగతి గదికివెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యా బోధన, భోజనం, ఇతర సౌకర్యాలు, వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మరణాలను అదుపు చేసేందుకు రెండు ఆరోగ్య రథాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ ఆరోగ్య రథంలో వైద్య నిపుణులు, 200 రకాల వైద్య పరీక్షలకు అవసరమైన యంత్ర పరికరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు కలెక్టర్, ఐటీడీఏ పీవోతో సమాలోచనలు చేస్తూ గిరిజనుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపనున్నట్లు చెప్పారు.

రిజర్వాయర్ అభివృద్ధికి ప్రయత్నిస్తా

గుమ్మిడిగెడ్డ రైతులు అవస్థలను స్థానిక విలేఖరులు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లగా రిజర్వాయర్ నిర్మాణంపై అధికారులతో చర్చించి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, టీడీపీ నాయకులు డి.ధనుంజయరావు, ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రవికుమార్‌రెడ్డి, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, అనంతరం విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి రంగారావు

వరద నష్టంపై అంచనాలు సిద్ధం

● ఆర్డీవో సుదర్శనదొర

మరుపెంట (గరుగుబిల్లి): నాగావళి వరదకు నష్టపోయిన పంటలపై నివేదికలు తయారు చేశామని పార్వతీపురం ఆర్డీవో బి.సుదర్శన దొర చెప్పారు. మరుపెంటలో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామ సభలను పరిశీలించారు. జూలై 16న నాగావళికి అధిక ప్రవాహం కారణంగా గ్రామానికి సంభవించిన నష్టాలపై ప్రతిపాదనలు పంపించి నట్టు చెప్పారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే రైతులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. రైతులు రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామపరి దిలో అడంగల్ సరిచేతకు 4, ఎఫ్‌లైన్‌కు రెండు దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి ఆర్డీవోకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పి.శ్రీనివాసరావు, ఏఎస్‌వో ఎస్.గౌరీశంకరరావు, వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో సుదర్శనదొర

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 5, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.



మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములకోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.



మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

అక్రమాలకు చెక్!

జన్మభూమి కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పంచాయతీ, మండల, జిల్లాస్థాయిల్లో ఏడుగురు సభ్యులు చొప్పున జన్మభూమి కమిటీలను నియమించారు. వీరికి ప్రభుత్వం పెద్దపీత్తున అధికారాలు కట్టబెట్టింది. ఆ అధికారాలు ఉపయోగించుకొని కొన్ని జన్మభూమి కమిటీలు పలుచోట్ల అక్రమాలకు పాల్పడ్డాయి. సొంత వారికి ప్రాధాన్యం ఇస్తూ అర్హులను పథకాలకు ఎంపిక చేయడం లేదని ప్రభుత్వానికి కోకొల్లలుగా ఫిర్యాదులు వెళ్లాయి. వాటిని సమీక్షించిన ప్రభుత్వం జన్మభూమి కమిటీలను పూర్తిగా రద్దు చేయాలని భావిస్తోంది. కాగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దగ్గర నుంచి కమిటీలకు విశేష ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. ఒక దశలో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కమిటీ సభ్యులకు గౌరవవేతనాలు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. ప్రతి పథకం అమలు నుంచి అర్హుల ఎంపిక వరకు ఆ కమిటీలదే కీలక నిర్ణయంగా ఉంది. అభివృద్ధి పనులు కూడా కమిటీల కనుసన్నల్లోనే జరుగుతూ వస్తున్నాయి. ఈ తరుణంలో కొన్నిచోట్ల పూర్తిగా ఇవి పనిచేయకపోగా... మరికొన్ని చోట్ల సభ్యులు బరితెగించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారు. సొంతవారికి, అనుయాయులకు అగ్ర ప్రాధాన్యం కల్పిస్తూ నిబంధనలను అనేకచోట్ల తుంగలోకి తొక్కారు. పింఛన్ల మంజూరు మొదలుకొని నీరు-చెట్టు పనులు, గృహ లబ్ధిదారుల ఎంపిక, దీపం కనెక్షన్లు, రుణాల మంజూరు.. ఇలా ఏ పని చేయాలన్నా జన్మభూమి కమిటీ సభ్యులదే కీలకపాత్ర కావడంతో వీరికి ప్రాధాన్యం విశేషంగా పెరిగింది. ఫలితంగా జన్మభూమి కమిటీలు చెప్పిందే వేదం.. చేసిందే పని తరహాగా పరిస్థితి మారిపోయింది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. అనేకచోట్ల అర్హులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు.

కమిటీల సభ్యులు క్రప్రెత్తనం చెలాయిస్తుండటంతో విపక్షాలు స్వరం పెంచాయి. అయినా 35 నెలల పాటు కమిటీలు తమ హవా కొనసాగించాయి. దీంతో ఇక ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి తేల్చారు. కమిటీలన్నీ రద్దు అయ్యే అవకాశం ఉంది. నేడో రేపో తుది నిర్ణయం వెల్లడి కావొచ్చు. ఈ వార్త తెలిసి కొందరు నేతలు సానుకూలంగా స్పందిస్తుండగా మిగతావారు మండిపడుతున్నారు.

తల్లి సంవత్సరీకానికి వెళ్లి వస్తూ..

రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి
అన్న పరిస్థితి విషమం

భోగాపురం: మండలంలోని అక్కివరం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం స్కూటీని లారీ ఢీకొన్న ప్రమాదంలో తమ్ముడు అక్కడికక్కడే మృతి చెందగా అన్నయ్య తీవ్రగాయాలపాలయ్యాడు. ఆ వివరాలిలా ఉన్నాయి. విశాఖపట్నం విశాలక్షినగర్‌కు చెందిన అన్నదమ్ములు కిల్లంశెట్టి రామచంద్రరావు(35), కిల్లంశెట్టి జనార్దనరావు కలసి తల్లి సంవత్సరీకం చేసేందుకు శుక్రవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మం వెళ్లారు. అక్కడ పనులు ముగించుకొని మళ్లీ అదే స్కూటీపై విశాఖపట్నం వెళ్తున్నారు. అక్కివరం జంక్షన్ సమీపానికి వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న లారీ వీరిని బలంగా ఢీకొంది. ప్రమాదంలో తమ్ముడు రామచంద్రరావు అక్కడికక్కడే మృతి చెందాడు. అన్నయ్య జనార్దనరావు తీవ్రగాయాలపాలవడంతో అతనిని చికిత్స కోసం 108లో స్థానిక సుందరపేట సీహెచ్‌సీకి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో అక్కడి నుంచి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతుడు రామచంద్రరావుకు ఇంకా వివాహం కాలేదు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్రంగా రోదించారు. భోగాపురం ఎస్ఐ తారకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన రామచంద్రరావు

రావలమ్మపాలెంలో హత్య

చెత్త విషయంలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ
మృతుడిది అచ్యుతాపురం మండలం జంగులూరు

సబ్బవరం రూరల్ : విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండలంలోని రావలమ్మపాలెంలో ఇరు కుటుంబాల మధ్య తలెత్తిన వివాదం గురువారం అర్ధరాత్రి ఒక వ్యక్తి హత్యకు దారితీసింది. తన కుమార్తెను ఎందుకు దూషించారని అడిగినందుకు పక్కనే వుంటున్న మరో కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అతనిపై దాడి చేసి హతమార్చారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి.

విజయనగరం జిల్లా వేపాడ మండలం బల్లంకి గ్రామానికి చెందిన లంక అప్పలనాయుడు (60), అతడి భార్య వరలక్ష్మి, కుమారుడు అప్పారావు (40), కోడలు చిన్నమ్ములు (35) రావలమ్మపాలెం గ్రామంలో వుంటున్నారు. వీరు అదే గ్రామంలో జక్కాన సూర్యనారాయణ వద్ద కొంతకాలంగా నౌకరీ పని చేస్తున్నారు. సూర్యనారాయణకు చెందిన ఇంట్లో ఒక పోర్షన్‌లో ఈ కుటుంబం నివాసం వుంటోంది. అదే ఇంట్లో మరో పోర్షన్‌లో అచ్యుతాపురం మండలం జంగులూరు గ్రామానికి చెందిన లాలం శ్రీనివాసరావు (40), భార్య సత్యవతి, కుమార్తె మౌనిక (16), కుమారుడు (14) మూడేళ్లుగా అద్దెకు వుంటున్నారు. శ్రీనివాసరావు ఎక్స్‌కవేటర్ ఆపరేటర్‌గా, సత్యవతి అచ్యుతాపురంలోని బ్రాండెక్స్ కంపెనీలో పనిచేస్తున్నారు. వీరి కుమార్తె ఇంటర్ ద్వితీయ సంవత్సరం, కుమారుడు అచ్యుతాపురంలోని వసతిగృహంలో వుంటూ తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. ఈ ఇరు కుటుంబాల మధ్య కొన్ని రోజులుగా చెత్తా చెదారం, మురుగునీరు తదితర విషయాల్లో స్పర్థలు ఏర్పడి తరచూ మాటల యుద్ధం జరిగేది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి శ్రీనివాసరావు కుమార్తె మౌనిక మాత్రమే వారి ఇంట్లో వున్న సమయంలో అప్పలనాయుడు, భార్య వరలక్ష్మి, కోడలు చిన్నమ్ములు ఆమెను ఉద్దేశించి దూర్భషలాడారు. ఈ విషయాన్ని కొంతసేపటి తర్వాత ఇంటికి వచ్చిన తండ్రి శ్రీనివాసరావుకు మౌనిక వివరించింది. దీంతో అప్పలనాయుడు, వరలక్ష్మి, చిన్నమ్ములను శ్రీనివాసరావు నిలదీశాడు. దీనిపై ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో కొంతసేపటి తర్వాత..స్నానానికి ఉపక్రమిస్తున్న శ్రీనివాసరావు పైకి అప్పలనాయుడు కుటుంబ సభ్యులు రాయి విసిరారు. తలకు తగిలి గాయమై శ్రీనివాసరావు కింద పడిపోగా అప్పలనాయుడు, వరలక్ష్మి, అప్పారావు, చిన్నమ్ములు అతడిపై దాడి చేసి కొట్టారు. అక్కడే ఉన్న మౌనిక భయభ్రాంతులకు గురై బయటకు పరుగులు తీసి తన తండ్రిని చంపివేస్తున్నారంటూ ఇరుగుపొరుగు వారిని తీసుకొచ్చింది. కొన ఊపిరితో వున్న శ్రీనివాసరావును స్థానికులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. గురువారం రాత్రి విధుల నుంచి వచ్చిన మృతుడి భార్య సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు నలుగురిని అనకాపల్లి సీఐ జి.రామచంద్రరావు, ఎస్ఐ టి.మల్లేశ్వరరావు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఉదయం సీఐ, ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇంటికి పెద్ద దిక్కు మృతిచెందడంతో శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల తమకు దిక్కెవరంటూ రోదిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీనివాసరావు మృతదేహం, ఇన్‌సెట్‌లో ఫైల్‌ఫొటో

చోరీ కేసులో మహిళ అరెస్టు

నల్లపూసల హారం, బంగారు కాసు స్వాధీనం
నిందితురాలు కొత్తవలస వాసి

తాటిచెట్లపాలెం (విశాఖపట్నం) : ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ వద్ద మూడు తులాల బంగారు నల్లపూసల హారం, వరలక్ష్మి బంగారు కాసు చోరీ చేసిన మహిళను అరెస్టు చేసినట్టు వెస్ట్‌సబ్ డివిజన్ ఏసీపీ లంకా అర్జున్ తెలిపారు. శుక్రవారం కంచరపాలెం ఆయన విలేఖరులకు కేసు వివరాలను తెలిపారు. కురుపాం మార్కెట్‌లో బంగారం కొనుగోలు చేసి ఆటోలో వెళుతున్న ఎన్.కృష్ణవేణి మర్రిపాలెం 104 ఏరియా వద్ద దిగారు. ఇంటికి వెళ్లి చూసేసరికి తన బ్యాగ్ కింద బాగం బ్లేడుతో కోసి వుంది. అందులో ఉన్న మూడు తులాల నల్లపూసల హారం, బంగారు కాసు కనిపించలేదు. దీంతో ఆమె ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు పాత నేరస్తురాలైన నాగలూరి నాగమణిని విచారించగా తానే చోరీ చేసినట్టు అంగీకరించింది. విజయనగరం జిల్లా కొత్తవలసకు చెందిన నాగమణి గతంలో ఆటోలో ప్రయాణిస్తూ మహిళల బ్యాగులో నుంచి నగదు, బంగారం చోరీ చేసిన సంఘటనలు ఉన్నాయని టూ టౌన్, కొత్తవలస పోలీస్‌స్టేషన్‌లో కేసు ఉన్నాయని ఏసీపీ తెలిపారు. నిందితురాలి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. విలేఖరుల సమావేశంలో క్రైం సీఐ పి.సూర్యనారాయణ, ఎయిర్‌పోర్టు సీఐ ప్రభాకర్, ఎస్.ఐ.రవికుమార్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు




	బాయిలర్	సెన్‌కాబ్
రిటైల్‌ధర	70	57
విత్‌స్కిన్	110	98
స్కిన్‌లెస్	120	116

కోడి గుడ్లు (నెక్)



విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



ఆద్యంతం.. ఆసక్తికరం

చిట్టి బుర్రలకు పదును పెట్టిన చెస్ పోటీలు

బొబ్బిలిలో రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం


చెస్ ఆడుతున్న బేబినాయన

బొబ్బిలి: రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు బొబ్బిలిలోని వాసవి కల్యాణ మండపంలో శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన దాదాపు 70 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. వారంతా ఆటలో ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ నువ్వా? నేనా? అనేలా పోటీ పడ్డారు. చిట్టి బుర్రలను పదును పెడుతూ ముందుకు సాగారు. చూసేవారికి కూడా ఈ పోటీలు ఆసక్తిని కలిగించాయి. తామూ నేర్చుకోవాలన్న జిజ్ఞాసను పాదుకొలిపాయి. మూడు రోజుల పాటు కొనసాగే ఈ పోటీలను మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో తన తండ్రి దివంగత గోపాల కృష్ణరంగారావు 91వ జయంతి సందర్భంగా ఈ పోటీలను ఏర్పాటు చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించే చెస్ పోటీలకు చిన్నారులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బొబ్బిలిలో ఇలాంటి పోటీల నిర్వహణకు ముందుకు వచ్చిన బొబ్బిలి టైగర్స్ రోటరీ క్లబ్ ప్రతినిధులకు, విజయనగరం జిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి పోటీల్లో ప్రతిభ చూపిన 8 మంది బాలురు, నలుగురు బాలికలను జాతీయస్థాయి పోటీలకు పంపిస్తామని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు మేక విశ్వేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూముల అచ్యుతవల్లి తదితరులు పాల్గొన్నారు.


పోటీలకు హాజరైన చెస్ క్రీడాకారులు

గిరిజనులకు సకాలంలో వైద్యం

• ఆరోగ్య రథాన్ని సద్వినియోగం చేసుకోండి • మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు



మాట్లాడుతున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న మంత్రి

గుమ్మలక్ష్మీపురం: గిరిజనులకు సకాలంలో వైద్యం అందించడానికి ఆరోగ్య రథాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని, సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం గొరడ గ్రామంలో ఆరోగ్య రథానికి శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి రంగారావు మాట్లాడుతూ తన శాఖ పరిధిలోని మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎండీసీ), కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ పథకంలో భాగంగా రూ.2 కోట్ల వ్యయంతో రెండు ఆరోగ్య రథాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ సంచార వైద్యశాలలో 200 రకాల వైద్య పరీక్షలు చేయవచ్చని తెలిపారు. వైద్యులు రోగికి రక్త పరీక్షలు, ఇతర పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారించి మందులు అందజేస్తారన్నారు. ఈ ఆరోగ్య రథంలో వైద్యునితో పాటు ల్యాబ్ టెక్నీషియన్, నర్సు, ఫార్మాసిస్టు ఉంటారని తెలియజేశారు. గిరిజన వారపు సంతలోనూ ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అందిస్తారన్నారు. పార్వతీపురం ఏజెన్సీలో వ్యాధుల నివారణకు ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ, వైద్య సిబ్బంది కృషిని అభినందించారు. గిరిజన ప్రాంత అభివృద్ధి, విద్య, వైద్యం తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారని తెలిపారు. జిల్లాలో గర్భిణుల మరణాలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, వార్డెన్లు కూడా విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ ఏజెన్సీలో మలేరియా తీవ్రత ఉన్నా మరణాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో సత్ఫలితాలు వచ్చాయన్నారు. గతేడాది ఆరుగురు విద్యార్థులు చనిపోయారని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా సంభవించలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1100 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను నియమించామని, పీహెచ్‌సీల్లో 24 గంటలు సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. త్వరలో మోటార్ సైకిల్ అంబులెన్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. స్పెషలిస్టు వైద్యుల ఖాళీలను కూడా భర్తీ చేస్తామన్నారు. సభకు ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పద్మజ, ఆర్డీవో బి.సుదర్శనదొర, ఎండీసీ జనరల్ మేనేజర్ వెంకటరావు, పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, టీడబ్ల్యూ ఈఈ కుమార్, ఐటీడీఏ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ వ్యాఖ్యలు విడ్డూరం

పంచాయతీ రాజ్‌చాంబర్ వైస్ చైర్మన్ మామిడి


సమావేశంలో మాట్లాడుతున్న అప్పలనాయుడు

దాసన్నపేట: స్థానిక సంస్థలకు 18 అధికారాలు బదలాయించామని మంత్రి లోకేష్ చెప్పడం పంచాయతీరాజ్ వ్యవస్థను అవమానించడమేనని పంచాయతీ రాజ్‌చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు విమర్శించారు. శుక్రవారం మయూరి జంక్షన్ సమీపంలోని చాంబర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం మంత్రి లోకేష్ ప్రకటన చేస్తూ కొన్ని రాష్ట్రాల్లో అధికారాలు స్థానిక సంస్థలకు కల్పించడం వల్ల అక్కడ ప్రభుత్వాలకు చెడ్డపేరు వచ్చిందని చెప్పడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం నాటిపెద్దలు 1948లో 73వరాజ్యాంగ సవరణ, 243జి11వ షెడ్యూల్ ప్రకారం 29 శాఖలకు సంబంధించి నిధులు, విధులు, అధికారాలు సిబ్బంది ప్రణాళికతో సహా బదలాయించాలన్నారు. కేరళవంటి రాష్ట్ర స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలు బదలాయించి అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో చాంబర్ ప్రతినిధులు రామేశ్వరరావు,రాంబాబు, ఈశ్వరరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

‘తలకెక్కితేనే’.. మేలు

హెల్మెట్ ధారణ.. ప్రాణానికి రక్షణ.. శిరస్త్రాణం.. శ్రేయోదాయకం అంటూ ఓ వైపు పోలీసు శాఖ నూరిపోస్తున్నా.. హెల్మెట్ ధరించని వారు కళ్లదుటే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నా.. ఇంకా నిర్లిప్తతే కనిపిస్తోంది. చాలా మంది ద్విచక్ర వాహనదారులు నేటికీ హెల్మెట్‌ను ధరించకుండానే ప్రయాణం సాగిస్తున్నారు. విజయనగరం పట్టణంలోని మయూరి కూడలి వద్ద హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదమంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్స్‌బోర్డు ఎదుటే హెల్మెట్ లేకుండా అనేక మంది ప్రయాణించడం కనిపించింది.

\- విజయనగరం



ట్రిబుల్ రైడింగ్, ఫోన్‌లో మాట్లాడుతూ....





హెల్మెట్ ధరించండి... అంటూ ప్రచార హోర్డింగ్ ఉన్నా పట్టించుకోకుండా ప్రయాణిస్తున్న వాహనచోదకులు

రాయితీపై ఆధునిక స్ప్రేయర్లు

నెల్లిమర్ల : రైతులకు రాయితీపై అధునాతన స్ప్రేయర్లు అందజేస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి ఎం.సూరినాయుడు అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రాయితీపై పనిముట్లను అందజేస్తుందన్నారు. మండలానికి కొత్తగా 20 స్ప్రేయర్లు మంజూరు అయ్యాయన్నారు. ఆసక్తి గల రైతులు ఫొటో, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకంతో కార్యాలయానికి రావాలన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో స్ప్రేయర్ల ధర రూ.1950 ఉందని, రైతులకు రాయితీపై రూ.1350 అందిస్తామన్నారు. ఈ నెల 20లోగా రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అలాగు 50శాతం రాయితీపై పురుగు మందులు అందిస్తున్నట్టు తెలిపారు.



లక్ష్మీ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు, దీపాలంకరణలో భక్తులు

రామతీర్థానికి పోటెత్తిన భక్తులు

- ఘనంగా రామదేవుడి ఊంజల్ సేవ
- ప్రత్యేక పూజల్లో మహిళలు

రామతీర్థం (నెల్లిమర్ల) : శ్రావణ మాసం రెండో శుక్రవారం రామతీర్థం రామస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. ముఖ్యంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానంలోని లక్ష్మీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామివారి కల్యాణ మండపంలో సహస్ర దీపాలంకరణ కన్నుల పండువుగా సాగింది. అనంతరం ప్రత్యేక ఊయలలో స్వామి వారిని వేంచేసి ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్, ప్రసాద్, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

నేడు డెంకాడ మండల సర్వసభ్య సమావేశం

డెంకాడ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో నిర్మలాదేవి తెలిపారు. 10గంటలకు జరిగే సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని కోరారు.

విధుల్లో చేరిన 37 మంది ఉపాధ్యాయులు

డెంకాడ : బదిలీల్లో భాగంగా డెంకాడ మండలానికి కొత్తగా 67 మంది ఉపాధ్యాయులు వచ్చారని, వీరందరూ గత రెండు రోజులుగా విధులు నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జి ఎంఈవో చంటిరాజు తెలిపారు. అలాగే ఈ మండలం నుంచి 57 మంది ఉపాధ్యాయులు బదిలీపై ఇతర ఉపాఠశాలలకు వెళ్లారన్నారు.

అదే విధంగా మండలానికి కొత్తగా పది పోస్టులు భర్తీ అయ్యాయన్నారు.



విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న యండమూరి

మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోండి

- 'అవంతి' విద్యార్థులకు అవగాహన కల్పించిన యండమూరి

భోగాపురం : మానసిక, శారీరక ఆరోగ్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. బసవపాలెం సమీప అవంతి రీచర్స్, టెక్నాజికల్ అకాడమీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ గుర్తింపును నిరంతరం సమాజానికి తెలియజేస్తూ తమలోని భయాన్ని పారదోలాలన్నారు. సమస్యను సులువుగా తీసుకొని విద్యాభివృద్ధిలో ముందుకు దూసుకుపోవాలన్నారు. విద్యార్థులు ఒత్తిడి అదిగమించడం, సమస్యలను సులువుగా పరిష్కరించుకోవడం, ఆలోచనల తీరు తదితర విష యాలపై విద్యార్థలకు అవగాహన కలిగిం చారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, సెక్రటరీ ప్రియాంక, ప్రిన్సిపాల్ సీహెచ్ దివాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్‌కు ఫ్యాక్షన్ భావాలు వదిలేలాలేవు

- తెలుగుదేశం పార్టీ నాయకుల ఎద్దేవా...

పూసపాటిరేగ : వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి ఫ్యాక్టనిస్ట్‌లా మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఇంకా ఆ భావాలు పోలేదనిపిస్తోందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు ఆరికి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ప్రవర్తించే తీరును జగన్ నేర్చుకోవాలన్నారు. ముఖ్యమంత్రినే ఇలా అంటే సామాన్యుల మాటేమిటని ఆయన ప్రశ్నించారు. జగన్ మాయ మాటను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. సమావేశంలో సర్పంచ్ పిన్నింటి సన్యాసినాయుడు, వెంపడాం సర్పంచ్ పిన్నింటి శ్రీనివాసరావు, కోనయ్యపాలెం సర్పంచ్ పసుపులేటు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

'వేద పరిశ్రమవి మోసపూరిత విధానాలు'

పూసపాటిరేగ(నడిపల్లి): వేద బయో ఫ్యూయల్ పరిశ్రమ యాజమాన్యమంత మోసపూరితమైన విధానాలు తామెన్నడూ చూడలేదని టీడీపీ నాయకులు, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గణేష్‌పండా అభిప్రాయపడ్డారు. శుక్రవారం నడిపల్లిలో అంకలపల్లి శ్రీనివాసరావు ఇంట్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. పరిశ్రమవారు కార్మికులకు అందించాల్సిన కనీసవేతనాలను, పీఎఫ్, ఈఎస్‌ఐ తదితరమైనవి అందించడం లేదన్నారు. పరిశ్రమవారు కార్మికులను నిలువునా దోచేస్తున్నారన్నారు. పరిశ్రమవారు కోర్టు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేసున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ నడవాలంటే కార్మిక చట్టాలను అమలు చేయాల్సిందేనన్నారు. పరిశ్రమ కాలుష్యం వల్ల గ్రామాలు ఖాళీచేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వీరి వ్యర్థ జలాలు పక్కనే ఉన్న చంపావతి నదిలో కలవటం కారణంగా చుట్టు పక్కల గ్రామాల సురక్షిత మంచినీరు కలుషితంగా మారుతోందన్నారు. స్థానిక నాయకులు అందరూ కలిసి కార్మికుల కనీసహక్కుల కోసం పోరాడి తీరుతామన్నారు. కలెక్టర్‌వారు కలుగజేసుకొని ఈ పరిశ్రమపై ఒక కమిటీ వేసి నిజానిజాలు తేల్చాలని కోరారు. సమావేశంలో స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు, మండల నాయకులు దంగా భూలోక, శ్రీనివాసరావు, పరిశ్రమ కార్మికులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

నెల్లిమర్ల : రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్నారు. ద్విచక్ర వాహన చోదకులను రోడ్డుపై ఆపి వారితో ప్రమాద నియంత్రణ చర్యలపై ప్రమాణం చేయిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా నెల్లిమర్ల మండల పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో ఎస్‌ఐ హెచ్.ఉపేంద్రరావు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా హెల్మెట్ వినియోగం ఆవశ్యకత, మద్యం తాగి డ్రైవ్ చేయడం వల్ల కలిగే అనర్థాలు, అతి వేగం తదితర అంశాలపై సమగ్రంగా ఆ ప్రమాణ పత్రంలో వివరించారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం వల్ల లైసెన్సు లేని వాహన చోదకుల సంఖ్య తగ్గిందన్నారు.

సామాజిక తనిఖీలపై శిక్షణ



తనిఖీలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భోగాపురం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో జరిగిన పనులపై తనిఖీలు నిర్వహించేందుకు స్థానిక వెలుగు కార్యలయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2016-2017లో మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో ఏఏ పనులు గుర్తించారు, ఏఏ పనులు చేశారు, అంచనా వ్యయం ఎంత, ఏ మాత్రం పనులు చేశారు, పనుల్లో నాణ్యత ఎలా ఉంది, చేసిన పని ప్రకారం కొలతలు ఉన్నాయా, మస్తర్లు, పనులు చేయకుండా వేతనాలు పొందడం, పని చేసినా వేతనాలు అందక పోవడం, పనులు చేయకుండానే రికార్డుల్లో పనులు చేసినట్లు నమోదు చేయడం, జరిగిన పనులను ఏవిధంగా పరిశీలించాలి తదతర అంశాలపై వీఎస్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ రెండురోజులు ఉంటుందని ఈనెల 7 నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించి అక్కడ జరిగిన తనిఖీలపై ఆయా గ్రామాల్లోనే గ్రామ సభలు నిర్వహించనున్నట్టు ఎస్‌ఆర్‌పీ రాజేంద్ర తెలిపారు. ఆ తర్వాత మండల కేంద్రంలో సామాజిక తనిఖీపై అందరి సమక్షంలో చర్చించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌పీలు, వీఎస్‌ఏలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

డెంకాడ : మండలంలోని ఈ నెల 6వతేది ఆదివారం కేంద్రమంత్రి పి.అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఎంపీపీ కంది చంద్రశేఖరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10గంటలకు అమకాం, విజయనగరం నుంచి నాతవలస వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిని ఆనుకుని ఉన్న గుణుపూరుపేటకు వెళ్లే రహదారిని ప్రారంభిస్తారని, అదే విధంగా మండల కాంప్లెక్స్ ప్రహరీ, స్త్రీశక్తి భవనం, జాతీయ ఉపాధి హామీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సుజయ్ కృష్ణరంగారావు, జిల్లా చైర్‌పర్సన్ శోభాస్వాతీరాణి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ,, తదితరులు పాల్గొంటారని తెలిపారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రశేఖరరావు

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	నక్షత్రం
శ్రీనివాస :	గౌతమ్‌నంద

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	నక్షత్రం

ఇళ్ల బిల్లుల చెల్లింపునకు గ్రామసభలు

తెర్లాం: గతంలో మంజూరు చేసి సగంలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లింపునకు లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో ఎ.భానుమూర్తి ప్రకటించారు. శుక్రవారం లోచర్ల, ఆమిటి గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బిల్లులు చెల్లింపులు ఆగిపోతే, తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏ కారణంచే బిల్లులు ఆగిపోయాయో? ఎందుకు చెల్లింపులు జరగలేదో అన్న వివరాలు తెలియజేయాలని సూచించారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణాలకు అర్హులు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు.



వృద్ధ మహిళలకు చీరలు అందిస్తున్న బేబినాయన

వృద్ధులపై సేవానిరతి ఉండాలి

రామభద్రపురం: సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల సేవానిరతి కలిగి ఉండాలని టీడీపీ నాయకుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన కోరారు. శుక్రవారం ఎస్.సీతారాంపురంలో మదర్ థెరిస్సా సేవా ట్రస్టును బేబినాయన, నాయకులు కర్రోతు అప్పారావు, సర్పంచ్ శిష్టు రామలక్ష్మి ప్రారంభించారు. వృద్ధులు ట్రస్టులో ఆశ్రమం పొందవచ్చునన్నారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పికొండ శ్రీరాముల నాయుడు, నేతలు శిష్టు సత్యనారాయణ, పువ్వల వెంకటరమణ, బొత్స కిశోర్ పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎంపీపీ, తదితరులు

తెర్లాం: తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేపట్టారు. అనంతరం ఎంపీడీవో ఎ.భానుమూర్తి, ఐసీడీఎస్ పీవో కర్రి విజయకుమారి ఆధ్వర్యంలో తల్లిపాలు విశిష్టతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి పార్వతి, సర్పంచ్ చింతాడ ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్‌లు బాలామణి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలు కొనసాగించాలి

బొబ్బిలి రూరల్: పురపాలక పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలు కొనసాగించాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కె.విజయగౌరి, జేసీ రాజు మాట్లాడుతూ, మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలు సమానంగా, సర్వీసు రూల్స్ అమలు చేయాలని కోరారు. తక్షణమే తెలుగు పుస్తకాలను సరఫరా చేయాలన్నారు. జీవో నెంబర్ 40ను అమలుచేయాలని, పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న మరో 15 సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో జూలై 17న గుంటూరు మున్సిపల్ కమిషనరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ హనుమంతు శంకరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాంనాయుడు, సత్యనారాయణ, రాధాకృష్ణ, రామకృష్ణ, ఉషారాణి, గంగులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

చెక్‌'డ్యామేజ్'!

- నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు
- షట్టర్లు బిగించని వైనం
- కోతకు గురైన మట్టిగట్టు

(రామభద్రపురం)

ప్రభుత్వం సాగునీటి వనరులకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది. దీనిలో భాగంగానే నీరు-చెట్టు పథకంలో భాగంగా చెక్‌డ్యాం నిర్మించి, సాగునీరు వృథాగా కాకుండా తగు చర్యలు చేపడుతుంది. అయితే చెక్‌డ్యాంల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. మండలంలో దుప్పలపూడి గ్రామం వద్ద ఏడొంపుల గెడ్డపై రూ.45 లక్షల నిధులతో చెక్‌డ్యాం నిర్మాణం పూర్తి చేశారు. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌నకు ఇబ్బంది ఉండదని రైతులు సంబర పడ్డారు. అయితే పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి, పైపై మెరుగులు చేసి, షట్టర్‌లు బిగించలేదు. దీంతో ఇటీవల కురిసిన అడపాదడపా వర్షాలకు కోతకు గురైంది. అలాగే చెక్‌డ్యాం నుంచి నీరు కాలువ గుండా వెళ్లకుండా తిరిగి గెడ్డలోకి వస్తుంది. పనులు పూర్తయిన కొద్ది రోజులకే గట్టు కోతకు గురైన విషయాన్ని గమనించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. 70 శాతం బిల్లులు కూడా చెల్లించారు. మిగిలి ఉన్న చెక్‌డ్యాం పరిస్థితి మూన్నాళ్ల ముచ్చటగా తయారైందని బహిరంగ విమర్శలు విన్పిస్తున్నాయి.

కాంట్రాక్టర్ చేపట్టిన పనులు నాసిరకంగా ఉండడమే కాకుండా చెక్‌డ్యాం గోడకు ఆనుకుని ఉన్న మట్టిగట్టు చిన్నదిగా వేశారు. దీంతో వర్షానికి మట్టిగట్టు కొట్టుకుపోయిందని, రివిట్‌మెంట్ పనులు సక్రమంగా చేయలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాలువకు, గెడ్డకు మధ్యలో ఉన్న మట్టిగట్టు కూడా ఎత్తు తగ్గించారని, అధికారులు కనీసం పనులు పర్యవేక్షించకుండా బిల్లులు చేశారని ఆవేదన చెందుతున్నారు.



కోతకు గురైన గోడను చూపుతున్న రైతులు

● లోపాలుంటే సరిచేస్తాం

– నీటిపారుదల శాఖ ఏఈ గణపతి

చెక్‌డ్యాం పనులు పరిశీలించి, లోపాలు ఉంటే సరిచేసి ఆయకట్టు రైతులకు న్యాయం చేస్తాం. ఇంకా 30 శాతం బిల్లులు చెల్లించాల్సి ఉంది. మరమ్మతు పనులు పూర్తి చేసి, సాగునీరు కాలువల గుండా వెళ్లిన తరువాత మిగతా బిల్లులు చెల్లింపులు చేస్తాం.

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు





బొబ్బిలి, తెర్లాంలో పూజలు చేస్తున్న మహిళలు

రామభద్రపురం: మండలంలో శ్రావణమాస రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల వద్ద బారులుదీరారు. ఆరికతోట, రామభద్రపురం, భూసాయవలస, కొట్టక్కి, రొంపల్లి, సీతారాంపురం ఆలయాల్లో మహిళలు విశేష పూజలు చేశారు. లక్ష్మీదేవికి అత్యంత ప్రీతిపాత్రమైన బంగారు కాసు, చీర, రవికలు నివేదించారు.

బొబ్బిలి: శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయంతో పాటు సంతోషిమాత, బంగారమ్మ, దేశతల్లి, దాడితల్లి, సరేపోలమ్మ ఆలయాల్లో మహిళలు పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు దీరడంతో ఆలయాలు కిటకిటలాడాయి.

బొబ్బిలి రూరల్: మెట్టవలస పార్వతీ దేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అర్చకుడు శేఖర్ శాస్త్రి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు మహిళలు చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవికి బంగారం, వస్త్రాలు, పిండి వంటలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తొలుత కుంకుమ పూజలు, ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు.

తెర్లాం: శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించారు. పణుకువలస రోడ్డు సెంటర్‌లో దుర్గా ఆలయంలో మహిళలు బారులుదీరి, ప్రత్యేక పూజలు చేశారు. కొంతమంది మహిళలు ఇళ్ల వద్ద లక్ష్మీదేవి విగ్రహాలు ఏర్పాటు చేసి, పూజలు చేశారు.

రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన

బొబ్బిలి రూరల్: రైతుల సాగుభూములకు ఆన్‌లైన్ తప్పనిసరి అని తహసీల్దార్ కె.సూర్యనారాయణ తెలిపారు. మెట్టవలస, నారాయణప్పవలసలో శుక్రవారం జరిగిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సుల్లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమస్యలు భూ సమస్యలు పరిష్కరించేందుకు దోహదపడతాదన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు.

రామభద్రపురం: రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులకు విశేష స్పందన లభిస్తుందని తహసీల్దార్ రత్నకుమార్ తెలిపారు. వారానికి రెండు రోజుల పాటు రైతుల ముంగిట సమస్యల పరిష్కారానికి సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా శుక్రవారం కొండకెంగువలో జరిగిన సదస్సుకు సుమారు 16 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా 1బీ, ఆడంగల్ మార్పులు, చేర్పులకు పాసుపుస్తకాల మ్యుటేషన్‌లకు అధికంగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శోభ, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెర్లాం: రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమంలో భాగంగా వి.చిన్నయ్యపేట, చుక్కవలస, వెంకటాపురం గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. తహసీల్దార్ కె.సుభాష్‌బాబు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల రైతులు వినతులు అందించారు. రైతు సేవలో రెవెన్యూ గ్రామసభలకు అధికంగా రైతులు హాజరవుతున్నారని తమ సమస్యలు తీర్చుకునేందుకు ఈ సభలు విజయవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ బి.సంతోషికుమారి, సర్వేయర్ పోలిపల్లి, వీఆర్వోలు గాంధీ, రైతులు పాల్గొన్నారు.



చుక్కవలసలో వినతులు అందిస్తున్న రైతులు



రైతుకు బీమా అందిస్తున్న మేనేజర్ ప్రసాద్

రైతులకు పశుబీమా అందజేత

రామభద్రపురం: విశాఖ డెయిరీకి చెందిన పాడిరైతులకు పశు బీమా నగదును శుక్రవారం రామభద్రపురం కార్యాలయంలో మేనేజర్ వరప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.10 వేలు విలువ గల పాడి ఆవుకు కేవలం రూ.100 బీమా చేస్తున్నామని, మిగిలిన రూ.300 డెయిరీ భరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు దేముడు, దుర్గారావు, రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

బొబ్బిలి రూరల్: ఇళ్లు లేని అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఎంపీడీవో ఎ.త్రినాథరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఎ.వెలగవలసలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. గతంలో ఇళ్లు పొందని వారు ప్రస్తుతం రేషన్‌కార్డు, ఆధార్ సొంత గ్రామంలో ఇళ్లు లేకుండా నివాసం ఉంటున్న వారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

గత నెల 3న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 4న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు శనివారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- నక్షత్రం
శ్రీవాసవి	- దర్శకుడు
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- డర్టీ ప్రేమ
శ్రీలక్ష్మి	- గౌతమ్‌నంద

నేడు మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

విజయనగరం రూరల్: మండలంలోని ముడిదాం గ్రామంలోని విశాఖ డెయిరీ ఆవరణలో పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు డెయిరీ జిల్లా మేనేజర్ రెడ్డి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం కార్యాలయ ఆవరణలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తామన్నారు. శస్త్రచికిత్సలు సైతం ఉచితంగానే నిర్వహిస్తామని చెప్పారు. శిబిరాన్ని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, విశాఖడెయిరీ ప్రాంతీయ బోర్డు డైరక్టర్ కోళ్ల కాటమయ్య ప్రారంభిస్తారని అన్నారు. నేత్ర రోగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఏయూలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు

ర్యాగింగ్‌తో భవిష్యత్ నాశనం

● ఏయూ ప్రత్యేకాధికారి యోహాన్‌బాబు

దాసన్నపేట: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఆంధ్రాయూనివర్సిటీ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.యోహాన్‌బాబు అన్నారు. శుక్రవారం ఏయూప్రాంగణంలో యాంటీ ర్యాంగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్ కమిటీతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయను మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక దుష్ట సంప్రదాయమన్నారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలే తప్ప ర్యాగింగ్ చేయకూడదని హితవు పలికారు. యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్ డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ యువత సమన్వయంతో వ్యవహరించాలని, చెడు దారిన వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. సోదరభావంతో మెలగాలని కోరారు. జూనియర్లకు సందేహాలు ఉంటే తీర్చాలే తప్ప ర్యాగింగ్ పేరిట వికృతచేష్టలకు పాల్పడవద్దని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే కమిటీ దృష్టికి తేవాలన్నారు. ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ర్యాగింగ్ సెల్ కోకన్వీనర్ హనుమంతరావు, డాక్టర్ సాల్మన్ రాజు, డాక్టర్ శీరా హేమలత, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ బి.లక్ష్మయ్య, శ్రీవిద్య, రామునాయుడు, బాబ్జీ, రమణ, శశికళ, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉర్దూ పాఠశాలపై నిర్లక్ష్యం తగదు'

దాసన్నపేట: పట్టణంలోని ఉర్దూ పాఠశాలలపై విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తున్నారని ఉర్దూ పండిత సంఘ పట్టణ ప్రతినిధి ఎం.డి.అస్లాంఖాన్ శుక్రవారం అన్నారు. సుమారు వంద సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉర్దూ భాషను బోధిస్తున్నారన్నారు. పట్టణంలో నాలుగు ఉర్దూ పాఠశాలలు ఉన్నా రెగ్యులర్ ఉపాధ్యాయులు ఒక్కరే ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయుల కొరత వల్ల మైనార్టీ విద్యార్థులు ఉర్దూను చదువుకోలేకపోతున్నారని వాపోయారు. పాఠశాలల్లో సైతం సరైన వసతులు లేవని తెలిపారు. ఈవిషయమై సంబంధిత విద్యాశాఖాధికారికి లిఖితపూర్వకంగా వినతులు అందించినా నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగా వందలాది మంది మైనార్టీ విద్యార్థులు ఉర్దూ భాషను నేర్చుకోలేకపోతున్నారని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నాలుగు పాఠశాలల్లో ఉర్దూ బోధించే ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అస్లాంఖాన్ కోరారు.

అక్రమ కబేళాలు మూసివేయించండి

దాసన్నపేట: పట్టణంలో అక్రమంగా వెలసిన కబేళాలను మూసివేయించాలని గో సంరక్షణ సంఘ ప్రతినిధులు తెరుపల్లి శ్రీనివాసరావు, మద్దిల సోంబాబులు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కనకమహాలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో గోవధ చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘ ప్రతినిధులు ఎం.పృధ్వీ, పాత్రుడు, సూర్యారామ్, తదితరులు ఉన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న గోసంరక్షణ ప్రతినిధులు

సమీక్షలతోనే సరి!

● మందకొడిగా అభివృద్ధి పనులు ● మూలుగుతున్న కోట్లాది నిధులు
● పర్యవేక్షించని మున్సిపల్ యంత్రాంగం


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

విజయనగరం టౌన్: విజయనగరం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మందకొడిగా సాగుతున్నాయి. మూడేళ్ల కాలంలో కోట్లాది రూపాయలతో పలు పనులకు మున్సిపల్ కౌన్సిల్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆర్థిక సంఘం, మున్సిపల్ సాధారణ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, అమృత్ నిధులు, నాన్‌ప్లాన్‌గ్రాంట్స్, బీఆర్‌జీఎఫ్, ప్లాన్ గ్రాంట్స్, కన్సల్టెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్, బీపీఎస్ నిధులు, ఏపీఎండీపీ, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్‌తో పాటు ప్రభుత్వం ప్రత్యేకంగా విడుదల చేసిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిర్ణయించారు. ఈపనులపై ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ పలుమార్లు అధికారులతో సమీక్షించినా పనులు మాత్రం ముందుకుసాగడం లేదు.


గోతులుగా మారిన రహదారి

సమావేశాలకే పరిమితం

విజయనగరం పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతానికి మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ నెలలో రెండు మూడుసార్లు, ఎమ్మెల్యే మీసాల గీత నెలకోసారి ఇంజనీరింగు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ పనుల్లో కదలిక మాత్రం కనిపించడం లేదు. ఇంజనీరింగు విభాగానికి సంబంధించి సిబ్బంది కొరత కూడా ఈ పనులపై పడింది. ఈ పనులను పర్యవేక్షించే ఇంజనీరింగు విభాగానికి కొత్తగా ఇతర ప్రాంతాల నుంచి నలుగురు ఏఈలు రానున్నారు. ఇకనైనా అభివృద్ధి పనులు వేగవంతమయ్యేలా పాలకవర్గం చూడాల్సివుంది.

రూ.115 కోట్లతో 556 పనులు

మున్సిపల్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టి మూడేళ్లయింది. మూడేళ్ల కాలంలో 556 పనులు చేపట్టేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రూ.115.59 కోట్ల వ్యయంతో ఈపనులు చేసేందుకు నిర్ణయించారు. నేటివరకు రూ.50.17కోట్లతో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మిగిలినవి నత్తనడకన సాగుతున్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద నిధులకు సంబంధించి పనులు ప్రతిపాదించినా, ఆయా పనులు సకాలంలో జరగడం లేదు. 13వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన పనులు కూడా ముందుకు సాగడం లేదు. నాన్‌ప్లాన్, ప్లాన్ గ్రాంటు, జనరల్ ఫండ్‌తో చేపట్టే పనులు వివిధ దశల్లో ఉన్నాయి. నిర్దేశించిన సమయంలోగా ఆయా పనులు పూర్తిచేయకపోతే, రేట్లు పెరిగి, తరువాత ఆయా పనులకయ్యే మొత్తం పెరిగితే, మున్సిపాలిటీపైనే భారం పడనుంది. 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ప్రతిపాదించిన పనులు మాత్రం జోరందుకున్నాయి. ఈ నిధులతో రహదారులు, కాలువల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, మున్సిపల్ స్థలాలకు ప్రహరీల నిర్మాణం తదితర పనులు చేపట్టాల్సివుంది. మున్సిపాలిటీ ప్రతిపాదించిన పనుల్లో రోడ్ల విస్తరణ పనులపైనే అధికారులు దృష్టిసారిస్తున్నారు. మిగిలినవి పట్టించుకున్న దాఖలాలు లేవు.


పనులు పూర్తికాని గాంధీపార్కు

తెలుగు సాహితీ కీర్తిశిఖరం జంధ్యాల

● అవధాని డాక్టర్ కట్టమూరి

దాసన్నపేట: తెలుగుసాహితీ కీర్తిశిఖరం జంధ్యాల పాపయ్య శాస్త్రీ అని ప్రముఖ అవధాని, సాహితీవేత్త డాక్టర్ కట్టమూరి చంద్రశేఖర శర్మ అన్నారు. జంధ్యాల పాపయ్య శాస్త్రీ జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భాష్యం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత జంధ్యాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ కరుణశ్రీ కలం పేరుతో ఉదయశ్రీ, విజయశ్రీ, పుష్పవిలాపం, కుంతీ కుమారి తదితర అపురూపమైన రచనలను జంధ్యాల అందించారన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యా లయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని తెలిపారు. అనంతరం వందకు పైగా అవధానాలు చేసి జిల్లా శ్యాతిని ఇనుమడింపజేసిన డాక్టర్ కట్టమూరిని తెలుగుభాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు సముద్రాల గురుప్రసాద్, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.ఎల్. నాగేశ్వరరావు, గోటేటి హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.


చంద్రశేఖర శర్మను సన్మానిస్తున్న సమితి ప్రతినిధులు

జలం.. గరళం!

● మురుగు కాలువలో పైపులైన్
● కలుషితమవుతున్న నీరు

విజయనగరం మున్సిపాలిటీలో తాగునీటి పైపులైన్లు మురుగు కాలువల నుంచి వెళుతున్నాయి. ఇవి తుప్పుపట్టిపోవడంతో పైపునకు లీకులు పడ్డాయి. దీంతో మురుగు నీరు పైపులోకి వెళ్లడంతో కొళాయి నీరు కలుషితమవుతోంది. దీంతో విజయనగరం వాసులు రోగాల బారిన పడుతున్నారు. 13వ వార్డులోని బీసీ బాలుర వసతి గృహం వద్ద ఉన్న పైపులైనుకు లీకులు పడడంతో నీరు వృధాగా పోతోంది. మున్సిపల్ యంత్రాంగం స్పందించి లీకులు అరికట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

– విజయనగరం


బీసీ కాలనీ వద్ద కాలువకు పడిన లీకు

అధికారుల ఫోన్ నంబర్లు

విజయనగరం మండలం

ఎంపీడీఓ	94910 35882
తహసీల్దారు	94910 21109
వ్యవసాయాధికారి	88866 12606
హౌసింగ్ ఏఈ	77997 22674
ఇరిగేషన్ ఏఈ	97013 67553
మండల ఇంజనీరు	94403 45067
విద్యుత్ శాఖ ఏఈ	94408 14200
ఎంఈవో	97042 17074
వెలుగు ఏపీఎం	80082 01394
ఉపాధి ఏపీవో	77020 76306
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	97013 64266
రాకోడు పీహెచ్‌సీ	08922- 246676

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	వశం
శ్రీకృష్ణ	నక్షత్రం
న్యూపూర్ణ	జబ్ హేరీ మీట్ సెజల్
రంజని	ఫిదా
శివరంజని	దర్శకుడు
హిమగిరి	గౌతమ్‌నంద
సప్తగిరి	వైశాఖం
లీలామహల్	మాయామాల్
ఎన్‌సీఎస్	నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతకమణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద

పాలిథిన్ కవర్లు స్వాధీనం

సాలూరు: స్థానిక పెదమార్కెట్, చినబజారు ప్రాంతాల్లో ఏడు దుకాణాలనుంచి పాలిథిన్ కవర్లను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం దాడులు చేసి రెండు కిరణా షాపులు, ఐదు కూరగాయల దుకాణాల యజమానుల నుంచి కవర్లు స్వాధీనం చేసుకుని ఒక్కో వ్యాపారికి వెయ్యి రూపాయల చొప్పున ఫైన్ విధించారు.

ఆంధ్రజ్యోతి 5 సాలూరు
శనివారం 5 ఆగస్టు 2017
। సాలూరు । పాచిపెంట । మక్కువ । మెంటాడ

శాకంబరిగా వాసవీ మాత

● వరలక్ష్మి వ్రతాలు
● ఘనంగా శ్రావణ మాస పూజలు

సాలూరు: పట్టణంలోని పలు ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వందల సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. వరలక్ష్మి దేవికి భక్తి శ్రద్ధలతో పూజించారు. శివాలయం, దుర్గాదేవి, సంతోషిమాత, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో శుక్రవారం పూజలను ఘనంగా నిర్వహించారు.

సాలూరు రూరల్: వరలక్ష్మి వ్రత పూజలను మండలంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మామిడిపల్లి, శివరాంపురంల్లోని ఆలయాలను భక్తులు సందర్శించారు. అష్టలక్ష్మి ఆలయాల్లో వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.

వైభవంగా అష్టలక్ష్మి పూజలు




సాలూరులో వ్రతాలు.. శ్యామల గౌరీపురంలో అష్టలక్ష్మి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

పాచిపెంట: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని శ్యామలగౌరీపురంలోని అష్టలక్ష్మి గుడి వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. వేకువజాము నుంచి మహిళలు బారులు తీరారు. పరిసర గ్రామాలతోపాటు సాలూరు ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి పూజలు జరిపారు. పి.కోనవలసలో గల దుర్గాదేవి గుడిలోని పూజలు చేశారు.

బీసీ రిజర్వేషన్‌కు అన్యాయం



మాట్లాడుతున్న సంఘం నేత రమణబాబు

సాలూరు:బీసీ రిజర్వేషన్‌లో ఇతరులకు స్థానం కల్పించి తమకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని బీసీ రిజర్వేషన్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముల్లికి రమణబాబు అన్నారు. శుక్రవారం పట్టణానికి వచ్చిన ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ప్రస్తుతం కొనసాగుతున్న బీసీ రిజర్వేషన్లలో ఇతరులకు స్థానం కల్పించడంతో నిరుపేద వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. అగ్ర కులాలకు బీసీల్లో చేర్చడంతో ప్రస్తుతం ఉన్న కులాలకు తీవ్ర అన్యాయమవుతారన్నారు. కొత్తగా ఎవరికి బీసీల్లో చేర్చినా వారికి కొత్తగా కేటాయింపులు జరపాలన్నారు. అంతేకాని ప్రస్తుతమున్న రిజర్వేషన్‌లో వారికి అవకాశం ఇవ్వడం వల్ల అగ్రజాతులకే ప్రాధాన్యత వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్‌లో జరుగుతున్న నష్టాలను చర్చించేందుకు ఈనెల 8న పట్టణంలో నియోజకవర్గ బీసీ రిజర్వేషన్ సంఘ సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సంఘ నాయకులు కె. లక్ష్మణరావు, జి.శివప్రసాద్, బి. హరిబాబు, అచ్చిబాబు, కె. శ్రీను ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన పూజలు చేస్తున్న చైర్‌పర్సన్ విజయకుమారి

సాలూరు: పట్టణంలోని రెండోవార్డు మెంటాడవీధిలో రూ.5లక్షలతో సీసీ కాలువ, రోడ్డు పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే పట్టణాభివృద్ధి జరుగుతోందన్నారు. పాలక వర్గం ఏర్పాటయ్యాక కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిపించామన్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడాలని కమిషనర్ ఎంఎం నాయుడుకు సూచించారు. కౌన్సిలర్ పప్పల సత్యవతి, ఏఈ జాన్సన్, టీడీపీ నేతలు జి. మాధవరావు, నిమ్మాది చిట్టి, చిన్నదొర పాల్గొన్నారు.

వెంగళరాయసాగర్ పనుల్లో అక్రమాలు

● దర్యాప్తు చేయాలంటూ ప్రజా సంఘాల ధర్నా



వీఆర్ఎస్ అధికారులకు వినతిపత్రమిస్తున్న నేతలు

మక్కువ (సాలూరు రూరల్): వెంగళరాయసాగర్ ఆనకట్ట పరిధిలో చేపట్టిన రూ. 12 కోట్ల పనులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ తవిటినాయుడు, ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి గంగునాయుడు, సీపీఎం డివిజన్ కార్యదర్శి గొర్లె శ్రీనివాసరావు, గిరిజన సంఘం నేత ఓటిక సుందరరావు, సీఐటీయూ నేత కె. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మక్కువ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెంగళరాయసాగర్ ఆనకట్ట ద్వారా 24,700 ఎకరాలకు సాగునీరందాల్సి ఉండగా, ప్రస్తుతం 16 వేల ఎకరాలకే పరిమితమైందన్నారు. ఎల్బీసీ, ఆర్బీసీ కాలువల పరిధిలో 20 గ్రామాలకు ఆరు వేల ఎకరాలకు సాగు నీరందడం లేదన్నారు. కుడి ప్రధాన కాలువ పరిధిలో పది గ్రామాలకు మూడు వేల ఎకరాలకు సక్రమంగా సాగునీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. మూడేళ్ల నుంచి హుదూద్, నీరు- చెట్టు తదితర పేర్లతో దాదాపు రూ. 12 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. వాటితో అవసరం లేని పనులు చేశారని ఆరోపించారు. ఈ పనుల నిర్వహణలో అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వీటిపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

కాలువల చివరి వరకు పూడిక తీయించాలన్నారు. వినతిపత్రాలను తహసీల్దార్ రామారావుకు, వీఆర్ఎస్ ఇంజినీరింగ్ అధికారులు బాల సూర్యం, దారాప్పడు, గణపతిలకు అందజేశారు.

రెవెన్యూ సదస్సుకు తొమ్మిది వినతులు

సాలూరు రూరల్: కందులపథంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తొమ్మిది వినతులు వచ్చాయి. వీటిలో అడంగళ్లు దిద్దుబాటుకు, మ్యుటేషన్ సమస్యలపై ఒక్కోటి, డిజిటల్ సంతకం కోసం మూడు, ఆధార్ సీడింగ్ కు నాలుగు వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ పేడాడ జనార్దనరావు మాట్లాడుతూ ఈ సదస్సులను రైతులు విని యో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గణేష్‌రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.



కందులపథంలో వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ జనార్దనరావు

మక్కువ మండలంలో..

మక్కువ మండలం ఎ. వెంకమ్మపేటలో తహసీల్దార్ రామారావు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వినతులను స్వీకరించారు.

విత్తనోత్పత్తితో రైతుకు ఆదా



మాట్లాడుతున్న ఏడీ ప్రకాష్

పాచిపెంట: రైతులు స్వయంగా విత్తనాలు తయారు చేసుకోవడం తో డబ్బు ఆదా చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ ఏడీ ప్రకాష్ తెలిపారు. శుక్రవారం పాంచాలిలో విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలు తయారు చేసుకుని నిల్వ ఉంచుకున్నట్లైతే ప్రభుత్వం సరఫరా చేసే వరకు వేచి చూడాల్సిన అవసరం లేదన్నారు. ఖరీఫ్‌కు అనుకూలమైన సమయంలో విత్తనాలు నాటే వీలుంటుందన్నారు. విత్తనాల తయారీ, నిల్వ ఏవో గోవిందరావు రైతులకు వివరించారు. సర్పంచ్ నారాయణరావు, ఎంపీటీసీ విజయకుమార్ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికనతో బీసీలకు న్యాయం

చీపురుపల్లి: జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని లోక్‌సత్తా నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి లక్ష్మునాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే ఆంధ్రాలో కులాల కుంపటి రాజుకుందని, కొంతమంది రాజకీయ లబ్ధి కోసం కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన చెందారు. బీసీ రిజర్వేషన్‌లో చాలా కులాలు చేర్చారని, దీని వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు జి.సత్యనారాయణ, ఆర్.దాలినాయుడు, ఆర్.అప్పలనాయుడు, ఎ.వెంకటరమణ పాల్గొన్నారు.


చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

సింగవరంలో ఎంఆర్ వ్యాక్సిన్

మెరకముడిదాం: సింగవరం గ్రామంలో గర్భాం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నారులకు శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. అనంతరం గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులు నుంచి రక్తనమునాలు సేకరించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోట్ల విశ్వేశ్వరరావు, వైద్యసిబ్బంది నాగభూషణ్, తవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి

చీపురుపల్లి: 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం విరమించుకోవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విధానం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, పేద పిల్లలు, ప్రభుత్వ పాఠశాలలే నష్టపోతాయని తెలిపారు. 2010లో విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని, అందులో 8వ తరగతి వరకు ఫెయిల్ చేయరాదనే నిబంధన ఉందని చెప్పారు. డిటెన్షన్ కోసం విద్యా హక్కు చట్టానే మార్పు చేయాలని అనుకోవడం పేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యని దెబ్బతీయడమే అని అన్నారు. ఈ విధానంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు.

కొవ్వొత్తుల ర్యాలీ

చీపురుపల్లి: కాపు రిజర్వేషన్ పోరాటం కోసం ముద్రగడ పద్మనాభం చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా తెలగ సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం చీపురుపల్లి పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ లావేరు రోడ్డు నుంచి పాతబస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, మల్లెంపూడి శ్రీనునివాసరావు, అప్పికొండ ఆదిబాబు, ఎం.శ్రీనువాసరావు, ఎం.సురేష్, గేలం సురేష్, సీహెచ్ శేఖర్ పాల్గొన్నారు.

అద్దె తిప్పలు తప్పవా?

చీపురుపల్లి: పట్టణంలో ఉన్న ప్రభుత్వ కళాశాలల బాలికల వసతిగృహానికి అద్దె కష్టాలు తప్పడం లేదు. కొన్నేళ్లగా అద్దె భవనంలో నిర్వహిస్తున్న వసతి గృహం ఇంతవరకు సొంత భవనానికి నోచుకోలేదు. ప్రతి నెల రూ.10 వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు. అద్దె భవనం కావడంతో సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉంటున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. గదులు కూడా సరిపోవడం లేదని తలలు పట్టుకుంటున్నారు. పట్టణంలోని సుమారు ఆరు జూనియర్ కళాశాలలు, ఆరు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి విద్యనభ్యసిస్తున్నారు. అయితే వసతిగృహం చాలకపోవడంతో కొంతమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వసతిగృహానికి సొంత భవనం మంజూరు చేయాలని సర్వత్రా కోరుతున్నారు.


అద్దె భవనంలో నిర్వహిస్తున్న వసతిగృహం

'కల'శాల!

● ప్రారంభంకాని మోడల్ కళాశాల పనులు ● శిథిలావస్థలో పాత భవనం ● పట్టించుకోని పాలకులు

(చీపురుపల్లి)

చీపురుపల్లి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు కానరావడం లేదు. గతంలో కళాశాలకు సొంత భవనం నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం రూ.12 కోట్లు రూసా నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు మంజూరు చేసి, సుమారు రెండేళ్లు అవుతున్నా.. ఇంతవరకు కళాశాల సొంత భవనానికి నోచుకోలేదు. దీనికి ప్రధాన కారణం స్థల సమస్యే. మోడల్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు 10 ఎకరాల స్థలం అవసరం. ఈ స్థలం దొరక్కపోవడంతో ఇన్నాళ్లు వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం పట్టణ శివారున అగ్నిమాపక కేంద్రం పక్కన స్థలాన్ని సేకరించి, డిగ్రీ కళాశాల నిర్మించాలని అప్పట్లో మంత్రిగా ఉన్న ఎమ్మెల్యే మృణాళిని ప్రతిపాదించారు. దీనికి ఉన్నతాధికారుల నుంచి ఆమోదం కూడా లభించింది. ఇది కూడా జరిగి ఏడాది కావస్తుంది. గత నెలాఖరుకు పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మృణాళిని చెప్పారు. కానీ, ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు భవనాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహిస్తున్నారు. తాత్కాలిక భవనం కావడంతో కళాశాలల్లో వసతులు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పైగా ఈ భవనం కూలే స్థితిలో ఉంది. భవనం పైకప్పు పెచ్చులు రోజురోజుకు భయంకర వాతావరణాన్ని తలపిస్తుంది. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్, లైబ్రెరీ, ప్రాక్టికల్ సెంటర్ వంటి సౌకర్యాలు ఉండాలంటే, సొంత భవనం ఉండి తీరాల్సిందేనని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి, సొంత భవనం నిర్మాణ పనులు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.



తాత్కాలికంగా వినియోగిస్తున్న డిగ్రీ కళాశాల భవనం

ఘనంగా వరలక్ష్మీ పూజలు



చీపురుపల్లి, కర్లాంలో పూజలు చేస్తున్న మహిళలు

చీపురుపల్లి రూరల్: కర్లాంలో శుక్రవారం వరలక్ష్మీ పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. శ్రావణ మాసం రెండో శుక్రవారం కావడంతో మహిళలు రమణ మహర్షి ఆశ్రమం వద్ద ఆలయాల్లో పెద్ద ఎత్తున పూజలు చేపట్టారు.

చీపురుపల్లి: శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని కనకమహాలక్ష్మి ఆలయం భక్తలతో కిటకిటలాడింది. తెల్లవారిజాము నుంచే భక్తులు బారులుదీరి, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. అభిషేకాలు, హోమాలు చేపట్టారు.

రూ.748కే దీపం కనెక్షన్

చీపురుపల్లి రూరల్: కొత్తగా దీపం కనెక్షన్ కేవలం రూ.748.50కే ఇస్తున్నట్టు తహసీల్దార్ పాత్రో తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రూ.748.50 చెల్లించిన వారు కనెక్షన్, పైపు, గ్యాస్ నింపిన సిలిండర్ పొందవచ్చునని అన్నారు. తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

మండల సూపరింటెండెంట్‌గా శ్రీనువాస్

చీపురుపల్లి రూరల్: చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్‌గా కె.శ్రీనువాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. భోగాపురం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో పనిచేసిన శ్రీనివాస్ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. కాగా, ఇక్కడ పనిచేసిన మూర్తి జిల్లా నీటి యాజమాన్య సంస్థకు బదిలీపై వెళ్లారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

గుర్ల: గుర్ల పోలీస్ స్టేషన్ ముందు పాలకొండ - విజయనగరం రోడ్డు మీద శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్‌ఐ నగేస్, మూర్తి, పైడితల్లి కలిసి వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి డ్రైవ్ చేయడం, అతివేగంగా వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.


వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

సమస్యల పరిష్కారానికే సదస్సులు

చీపురుపల్లి రూరల్: భూములకు సంబంధించిన సమస్యలు రైతులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ ఆర్ఆర్ఎల్ పాత్రో తెలిపారు. శుక్రవారం చిననడిపల్లిలో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులో ఆయన మాట్లాడారు. గతంలో కంటే సదస్సుల సంఖ్యను పెంచామని, సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అనంతరం రైతుల నుంచి 19 దరఖాస్తులు రాగా, వీటిలో అడంగల్‌లో పొరపాట్ల సవరణ కోసం 7, మ్యుటేషన్ కోసం 12 ఉన్నాయి. అలాగే ఉప తహసీల్దార్ మూర్తి విశ్వనాథపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.


చిననడిపల్లిలో వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్

వృద్ధులను అవమానిస్తే సహించేది లేదు

గుర్ల: జన్మనిచ్చిన తల్లిదండ్రులను చూడవలసిన బాధ్యత వారి పిల్లలపై ఉందని, వారిని అవమానం పరిస్తే సహించేది లేదని వృద్ధ కో-ఆర్డినేటర్, హెచ్‌సీ కృష్ణమూర్తి హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వృద్ధ తల్లిదండ్రులను బాధపెడితే, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


సదస్సులో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ఒకరికి గాయాలు

గుర్ల: అచ్యుతాపురం సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుబర్తి గ్రామానికి చెందిన అంబళ్ల ముసలినాయుడుకి తీవ్ర గాయాలయ్యాయి. పొలంలో పనులు చూసుకుని అచ్యుతాపురం నుంచి ఇంటికి బైక్‌పై వస్తుండగా, ఈ ప్రమాదం సంభవించింది. సాయిబాబా మందిరం దాటిన తర్వాత తోటపల్లి కాలువ వంతెనపై బైక్ అదుపుతప్పి కాలువల్లోకి జారిపడ్డారు. దీంతో ముసలినాయుడుకి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- గౌతమ్‌నంద
అమోగ్	- గ్రీన్‌కార్డ్
వంశీ	- నక్షత్రం
విష్ణు	- ఫిదా

నేడు చెక్కుల పంపిణీ

లక్కవరపుకోట:నియోజకవర్గంలోని 59 మంది లబ్ధిదారులకు శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శనివారం చెక్కులు పంపిణీ చేయనున్నారు. ఈకార్యక్రమం లక్కవరపుకోటలోని ఆమె నివాస గృహంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు

లక్కవరపుకోట: లక్కవరపుకోట సమీ ఎంలో మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు తప్పవని హెచ్చరించారు. వాహనం సీజ్ చేస్తామని ఎస్‌ఐ చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జామి: కుమరాం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని శనివారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ నిర్వహణ పనులు జరుగుతున్న సంద ర్భంగా విద్యుత్‌కు అంతరాయం కలుగ తుందని విద్యుత్ సిబ్బంది తెలిపారు. కుమరాం, బలరాంపురం, ఎం.కొత్తవలస, అన్నమరాజుపేట, కోరుకొండ, సైనిక పాఠ శాల ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామని,

కనకదుర్గమ్మకు పూజలు

జామి:జామిలోని కనకదుర్గమ్మ ఆల యంలో అమ్మవారికి పళ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ వ్యవస్థాపకుడు రాము, అర్చకులు జయంత్ భగవాన్ ఏర్పాట్లు చేశారు. వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు.

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
మెహాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	42-00
టమోటా(హైబ్రిడ్)	40-00
వంకాయలు	27-00
బీరకాయలు	18-00
బెండకాయలు	17-00
కాకర కాయలు	23-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	28-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	11-00
బంగాళదుంపలు	13-00
అల్లం	55-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,020-00
22 క్యారెట్లు	27,100-00
వెండి కిలో	39,900-00

ఖైనీగుట్కా విక్రయదారుల అరెస్టు

విజయనగరం క్రైం: పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుచ్చెన్నకోనేరు, గాజులరేగ ప్రాంతాల్లో ఖైనీ, గుట్కా విక్రయదారులను అరెస్టు చేసినట్లు టూటౌన్ ఎస్‌ఐ ఐ.దుర్గాప్రసాద్ శుక్రవారం తెలిపారు. బుచ్చెన్నకోనేరు, గాజులరేగకు చెందిన వారణాసి పరమేశు, బోగిశంకరల వద్ద నుంచి 1600 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు

● ప్రత్యేక అలంకరణలో అమ్మవారు ● కిటకిటలాడిన ఆలయాలు ● ఘనంగా సామూహిక వరలక్ష్మీ వత్రాలు



జామిలో అమ్మవారికి పండ్లతో అలంకరించిన దృశ్యం

విజయనగరం టౌన్:శ్రావణమాసం రెండో శుక్రవారం కావడంతో మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం చేశారు. మహిళలు వాయి నాలు చెల్లించారు. భక్తులు వేకువజామున ఆల యాలకు వెళ్లి పూజలు చేశారు. పైడితల్లమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారి ఆలయానికి చేరు కుని పూజలు నిర్వహించారు. కన్యకాపరమేశ్వరీ ఆలయం విద్యుద్దీపాల మధ్య ధగధగలాడింది. అమ్మవారిని నోట్లతో అలంకరించారు. రింగు రోడ్డులోని జ్ఞాన సరస్వతి ఆలయం, మయూరి కూడలిలోని సంతోషిమాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమ పూజలు చేశా రు. మధ్యాహ్నం నుంచి వివిధవస్తువులు, దుస్తులు, బంగారం, వెండి విక్రయించే షాపు లు రద్దీగా మారాయి. శ్రావణ శుక్రవారం మంచిరోజు కావడంతో చాలామంది వస్తువు లను కొనుగోలు చేశారు.

పైడిమాంబకు ప్రత్యేకాలంకరణ

విజయనగరం (ఆంధ్రజ్యోతి):శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని వనంగుడిలో పైడితల్లి అమ్మవారిని ఆపిల్, బత్తాయి పండ్లతో, చదురుగుడిలో గాజులతో అమ్మవా రిని అలంకరించారు. వనంగుడిలో చండీయా గాన్ని నిర్వహించారు. ఈ రెండు ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి సేవలో పునీతులైన భజనా కళాకా రులకు శ్రావణ శుక్రవారం రోజున సర్టిఫికెట్ లను ప్రదానం చేశారు. కలెక్టర్ వివేక్‌యా దవ్ దంపతులు పైడిమాంబ ఆలయంలో పూజలు చేశారు. అమ్మవారికి పసుపు, కుంకు మలు సమర్పించారు.

శ్రీక్షేత్రంలో గజలక్ష్మికి పూజలు

దాసన్నపేట: భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతా న్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చ కు లు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, భద్రం జగన్నాధాచార్యులు ఆధ్వర్యంలో గజ లక్ష్మికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయ ణంలో శ్రావణ శుక్రవారం పర్వ దినాన్ని పురస్కరించుకుని వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ప్రధాన అర్చకులు నాగవర్ధన్‌కుమార్ ఆధ్వ ర్యంలో లక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చ నలు చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నారా యణం శ్రీనివాస్, నీరజావల్లి దంప తులు, భక్తులు పాల్గొన్నారు. శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించు కుని శ్రీమన్నార్ రాజగోపాలస్వామి ఆలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అవనాపు శివప్రసాద్, కార్యదర్శి కంది మురళీనాయుడు, ప్రతినిధులు ముచ్చు రామలింగస్వామి, డాక్టర్ సతీష్ మాటూరి, తదితరులు భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేశారు.

సామూహిక కుంకుమార్చన

విజయనగరం రూరల్: కేఎల్‌పురం రెవెన్యూకాలనీలో ఉన్న లక్ష్మీ గణపతి ఆల యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వ హించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పణి హారం రామానుజాచార్యులు ఆధ్వర్యంలో నిర్వ హించిన పూజల్లో రెవెన్యూ కాలనీ, కేఎల్ పురం, బీసీ కాలనీ, యాతపేట, రాజుల కాల నీ, రామయ్యమ్మ కాలనీలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



శ్రీక్షేత్రం, రామనారాయణంలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పైడితల్లి ఆలయంలో భక్తులు, మన్నార్ రాజగోపాలస్వామి ఆలయంలో సామూహిక వ్రతాల్లో భక్తులు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విజయనగరం క్రైం:పట్టణంలో వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్‌ఐ మహేశ్వరరాజు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో వాహన, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వాహన చోదకులపై ఈ చలానా కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. మద్యం తాగి వాహనం నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైల్‌కి పంపిస్తామని తెలిపారు. తోపుడుబళ్ల వ్యాపారులు,చిరువ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా వ్యాపారం చేసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు ఏఆర్‌తో కూడిన బ్యాడ్జి నెంబరు లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు.

దళితుల అభ్యున్నతికి 'పాకా' కృషి అభినందనీయం

దాసన్నపేట:దళితుల అభ్యున్నతికి కృషి చేసి అశువులు బాసిన పాకా రాజారావు విగ్రహాన్ని రింగురోడ్డు వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేస్తామని విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ లోగిశ రామకృష్ణ చెప్పారు. శుక్రవారం కొత్తపేటలోని పాకా రాజారావు సతీమణి పాకాప్రమీళారాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో దళితుల సమస్యల పరిష్కారం కోసం రాజారావు ఎంతో ఎంతో కృషి చేశారని అన్నారు. అనంతరం విగ్రహ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా లోగిశ రామకృష్ణ, సభ్యులుగా గీతారెడ్డి, హరి, చాంద్, నీలావతిదేవి, సత్యవతి, శంకరరావు, షకీల్, పి.సంతోష్‌లన ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న లోగిశ రామకృష్ణ

పుణ్యగిరి కొండ రహదారిపై కూలిన చెట్టు

శృంగవరపుకోట: శృంగవరపుకోట పుణ్యగిరి కొండ రహదారికి అడ్డంగా గురువారం రాత్రి పదిగంటలకు చెట్టుకూలింది. ఈ చెట్టుకు 100 సంవత్సరాలు వయస్సు వుంటుందని పుణ్యగిరి దేవస్థానం ఈవో వి.అప్పారావు తెలిపారు. ఈచెట్టును ఉదయం 11గంటల వరకు తొలగించకపోవడంతో దేవాలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఈచెట్టు వున్న ప్రదేశం అటవీశాఖది కావడంతో దేవాదాయశాఖ అధికారులు సమాచారం అందించారు.

కస్తూర్బా పాఠశాలను సందర్శించిన తహసీల్దార్

కొత్తవలస:మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో నున్న కస్తూరిబా బాలికల పాఠశాలను తహసీల్దార్ కె.శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో వసతులు గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. బెంచీలు కావాలని, సోలార్ వాటర్ హీటర్‌తోపాటు, మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటిని అందించాలని విద్యార్థులు తహసీల్దార్‌ను కోరారు. బెంచీల సమస్యను స్థానిక శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే సోలార్ హీటర్‌కు సంబంధించి విశాఖపట్టణం ఎంపీ ద్వారా నిధులు కేటాయింపు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. దాతలు సాయంతో మంచినీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

రూ.1500కే ట్రాక్టర్ ఇసుక

● మున్సిపల్ పనులకు వినియోగించండి ● చైర్మన్ రామకృష్ణ

విజయనగరం టౌన్: రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణా రంగారావు, కలెక్టరు వివేక్ యాదవ్‌ల ఆదేశాల మేరకు విజయనగరం మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులు చేసే కాంట్రా క్టర్లకు రూ.1,500లకే ట్రాక్టరు ఇసుక అందించనున్నామని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ చె ప్పారు. శుక్రవారం తన చాంబర్లో మున్సిపల్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇసుక కొరత కారణంగా పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులు వారం రోజులుగా ఎక్కడిక్కడ నిలిచిపోయాయని, సమస్యను రాష్ట్ర మంత్రి, జిల్లా కలె క్టరు వివేక్‌యాదవ్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. నెల్లిమర్ల నుంచి ఇసుక తెప్పించుకునేందుకు అవకాశం లభించిందన్నారు. కాంట్రాక్టర్లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరంగా చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. పనులు నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనులకు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ, మున్సిపల్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు.

ఘనంగా శ్రావణ మాస పూజలు



గజపతినగరంలో పూజలు

గజపతినగరం రూరల్: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.మహిళలు వరలక్ష్మి పూజలు నిర్వహించారు. వ్రతాలు, ప్రత్యేకపూజలతో ఆలయాలకు కొత్త శోభ సంతరించుకుంది. మండల కేంద్రంలోని సీతారామ ఆలయాల సముదాయంతోపాటు గంగచోళ్లపెంట, లింగాలవలస, జిన్నాం తదితర గ్రామాల్లోని ఆలయాలను మహిళలు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉండాలి

● గజపతినగరం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నాగేశ్వరరావు



సదస్సులో మాట్లాడుతున్న నాగేశ్వరారవు

దత్తిరాజేరు: చట్టానికి వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గజపతినగం ఫస్ట్‌క్లాస్ జడ్జి పల్లి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కోమటిపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పగ, కోపం, ద్వేషం తగ్గించుకోవాలన్నారు. చిన్నచిన్న తగాదాలకు కోర్టుల చుట్టూ తిరగకుండా గ్రామపెద్దలు సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు. గ్రామ పురోణీలు కాకుండా చట్టపరమైన రిజిస్ట్రేషన్లు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులను పిల్లలు సక్రమంగా చూసుకోకపోతే చట్ట పరంగా చర్యలు తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో న్యాయం జరగకున్నా కోర్టులో ఫిర్యాదు చేయాలన్నారు. న్యాయవాదులు కలిశెట్టి రామునాయుడు, శ్రీను, దేవర ఈశ్వరరావు, ఆదినారాయణ, పెదమానాపురం ఎస్‌వో నాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మద్యం వ్యతిరేకతపై న్యాయవాది గీతాలపన చేశారు.

వృద్ధులు సమాజ మార్గ దర్శకులు



మాట్లాడుతున్న ఎస్ఐ వరప్రసాద్

గజపతినగరం రూరల్: వృద్ధులు సమాజ మార్గదరకులని, వారి అనుభవాలను సద్వినియోగంచేసుకోవాలని ఎస్ఐ పి.వరప్రాద్‌అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వృద్ధ మిత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలువురు సీనియర్ సిటిజన్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులతో ప్రతి ఒక్కరూ స్నేహ భావంతో మెలగాలన్నారు. వారితో అనుభవాలను పంచుకున్నట్లయితే మంచి నడవడిక అలవడుతుందన్నారు.ఈకార్యక్రమంలో వైద్యులు బి.ఎస్.ఆర్. మూర్తి, వి.కృష్ణారావు, ప్రముఖ న్యాయవాది విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువులను కొనుగోలు చేయవద్దు

● రిటైర్డ్ ఉపాధ్యాయుడు ప్రచారం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కన్నంనాయుడు

గంట్యాడ: చైనా వస్తువుల విక్రయాలకు వ్యతికేకంగా మండలంలో లక్కిడాం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు జాగరపు కన్నంనాయుడు ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం వివిధ పాఠశాలలు, కళాశాలకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. 1962 యుద్ధం తరువాత భారత దేశం నుంచి 42,700 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందన్నారు. ఇంకా ఆ దేశం మన నుంచి 90 వేల చదరపు కిలో మీటర్లు సాధ్వీనం చేసుకోవాలని చూస్తోందని ఆయన వివరించారు. మన దేశం నుంచి ముడి సరుకు ఎగుమతి చేస్తున్నామని , తిరిగి ఆ దేశంనుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకొనే దుస్థితి నెలకొందన్నారు. దీని వల్ల మన ఉత్పాదకత సెక్టార్ కూలిపోయిందన్నారు. చైనా వస్తువులు భారతీయ మార్కెట్‌తోపాటు మన ఇంటి పరిసరాలను ఆక్రమిస్తున్నాయని ప్రచారం చేశారు. చౌక ధర చైనా గ్యారంటీ లేని వస్తువులతో మన దేశ పర్యావరణాన్ని నాశనం చేస్తోందని వివరించారు. విజయగనరం పట్టణంలోని బట్టలు షాపులు, వసతి గృహాలు, పాఠశాలలు, కళాశాలలు, యో గా శిబిరాల్లో కూడా చైనా వస్తువులకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు.

వర్షంతో ఊరట



పట్టణంలో కురుస్తున్న వర్షం

గజపతినగరం రూరల్: ఎండలతో ఇబ్బంది పడుతున్న జనాలు శుక్రవారం కురిసిన వర్షంతో ఊరటపొందారు. సుమారు గంటపాటు కురిసింది. అయితే, ఈ వర్షానికి పట్టణంలోని రోడ్లన్నీ జలమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఎండిపోతున్న వరి నారు మడులకు వర్షం మేలు చేస్తోందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజులుగా వానలు లేక వాటర్ ట్యాంక్‌లను రూ. 600 అద్దెలకు తీసుకువచ్చి వాటి ద్వారా నారు మడులు తడుపుకొనే పరిస్థితి నెలకొంది.దీనికి తోడు కిరిసిన్ కొరతతో రైతులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. శుక్రవారం కురిసిన వర్షంతో ఈ కష్టాల నుంచి అన్నదాతలు కొంతమేరకు గట్టెక్కారు.

నేడు విద్యుత్ అంతరాయం

గజపతినగరం రూరల్: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం నిర్వహణ పనులు చేపడుతున్నందున ఉదయం 9 నుంచి సాయంత్రం 6వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ ప్రసాద్ తెలిపారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు





ముచ్చెర్ల, తమటాడ గ్రామ సభల్లో వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్లు

ముచ్చర్ల, (గజపతినగరంరూరల్): రైతుల సమస్యలు పరిష్కారానికి నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బి. శేషగిరిరివు అన్నారు. శుక్రవారం మండలంలోని ముచ్చర్లలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో బాగంగా గ్రామ సభ నిర్వహించారు. దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా నేరుగా అధికారులే గ్రామాల్లో గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో 10 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కె. వెంకటరావు, సర్వేయర్ రాజు పాల్గొన్నారు.

బొండపల్లి: భూ సమస్య పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ డి.బాపిరాజు కోరారు. శుక్రవారం తమటాడ గ్రామంలో రెవెన్యూ నిర్వహించి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మ్యుటేషన్‌కు- 8, పోలీ కేసు- 4, అడంగళ్ -2, గ్రామపురోగతి దరఖాస్తులు- 5 వచ్చినట్లు చెప్పారు. రోళ్లవాక గ్రామంలో డీటీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 15వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీష్‌కుమార్, వీఆర్వోలు నారాయణరావు, కృష్ణారావు, శ్రీనివాసరావు, సర్వేయర్ చప్ప గణపతిరావు, గ్రామపెద్ద కళ్యాణపు నారాయణరావు పాల్గొన్నారు.

సహకారంతో బెల్టు షాపుల తొలగింపు

● ఎక్సైజ్ ఎస్ఐ భాస్కరరావు



గ్రామస్థాయి అధికారుల జాబితా తీసుకుంటున్న ఎస్ఐ

బొండపల్లి: గ్రామాల్లో బెల్ట్‌షాపులు తొలగింపునకు సహకరించాలని గజపతినగరం ఎక్సైజ్ ఎస్ఐ టి. భాస్కరావు కోరారు శుక్రవారం స్థానిక వెలుగు, విద్యాశాఖ, ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాల అధికారులతో చర్చించారు. గ్రామస్థాయి అధికారులు, సర్పంచ్‌ల జాబితాను సేకరించారు. వెలుగు ఆధ్వర్యంలోని మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బెల్ట్‌షాపుల నిషేధానికి సహకరించాలని కోరారు. మహిళలు చైతన్యవంతం కావాలని సూచించారు. జాతీయ రహదారికి 500 మీటర్లు, రాష్ట్ర రహదారులకు 220 మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు నిర్వహించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్‌లు రద్దుచేస్తామని హెచ్చరించారు.

జగన్‌ను విమర్శించే హక్కు టీడీపీకి లేదు

● మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సయ్య



మాట్లాడుతున్న అప్పలనరయ్య

గజపతినగరం రూరల్: వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డిని విమర్శించే హక్కు టీడీపీ నేతలకు లేదని మాజీ ఎమ్మెల్యే, ఆపార్టీ నేత బొత్స అప్పలనరసయ్య అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అధికార బలంతో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న టీడీపీ నాయకులకు ప్రజలు త్వరలోనే గుణం పాఠం చెబుతారన్నారు. మూడున్నరేళ్లలో రాష్ట్రంలో కనీసం అభివృద్ధి జరగలేదన్నారు. పోలీసులతో పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కాపుల రిజర్వేషన్ కోసం ముద్రగడ పాద యాత్ర చేపడితే పోలీసులతో అడ్డుకోవడం ఎంతమేరకు సబబని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకులు పోరాటాలు సాగిస్తుంటే వాటిని జీర్ణించుకోలేక టీడీపీ నేతలు జగన్‌పై అభాండాలు వేస్తున్నారన్నారు. ధైర్యముంటే తమ పార్టీ నుంచి ఆపార్టీలో వెళ్లిన 22మంది ఎమ్మెల్యేతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, టి. దేముడు పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి



వేటగానివలసలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాచిపెంట: గర్భిణులు వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ ఎం.వి.కె.ఎస్. రవి తెలిపారు. తల్లి పాలవారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేటగానివలలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలన్నారు. గర్భిణులకు సీమంత కార్యక్రమాలు నిర్వహించారు సీడీపీవో డి.ఉమాభారతి, గురువునాయుడుపేట వైద్యాధికారి హేమలత, సూపర్‌వైజర్లు అనురాధ, సుగుణ, చిట్టెమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా మైదాన అభివృద్ధి పనులు



పనులు పరిశీలిస్తున్న ఉపాధి సిబ్బంది

మక్కువ (సాలూరు రూరల్): మక్కువ జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా మైదాన పనులు చురుగ్గా సాగుతున్నాయి. విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంచడానికి ఉన్నత పాఠశాలల్లో క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నారు. మక్కువ పాఠశాలకు రూ.4 లక్షల ఉపాధి నిధులతో వా లీ బాల్, కబడ్డీ కోర్టులను నిర్మిస్తున్నారు. రన్నింగ్ ట్రాక్ ఏర్పాటుచేస్తున్నారు. ఈ పనులను ఉపాధి ఏపీవో కె. శ్రీనివాసరావు, టెక్నికల్ అసి స్టెంట్ రామారావు పర్యవేక్షిస్తున్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక

కొత్తవలస: రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని తహసీల్దార్ కె. శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొత్తవలసలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ భూ సమస్యలుంటే వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురి రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అయితే ఈ కార్యక్రమానికి ఆశించినంత స్పందన కొరవడందనే చెప్పాలి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమం నిర్వహించినా మధ్యాహ్నం తర్వాత అంతగా రైతులు హాజరు కాలేదు. కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతిరావు, వీఆర్వో రామానుజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి

దళిత ఐక్య వేదిక నాయకుడు కృష్ణ

కొత్తవలస: మండలంలో ఏ దళితుడుకు ఎటువంటి సమస్య వచ్చినా అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని దళిత ఐక్య వేదిక నాయకుడు బోని కృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీవో హోంలో మండలానికి చెందిన దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో వివిద దళిత సంఘాల నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో దళితుల సమస్యలపై తహసీల్దార్ కె.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సమావేశంలో నాయకులు చుక్క ఈశ్వర అప్పారావు, పిల్లి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ తన భాషను మార్చుకోవాలి

శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి



విలేఖర్లుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

లక్కవరపుకోట : ప్రతిపక్షనేత వైఎస్. జగన్మోహన్ రెడ్డికి అధికార దాహం పట్టుకుందని దీంతో పిచ్చెక్కినట్టు మాట్లాడుతున్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. లక్కవరపు కోటలోని తన స్వగృహంలో ఆమె విలేఖరులతో శుక్రవారం మాట్లాడారు. ఒక ప్రతిపక్షనేత హోదాలో ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని నడిరోడ్డుపై కాల్చాలని అనడం దురదృష్ణకరమన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి వ్యక్తులతో ప్రజలకు ఎంతో ప్రమాదం పొంచివుందని ఇలాంటి వారికి అధికారం ఇస్తే ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. జగన్ వ్యాఖ్యలు హర్షించదగ్గవి కావన్నారు. ఇలాంటి వ్యక్తిని ప్రజలు ఎన్నటికీ పట్టం కట్టరని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, నాయకులు రాయవరపు చంద్రశేఖర్, టి.వెంకటరావు ఉన్నారు.

కొత్తవలసలో: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ముందు తన భాషను మార్చుకోవాలని శృంగవరపుకోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆంధ్రజ్యోతితో ఆమె శుక్రవారం మాట్లాడారు. నంద్యాల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడిరోడ్డుపై కాల్చి చంపాలంటూ ప్రసంగించడం అభ్యంతరకరంగా ఉందన్నారు. ఒక రాజకీయ నాయకుడుగా కాకుండా ప్యాక్షనిస్టులా జగన్ మాట్లాడుతున్నారన్నారు. రాజకీయాలలో కాల్చు కోవడాలు, చంపుకోవడాలు ఉండవని ఆయన మాట్లాడే తీరు మార్చుకుంటే బాగుంటుందని హితవు పలికారు.

రైతు సదస్సుకు 18 వినతులు

వేపాడ : మండలంలోని బానాది, చిన గుడిపాల గ్రామాల్లో రెవెన్యూ అధికారులు రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులకు 18 వినతులు వచ్చాయని తహసీల్దార్ వి.పద్మావతి తెలిపారు. చినగుడిపాల గ్రామ సదస్సులో ఎనిమిది వినతులు రాగా బానాది గ్రామ సభకు 10 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అప్పారావు, మండల సర్వేయర్ సూర్యప్రకాశరావు, ఆర్ఐ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

సన్యాసేశ్వరాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం



శృంగవరపుకోట రూరల్ : మండలంలోని ప్రాచీన శైవక్షేత్రం ధర్మవరం సమీ పంలోని సన్యాసయ్యపాలెం సన్యాసేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ఈవో శ్రీనువాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈసందర్బంగా ఈవో మాట్లాడుతూ అంతరించుకుపోతున్న పర్యావరణాన్ని రక్షించాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సబ్బవరపు త్రినాథ్, ఆలయ సిబ్బంది, రుత్వికులు పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఈవో

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

● మహిళా భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు ● మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవార్లు ● శాస్త్రోక్తంగా పూజాదికాలు

శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని ఆలయాల్లో రెండవ శ్రావణ శుక్రవారం పూజలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శృంగవరపుకోటలోని దుర్గాదేవి అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు హేజేబు రవిశర్మ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వేణుగోపాలస్వామి ఆలయంలో అమ్మవారిని నోట్లతో అలంకరించారు. పూజలను అగ్నిహోత్రుల రాజగోపాల చార్యుల నేతృత్వంలో దేవి పూజలను చేశారు. సంతోషి మాతను కన్నుల పండువగా అలంకరించారు. భక్తులు పూజాదికాల్లో పాల్గొన్నారు.



మహాలక్ష్మి అవతారంలో ఎస్.కోట దుర్గాదేవి వేణుగోపాలస్వామి ఆలయంలో నోట్లతో అలంకరించిన అమ్మవారు



ధర్మవరంలో వాసవీకన్యకపరమేశ్వరికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శృంగవరపుకోట రూరల్‌లో.. ధర్మవరంలో ప్రముఖ ఆలయం శ్రీవాసవీకన్యకపరమేశ్వరీ ఆలయంలో వరలక్ష్మీదేవి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండలంలోని ఆర్యవైశ్యులతో పాటు భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకుడు గోవిందశర్మ పూజలను నిర్వహించారు.

వేపాడలో.. మండల ప్రజలు రెండో శ్రావణ శుక్రవారాన్ని పురష్కరించుకొని వరలక్ష్మీ వ్రతాలను వైభవంగా నిర్వహించారు. కళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆలయ. దర్మకర్త రాపర్తి చిరంజీవప్రసాదు ఆధ్వర్యంలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజాదికాలు నిర్వహించారు.

కొత్తవలసలో.. మండలంలోని తుమ్మికాపల్లి రైల్వేగేటు సమీపంలో ఉన్న సంతోషిమాత ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కొత్తవలస -కె.కోటపాడు రోడ్డులో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలోను శుక్రవారం మహిళలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పురోహితుడు సుబ్రహ్మణ భరత్ ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవార పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

చదువుల్లో మంచి పేరు తెచ్చుకోవాలి

ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస: విద్యార్థులు క్రమ శిక్షణతో చదువు కొని మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని శృంగవరపుకోట శాసన సభ్యురాలు కోళ్లలలిత కుమారి సూచించారు. స్థానిక విలేఖరులతో ఆమె శుక్రవారం మాట్లాడారు. మండలంలోని వియ్యంపేట గురుకుల బాలికల పాఠశాలలో నలుగురు విద్యార్థినిలు పరారీ కావడం దురదృష్టకరమైన సంఘటనన్నారు. పోలీసులు అధికారులు సకాలంలో స్పందించి పరారీ అయిన బాలికలను పట్టుకోవడం పట్ల ఆమె పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలుపెట్టుకుని చదివించుకుంటారని, విద్యార్థులు క్రమ శిక్షణతో మసలుకుని చదువుకోవాలి తప్ప ఇటు తల్లితండ్రులకు, అటు చదువుకుంటున్న సంస్థల యాజమాన్యాలను బాధ పెట్టడం మంచిదికాదన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్‌ల సంస్కృతి వచ్చిన తర్వాత చాలా మంది విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. తల్లితండ్రులు పిల్లలను సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని సూచించారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో పిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇవ్వక తప్పడం లేదన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లను మంచి కోసం వినియోగించుకోవాలి తప్ప చెడు కోసం వినియోగించు కోకూడదని హితవు పలికారు. ప్రతి విద్యార్థి తాము చదువుకున్న విద్యా సంస్థకు మంచి పేరుతీసుకు రావడానికి కృషి చేయాలన్నారు. ఇటువంటి సంఘట నలు వల్ల ఆయా విద్యా సంస్థలకు చెడ్డ పేరుస్తోందనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు.

వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నం



భర్తతో పాటు పారపని చేస్తున్న సత్యవతి

వేపాడ : అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ శభాష్ తమ ఉనికిని చాటుకుంటున్నారు. పురుషులతో సమాణంగా విద్య, వాణిజ్య, ఉద్యోగ, వ్యవసాయ రంగాల్లో పురుషులతో పాటు సరిసమానంగా ముందంజలో పయనిస్తూ వారి సత్తాను చాటుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది మహిళా రైతులు వ్యవసాయ పనుల్లో కూడా భర్తతో పాటు సరిసమానంగా పాల్గొంటూ చేదోడు వాదోడుగా ఉంటున్నారు. ఇందులో భాగంగా ఓ మహిళ రైతు తన భర్తతో పాటు పొలంలో భర్తతో పాటు పారపని చేస్తూ తన భర్త కష్టంలో నేను సగమంటూ తన భాద్యతను చాటు కుంటోంది. ఖరీప్ సాగుకు వరినారు పోసుకున్న రైతాంగం దమ్ముకు ముందు పొలాల గట్లను పార పనులు చేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధం చేసుకుంటారు. నారు పెరుగుతున్నా సరిగ్గా వర్షాలు పడకపోవడంతో వర్షం కురిసిన వంటనే నాట్లు వేసుకునేందుకు పారపనులు చేసుకుంటారు. కూలీలు దొరకడం కష్టంగా ఉండడంతో రైతులు వారే సొంతంగా పారపనులు చేసుకుంటున్నారు. ఈ పనుల్లో రైతుకు, రైతు మహిళలు కూడా పారపనుల్లో పాల్గొంటూ వ్యవసాయ సాగులో తమవంతు సాయాన్ని అందిస్తున్నారు. ఈనేపథ్యంలో వల్లంపూడి గ్రామానికి చెందిన శానాపతి తాతారావు అనే రైతు తనకు దబ్బిరాజు చెరువు కిందగల భూములో పారపని చేస్తుండగా తాతారావు భార్య సత్యవతి తనభర్తతో పాటు ఆమె కూడా పారపనుల్లో చేరి సాయమందిస్తోంది. వ్యవసాయ సాగులోనే కాకుండా ప్రతి విషయంలో నాభార్య సత్యవతి నాకష్టంలో పాలుపంచుకుంటూ సహకరిస్తూ కుటుంబాన్ని నడుపుతుందని తాతారావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు స్థల పరిశీలన

శృంగవరపుకోట రూరల్ : మండలంలోని మామిడిపల్లి పంచాయతీ పరిధిలో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఎంపీడీవో జె.మన్మథ రావు. ఏపీవో బొత్స చినప్పయ్య ఆధ్వర్యంలో శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాండ్రంగి గంగాభవానీతో ఈ విషయమై చర్చించారు. దీని వల్ల కలిగే లాభాలను ఆమెకు వివరించారు.



మామిడిపల్లిలో స్థలానికి కొలతలు వేస్తున్న అధికారులు

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------గౌతమ్‌నంద
శ్రీవెంకటేశ్వర ------------------ఫిదా

కొత్తవలస

శ్రీజయ------------------------ఫిదా
శ్రీరాజా-----------------గౌతమ్‌నంద
శ్రీలక్ష్మీనరసింహ----------- నక్షత్రం

జామి

జ్యోతి------------------గౌతమ్‌నంద

నేడు మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

విజయనగరం రూరల్: మండలంలోని ముడిదాం గ్రామంలోని విశాఖ డెయిరీ ఆవరణలో పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు డెయిరీ జిల్లా మేనేజర్ రెడ్డి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం కార్యాలయ ఆవరణలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తామన్నారు. శస్త్రచికిత్సలు సైతం ఉచితంగానే నిర్వహిస్తామని చెప్పారు. శిబిరాన్ని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, విశాఖడెయిరీ ప్రాంతీయ బోర్డు డైరక్టర్ కోళ్ల కాటమయ్య ప్రారంభిస్తారని అన్నారు. నేత్ర రోగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఏయూలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు

ర్యాగింగ్‌తో భవిష్యత్ నాశనం

● ఏయూ ప్రత్యేకాధికారి యోహాన్‌బాబు

దాసన్నపేట: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఆంధ్రాయూనివర్సిటీ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.యోహాన్‌బాబు అన్నారు. శుక్రవారం ఏయూప్రాంగణంలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్ కమిటీతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయను మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక దుష్ట సంప్రదాయమన్నారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలే తప్ప ర్యాగింగ్ చేయకూడదని హితవు పలికారు. యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్ డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ యువత సమన్వయంతో వ్యవహరించాలని, చెడు దారిన వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. సోదరభావంతో మెలగాలని కోరారు. జూనియర్లకు సందేహాలు ఉంటే తీర్చాలే తప్ప ర్యాగింగ్ పేరిట వికృతచేష్టలకు పాల్పడవద్దని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే కమిటీ దృష్టికి తేవాలన్నారు. ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ర్యాగింగ్ సెల్ కోకన్వీనర్ హనుమంతరావు, డాక్టర్ సాల్మన్ రాజు, డాక్టర్ శీరా హేమలత, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ బి.లక్ష్మయ్య, శ్రీవిద్య, రామునాయుడు, బాబ్జీ, రమణ, శశికళ, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉర్దూ పాఠశాలపై నిర్లక్ష్యం తగదు'

దాసన్నపేట: పట్టణంలోని ఉర్దూ పాఠశాలలపై విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తున్నారని ఉర్దూ పండిత సంఘ పట్టణ ప్రతినిధి ఎం.డి.అస్లాంఖాన్ శుక్రవారం అన్నారు. సుమారు వంద సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉర్దూ భాషను బోధిస్తున్నారన్నారు. పట్టణంలో నాలుగు ఉర్దూ పాఠశాలలు ఉన్నా రెగ్యులర్ ఉపాధ్యాయులు ఒక్కరే ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయుల కొరత వల్ల మైనార్టీ విద్యార్థులు ఉర్దూను చదువుకోలేకపోతున్నారని వాపోయారు. పాఠశాలల్లో సైతం సరైన వసతులు లేవని తెలిపారు. ఈవిషయమై సంబంధిత విద్యాశాఖాధికారికి లిఖితపూర్వకంగా వినతులు అందించినా నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగా వందలాది మంది మైనార్టీ విద్యార్థులు ఉర్దూ భాషను నేర్చుకోలేకపోతున్నారని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నాలుగు పాఠశాలల్లో ఉర్దూ బోధించే ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అస్లాంఖాన్ కోరారు.

అక్రమ కబేళాలు మూసివేయించండి

దాసన్నపేట: పట్టణంలో అక్రమంగా వెలసిన కబేళాలను మూసివేయించాలని గో సంరక్షణ సంఘ ప్రతినిధులు తెరుపల్లి శ్రీనివాసరావు, మద్దిల సోంబాబులు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కనకమహాలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో గోవధ చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘ ప్రతినిధులు ఎం.పృధ్వీ, పాత్రుడు, సూర్యారామ్, తదితరులు ఉన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న గోసంరక్షణ ప్రతినిధులు

సమీక్షలతోనే సరి!

● మందకొడిగా అభివృద్ధి పనులు ● మూలుగుతున్న కోట్లాది నిధులు
● పర్యవేక్షించని మున్సిపల్ యంత్రాంగం


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

విజయనగరం టౌన్: విజయనగరం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మందకొడిగా సాగుతున్నాయి. మూడేళ్ల కాలంలో కోట్లాది రూపాయలతో పలు పనులకు మున్సిపల్ కౌన్సిల్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆర్థిక సంఘం, మున్సిపల్ సాధారణ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, అమృత్ నిధులు, నాన్‌ప్లాన్‌గ్రాంట్స్, బీఆర్‌జీఎఫ్, ప్లాన్ గ్రాంట్స్, కన్సల్టెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్, బీపీఎస్ నిధులు, ఏపీఎండీపీ, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్‌తో పాటు ప్రభుత్వం ప్రత్యేకంగా విడుదల చేసిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిర్ణయించారు. ఈపనులపై ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ పలుమార్లు అధికారులతో సమీక్షించినా పనులు మాత్రం ముందుకుసాగడం లేదు.

సమావేశాలకే పరిమితం

విజయనగరం పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతానికి మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ నెలలో రెండు మూడుసార్లు, ఎమ్మెల్యే మీసాల గీత నెలకోసారి ఇంజనీరింగు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ పనుల్లో కదలిక మాత్రం కనిపించడం లేదు. ఇంజనీరింగు విభాగానికి సంబంధించి సిబ్బంది కొరత కూడా ఈ పనులపై పడింది. ఈ పనులను పర్యవేక్షించే ఇంజనీరింగు విభాగానికి కొత్తగా ఇతర ప్రాంతాల నుంచి నలుగురు ఏఈలు రానున్నారు. ఇకనైనా అభివృద్ధి పనులు వేగవంతమయ్యేలా పాలకవర్గం చూడాల్సివుంది.


గోతులుగా మారిన రహదారి

మున్సిపల్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టి మూడేళ్లయింది. మూడేళ్ల కాలంలో 556 పనులు చేపట్టేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రూ.115.59 కోట్ల వ్యయంతో ఈపనులు చేసేందుకు నిర్ణయించారు. నేటివరకు రూ.50.17కోట్లతో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మిగిలినవి నత్తనడకన సాగుతున్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద నిధులకు సంబంధించి పనులు ప్రతిపాదించినా, ఆయా పనులు సకాలంలో జరగడం లేదు. 13వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన పనులు కూడా ముందుకు సాగడం లేదు. నాన్‌ప్లాన్, ప్లాన్ గ్రాంటు, జనరల్ ఫండ్‌తో చేపట్టే పనులు వివిధ దశల్లో ఉన్నాయి. నిర్దేశించిన సమయంలోగా ఆయా పనులు పూర్తిచేయకపోతే, రేట్లు పెరిగి, తరువాత ఆయా


పనులు పూర్తికాని గాంధీపార్కు

రూ.115 కోట్లతో 556 పనులు

పనులకయ్యే మొత్తం పెరిగితే, మున్సిపాలిటీపైనే భారం పడనుంది. 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ప్రతిపాదించిన పనులు మాత్రం జోరందుకున్నాయి. ఈ నిధులతో రహదారులు, కాలువల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, మున్సిపల్ స్థలాలకు ప్రహరీల నిర్మాణం తదితర పనులు చేపట్టాల్సివుంది. మున్సిపాలిటీ ప్రతిపాదించిన పనుల్లో రోడ్ల విస్తరణ పనులపైనే అధికారులు దృష్టిసారిస్తున్నారు. మిగిలినవి పట్టించుకున్న దాఖలాలు లేవు.

తెలుగు సాహితీ కీర్తిశిఖరం జంధ్యాల

● అవధాని డాక్టర్ కట్టమూరి

దాసన్నపేట: తెలుగుసాహితీ కీర్తిశిఖరం జంధ్యాల పాపయ్య శాస్త్రీ అని ప్రముఖ అవధాని, సాహితీవేత్త డాక్టర్ కట్టమూరి చంద్రశేఖర శర్మ అన్నారు. జంధ్యాల పాపయ్య శాస్త్రీ జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భాష్యం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత జంధ్యాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ కరుణశ్రీ కలం పేరుతో ఉదయశ్రీ, విజయశ్రీ, పుష్పవిలాపం, కుంతీ కుమారి తదితర అపురూపమైన రచనలను జంధ్యాల అందించారన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యా లయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని తెలిపారు. అనంతరం వందకు పైగా అవధానాలు చేసి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసిన డాక్టర్ కట్టమూరిని తెలుగుభాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు సముద్రాల గురుప్రసాద్, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.ఎల్. నాగేశ్వరరావు, గోటేటి హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.


చంద్రశేఖర శర్మను సన్మానిస్తున్న సమితి ప్రతినిధులు

జలం.. గరళం!

● మురుగు కాలువలో పైపులైన్
● కలుషితమవుతున్న నీరు

విజయనగరం మున్సిపాలిటీలో తాగునీటి పైపులైన్లు మురుగు కాలువల నుంచి వెళుతున్నాయి. ఇవి తుప్పుపట్టిపోవడంతో పైపునకు లీకులు పడ్డాయి. దీంతో మురుగు నీరు పైపులోకి వెళ్లడంతో కొళాయి నీరు కలుషితమవుతోంది. దీంతో విజయనగరం వాసులు రోగాల బారిన పడుతున్నారు. 13వ వార్డులోని బీసీ బాలుర వసతి గృహం వద్ద ఉన్న పైపులైనుకు లీకులు పడడంతో నీరు వృథాగా పోతోంది. మున్సిపల్ యంత్రాంగం స్పందించి లీకులు అరికట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

- విజయనగరం


బీసీ కాలనీ వద్ద కాలువకు పడిన లీకు

అధికారుల ఫోన్ నంబర్లు

విజయనగరం మండలం

ఎంపీడీఓ	94910 35882
తహసీల్దారు	94910 21109
వ్యవసాయాధికారి	88866 12606
హౌసింగ్ ఏఈ	77997 22674
ఇరిగేషన్ ఏఈ	97013 67553
మండల ఇంజనీరు	94403 45067
విద్యుత్ శాఖ ఏఈ	94408 14200
ఎంఈవో	97042 17074
వెలుగు ఏపీఎం	80082 01394
ఉపాధి ఏపీవో	77020 76306
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	97013 64266
రాకోడు పీహెచ్‌సీ	08922- 246676

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: వశం
శ్రీకృష్ణ	: నక్షత్రం
న్యూపూర్ణ	: జబ్ హేరీ మీట్ సెజల్
రంజని	: ఫిదా
శివరంజని	: దర్శకుడు
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతక మణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద